ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
12-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 12, పేజీలు : 10+6 వెల : 8.00

25 వేలకు చేరిన భూకంపం మృతులు

పాత పద్ధతిలోనే అమెరికా వీసాల పునరుద్ధరణ

5లో

## 5 వైద్య కళాశాలలు

# అతి త్వరలోనే



### నెలాఖరులోగా అన్ని వసతులు పూర్తి
### మెడికల్ పిజి సీట్లు 1249కి పెంపు
### మరో 637 సీట్లకోసం ప్రయత్నం: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న 16 వైద్య కళాశాలల్లో అయిదు ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభమయ్యే విధంగా కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మచిలీపట్టణం, ఏలూరు, విజయనగరం,నంద్యాల, రాజమండ్రి ప్రాంతాల్లో కచ్చితంగా వైద్యకళాశాలల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నారు. వైద్యమండలి నిబంధనలను అనుసరించి ఈ వైద్య కళాశాలల్లో కావాల్సిన అన్ని వసతులను ఈ నెలాఖరులోగా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికయుతంగా వ్యవహరించాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ కళాశాలలన్నింటిలోను బోధనా సిబ్బందితో పాటుగా బోధనేతర సిబ్బంది, పారామెడికల్ సిబ్బందిని అధికారులకు సూచించారు. ఈ కళాశాలకు సంబంధించిన నిర్మాణపనులు, ఇతర సివిల్ వర్కులు మార్చిలోగా పూర్తి చేయాలని ఎపిఎంఎస్ ఇడిసి అధికారులను ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. నూతన కళాశాలలకు సంబంధించి లైబ్రరీల నిర్మాణం,వాటికి కావాల్సిన ఫర్నిచర్, పుస్తకాలు, కళాశాలకు కావాల్సిన వైద్య పరికరాలు,వాటి కొనుగోలు వంటి ప్రతి అంశంలోను అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. వైద్య కళాశాలల నిర్మాణ పనులకు సంబంధించి నిత్య సమీక్షలు,వీలును బట్టి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను సాగించాలని ముఖ్యమంత్రి జగన్ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనికి సైతం ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో 2019 నాటి వైద్య కళాశాలల్లో 911 పిజి సీట్లు ఉండేవన్నారు. ఇప్పుడు ఈ సీట్ల

≫2



## ఢిల్లీ లిక్కర్ 'స్కాం'లో రాఘవ అరెస్టు

### ఎంపి మాగుంట తనయుడైన రాఘవరెడ్డికి 10 రోజుల ఇడి కస్టడీ
### రిమాండ్ రిపోర్టులో మరోసారి కవిత పేరును చేర్చిన ఇడి
### గోరంట్ల బుచ్చిబాబుకు రెండు వారాలు రిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో శనివారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. శుక్రవారం రాత్రి వరకు ఆయనను ఢిల్లీలో పలు అంశాలపై విచారించిన ఇడి అధికారులు శనివారం ఉదయం నాటకీయ పక్కీలో అరెస్టు చేశారు. అనంతరం ఇడి అధికారులు రాఘవ రెడ్డిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి ఈ కేసులో మరింత విచారణ చేసేందుకుగానూ పది రోజుల కస్టడీ కోరగా అందుకు న్యాయమూర్తి అంగీకరించారు. ఇదే సమయంలో ఈ కేసులో తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కవిత పేరును ఇడి ప్రస్తావించింది. రాఘవ రెడ్డి రిమాండు రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించిన ఇడి అధికారులు ఆమె ప్రతినిధిగా అరుణ్ పిళ్లై వ్యవహరించాడని పేర్కొన్నారు. మరోవైపు రాఘవ రెడ్డి అరెస్టుతో లిక్కర్ స్కాం కేసులో అరెస్టుల పర్వం ఎపిని కూడా తాకింది. ఇప్పటి వరకు ఢిల్లీలో పాటు తెలంగాణ, పంజాబ్‌ల వరకే అరెస్టుల పర్వం వుండగా రాఘవ రెడ్డి అరెస్టుతో ఎపి కూడా ఈ జాబితాలో చేరింది. మరోవైపు ఇదే కేసులో మూడు రోజుల పాటు ఇడి కస్టడీలో వున్న హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ గోరంట్ల బుచ్చిబాబుకు

≫2





శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఇ కార్‌రేస్ దృశ్యం. విజేత జీన్

# ఇ-రేస్‌లో విజేత 'జీన్'

### గంటకు 322 కి.మీ. వేగంతో దూసుకెళ్లిన రేసర్లు
### 'సాగర్' తీరాన గంటన్నరపాటు అత్యంత ఉత్కంఠ
### పెద్ద సంఖ్యలో హాజరైన రాజకీయ, సినీ, క్రీడారంగ ప్రముఖులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** వరల్డ్ ఛాంపియన్ షిప్ ఫార్ములా-ఈ రేస్‌లో భాగంగా సాగరతీరాన నిర్వహించినరేసు విజయవంతంగా ముగిశాయి. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ రేసులో ఎలక్ట్రిక్ కార్లు ఒకదానికి మించి మరొకటి పోటీపడ్డాయి.ఈ-రేస్ వరల్డ్ చాంపియన్‌షిప్ విజేతగా జీన్ ఎరిన్ వెర్గ్ నే నిలిచాడు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ట్రోఫీని అందించి అభినందించారు. రెండోస్థానంలో నిక్ క్యాసిడీ, మూడో స్థానంలో సెబాస్టియన్ బ్యూమీ నిలిచారు.కాగా జీన్ ఎరిక్ ఇప్పటికే రెండుసార్లు ఫార్ములా-ఈ ఛాంపియన్ కావడం విశేషం. తాజా విజయంతో అతను మూడోసారి ఛాంపియన్‌గా అవతరించాడు. హైదరాబాద్ వేదికగా తొలిసారి జరిగిన రేసింగ్‌లో పాల్గొన్న ప్రపంచస్థాయి రేసర్లు అదరగొట్టారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ప్రారంభమైన రేసు గంటన్నర పాటు కొనసాగింది. గంటకు 322 కిలోమీటర్లవేగంతో రేసర్లు దూసుకెళ్లారు. భారత్‌లో తొలిసారి జరుగుతున్న రేసింగ్‌లో ప్రపంచస్థాయి రేసర్లు పాల్గొని అదరగొట్టారు.రేసింగ్‌లో తొలిసారి ప్రవేశపెట్టిన అత్యాధునిక జెన్ 3 కార్లతో రేసర్లు దుమ్ములేపారు. 2.8 కిలోమీటర్ల ట్రాక్‌పై 11 జట్లు, 22 మంది రేసర్లు కార్లను పరుగులు పెట్టించారు. 2013లతో భారత్‌లో ఫార్ములా-1 రేస్

≫2

## కొత్త పన్ను విధానంతో మధ్యతరగతికి మేలు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి11:** కొత్త ఆదాయపు పన్ను విధానంవల్ల మధ్య తరగతికి మేలు చేకూరుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. చేతిలో డబ్బులు మిగిల్చే ఉద్దేశంతోనే తీసుకొచ్చినట్లు చెప్పారు. వ్యక్తులు ప్రభుత్వ పథకాల్లోనే పెట్టుబడి పెట్టాలని చెప్పడం లేదని, పెట్టుబడి విషయంలో వ్యక్తులకు స్వేచ్ఛ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బడ్జెట్ అనంతరం ఆర్‌బిఐ బోర్డుతో నిర్వహించిన సమావేశం అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా అదానీ గ్రూప్ గురించి విలేకరులు ప్రశ్నించారు. భారత నియంత్రణ సంస్థల్లో అనుభవజ్ఞులైన వ్యక్తులు, నిపుణులు ఉన్నారని, ఎప్పటిలానే వాటిపని అవి చేస్తున్నాయని చెప్పారు. క్రిప్టో విషయంలో కామన్ ఫ్రేమ్‌వర్క్ రూపొందించేందుకు జి20 దేశాలతో చర్చిస్తున్నామని తెలిపారు. ధరల పెరుగుదల గురించి విలేకరులు లేవనెత్తిన ప్రశ్నలపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ సమాధానం ఇచ్చారు. ముడి చమురు ధరలు స్థిరంగా ఉంటే 2023,24లో ద్రవ్యోల్బణం 5.3 శాతానికి చేరనుందని అంచనావేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో బ్యారెల్ చమురు 95 డాలర్లు ఉంటుందని ఆర్‌బిఐ అంచనావేస్తోంది. రుణాలు, డిపాజిట్లపై వడ్డీరేట్లు అనేవి పోటీ మార్కెట్ నిర్ణయిస్తుందని చెప్పారు. ఇటీవలి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.3లక్షల వరకు ఎలాంటి పన్ను ఉండబోదని ప్రకటించింది. రూ.3,6లక్షలు ఆదాయంపై 5 శాతం, రూ.6,9 లక్షలపై 10 శాతం రూ.9,12 లక్షలపై 15 శాతం, రూ.12,15 లక్షలపై 20 శాతం రూ.15 లక్షలపై 30 శాతం పన్ను విధిస్తామని తెలిపింది.



గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

## స్టీల్‌ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

### 9మంది కార్మికులకు గాయాలు
### నలుగురి పరిస్థితి విషమం?
### సిఒ 37ఏ కన్వేయర్‌కు కింద ఉండే పుల్లీషెల్ విడిపోవడంతో చెలరేగిన మంటలు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు కర్మాగారంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో తొమ్మిదిమంది కార్మికులకు గాయాలయ్యాయి. స్టీల్‌ప్లాంట్ ఆర్ఎంహెచ్‌పిలో జరిగిన ప్రమాదంలో రెండు కన్వేయర్లు కొంతమేర దగ్ధమయ్యాయి. కార్మికుల నాయకుల సమాచారం మేరకు కర్మాగారంలోని సెంటర్ ప్లాంట్-2 విభాగానికి రా మెటీరియల్ సరఫరా చేస్తుండగా సీవో 37ఏ కన్వేయర్ కింద ఉండే పుల్లీషెల్ విడిపోవడంతో మంటలు చెలరేగాయి. ఈ మండల ఓఎస్ కన్వేయర్ -1 వరకు వ్యాపించాయి. ఈ సంఘటనలో సీవో 37 ఎ కన్వేయర్ సుమారు 80 మీటర్లు, ఓఎస్-1 కన్వేయర్ 40 మీటర్లు దగ్ధమైనట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే సిఐఎస్ఎఫ్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.
స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో 9 మంది కార్మికులు గాయపడ్డారు. వీరిలో జె.జయకుమార్ (34), బి.ఈశ్వర్ నాయక్ (36) అనిల్ దహివాల్ (55), సూరిబాబు (36), సిహెచ్ అప్పలరాజు (37) కె. శ్రీను (34), పోతయ్య (44), బంగారయ్య (30)లు గాయపడ్డారు. వీరిలో ఒక డిజిఎం, ఒక సీనియర్ మేనేజర్, ఇద్దరు టెక్నీషియన్స్, 5 గురు కాంట్రాక్ట్ కార్మికులుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. క్షతగాత్రులలో ఇద్దరు 80శాతం, ఇద్దరికి90శాతం, ఒకరికి 60శాతం గాయాలైనట్లు వైద్యులు పేర్కొన్నారు.

## 'కటాఫ్' తగ్గింపు కోసం కానిస్టేబుల్ అభ్యర్థుల నిరసన

### సిఎం నివాసం వద్దకు అనుమతి నిరాకరణ
### పోలీసుల అదుపులో పలువురు అభ్యర్థులు

**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గత నెల 22న జరిగిన ఆంధ్రప్రదేశ్ పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో పరీక్షలు అర్హత మార్కుల పర్సంటేజ్‌ను తగ్గంచాలని కోరుతూ శనివారం ఎపిఎస్ఎల్ పీఆర్బీ అభ్యర్థులు 'ఛలో విజయవాడ' సిఎం నివాసానికి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు అభ్యర్థులు నిరసన చేపట్టారు. దీంతో తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం, నివాసానికి వెళ్లే మార్గంలో భారీ భద్రత ఏర్పాటుచేశారు. ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై తనిఖీలు చేపట్టారు. సిఎం జగన్ నివాసప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. అంతేకాకుండా పాతటోల్ గేట్, సిఎం క్యాంపు కార్యాలయం వెళ్లే మార్గాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టిఆరు.. వివిధ జిల్లాల నుంచి సుమారు వెయ్యిమంది కానిస్టేబుల్ అభ్యర్థులు వస్తున్నారనే సమాచారం అందటంతో వీరిని తాడేపల్లికి చేరుకోకుండా పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు.

**సిఎంకు చెప్పుకోనివ్వకుండా చేశారు: అభ్యర్థుల ఆవేదన**

ఈసందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన మూడున్నరేళ్ల తర్వాత కానిస్టేబుల్స్ భర్తీ నోటిషికేషన్ జారీ చేసిందని దీంతో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఎంతోఆశతో దరఖాస్తు చేసుకుని పరీక్షకలు హాజరైందన్నారు. పరీక్ష ప్రశ్నాప్రత్నం సివిల్స్‌స్థాయిలో ఉంటూ చాలా మందిని నిరాశకు గురిచేసిందన్నారు.
కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో కటాఫ్ మార్కులు తగ్గించాలనే డిమాండ్‌తో కొన్ని రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించని అభ్యర్థులకు 5 మార్కుల కలిపితే దాదాపు 30శాతం మంది అభ్యర్థులు ఫిట్నెస్ పరీక్షకు అర్హత సాధిస్తారని అన్నారు. రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసిన 50 రోజులకే పరీక్ష నిర్వహించటం వల్ల చాలా మంది అర్హత సాధించాలేకపోయారని వాపోయారు.. తమ బాధలను సిఎంకు చెప్పి వినతి పత్రం అందించేందుకు వచ్చిన తమపై కేసులు నమోదు చేసి అన్యాయం అరెస్టు చేయటం దారుణమని అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి బుగ్గన



గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరుకావాలని నిర్మలాసీతారామన్‌ను ఆహ్వానిస్తున్న బుగ్గన

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీఎస్టీ వృద్ధి రేటు పెరిగే దిశలో సహకరిస్తున్నందుకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బుగ్గన రాష్ట్రంలో వచ్చే నెల 3,4తేదిలో విశాఖలో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరుకావాలని శనివారం స్వయంగా ఆమె ఇంటికి వెళ్లికలుసుకుని ఆహ్వానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆహ్వానించే దిశలో ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంలో ఆర్థిక మంత్రి బుగ్గన నిర్మలాసీతారామన్‌తో పలు అంశాలపై చర్చించారు.పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాను అనుసరించి నిధుల విడుదల చేయాలని కోరారు.రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు జీవనది అని,ఇది త్వరగా నిర్దేశిత లక్ష్యానికి వీలుగా పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ఉత్తరభద్ర ప్రాజెక్టు వలన ఏపీకీ కలిగే నష్టాలను వివరించారు.రాష్ట్రానికి మిగులు బడ్జెట్‌ను అనుసరించి రావాల్సిన నిధులు,పోలవరం రీఎంబర్సుమెంటు నిధులు విడుదల చేయడం వంటి తదితర అంశాలను బుగ్గన నిర్మలా సీతారామన్ వద్ద ప్రస్తావించారు.
రాష్ట్రానికి నైపుణ్యాభివృద్ధి కేంద్రం జాతీయ స్థాయిలో ఏర్పాటుకు సముఖతను తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రానికి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. ఆమె బుగ్గన విజ్ఞప్తికి సానుకూలరీతిలో స్పందించారు.నిర్మలా సీతారామన్‌ను బుగ్గన రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖా మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌ను బుగ్గన రాజేంద్రనాద్ స్వయంగా కలుసుకుని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. సమ్మిట్ విజయవంతం కావడానికి అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేసారు.



## బిసిలకు జగన్ వెన్నుపోటు

### తెలుగుదేశం హయాంలోనే యాదవులకు సముచిత స్థానం
### ఉద్యోగులకు జీతాలు సైతం సకాలంలో ఇవ్వని ప్రభుత్వం: నారా లోకేష్ ధ్వజం

**చిత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బిసిలకు వెన్నుపోటు పొడిచారని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ వద్ద యాదవ సామాజిక వర్గ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ అధికారంలోకివస్తే అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన అనంతరం ఇచ్చిన మాటను విస్మరించాడని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బిసీలకు ఆదరణ పథకం కింద పనిముట్ల పంపిణీ చేస్తే ఈ

≫2



తెలంగాణ మంత్రి కెటిఆర్ విజేతలను అభినందిస్తున్న దృశ్యం

# ఇ-రేస్‌లో విజేత 'జీన్'

≫జరిగింది. అయితే, మొదటిసారి జరుగుతున్న ఈ రేసింగ్‌కు హైదరాబాద్ వేదికవ్వడం విశేషం. దీంతో ఫార్ములా ఈ రేసుకు అతిథ్యమిచ్చిన 27వ నగరంగా హైదరాబాద్ నిలిచింది. భారత్ నుంచి మహీంద్ర రేసింగ్, టీసీఎస్ జాగ్వార్ బరిలోకి దిగారు. సాగరతీరాన జరిగిన ఫార్ములా ఈ రేసు చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు సినీ ప్రముఖులు హాజరయ్యారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కెటిఆర్,పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు సినీ ప్రముఖులు రామ్‌చరణ్, నాగార్జున, నాగచైతన్య, అఖిల్, సిద్ధూ జొన్నలగడ్డ, ప్రముఖ క్రీడాకారులు సచిన్, చాహల్, ధావన్,పుల్లెల గోపీచంద్ తదితరులు ఫార్ములా ఈ రేసు వీక్షించారు. కాగా కార్ల వేగం ప్రేక్షకుల కేరింతలతో సాగరతీరం హోరెత్తిపోయింది.

**ఫార్ములా ఈ రేస్‌కు హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..**

నెక్లెస్ రోడ్‌లో జరిగిన ఫార్ములా ఈ రేస్‌కు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీ వెహికల్స్ ఉత్పత్తి పెంచేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఫార్ములా ఈ రేస్ కార్యక్రమాల ద్వారా దేశ బ్రాండింగ్ టూరిజం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే అనేక దేశాలు గ్రీన్ ఎనర్జీకి షిఫ్ట్ అవుతున్నాయని వెల్లడించారు. పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రజలను మోటివేట్ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో ఎలక్ట్రికల్ వెహికల్స్ వినియోగం భారీగా పెరుగుతుందని..భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కూడా దేశవ్యాప్తంగా జరుగుతాయని ఆయన తెలిపారు.

**హైదరాబాద్‌లో ఈ రేస్ జరగడం చాలా గర్వంగా ఉంది: మంత్రి కెటిఆర్**

ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఫార్ములా ఈ రేసు హైదరాబాద్ వేదికగా జరగడం ఆనందకరమని అన్నారు. నెక్లెస్ రోడ్డులో జరిగిన ఈ కార్యక్రమం వేగంగా దూసుకుపోతుందని చూడటానికి ఎంతో బాగుందన్నారు. ఈ కార్యక్రమంతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆకాంక్షించారు. రేసు కారణంగా నగరవాసులకు కలుగుతున్న అసౌకర్యానికి మన్నించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం తర్వాత ఈ వెహికల్ అమ్మకాలు పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. జీవీల ప్రవేశపెట్టిన మూడు డబుల్ డెక్కర్ బస్సుల సంఖ్యను రానున్న రోజుల్లో 30కి తీసుకెళ్లేలా చూస్తున్నామని కెటిఆర్ తెలిపారు.హైదరాబాద్‌లో ఈ రేస్ జరగడం చాలా గర్వంగా ఉందని ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. రాబోయే నాలుగైదు ఏళ్లలో కూడా ఇక్కడ రేస్ జరిగేలా చూస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ రేస్ నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఫెడరేషన్‌తో కలిసి పని చేసిందన్నారు. ఫార్ములా ఈ భారతదేశంలో నిర్వహించేందుకు ఆలోచించినప్పుడు ఆరు ప్రాంతాలను గుర్తించిందని తెలిపారు. మౌలిక వసతులు, సదుపాయాలు, ప్రభుత్వం నుంచి సహకారం, వాతావరణం, స్పాన్సర్లు ఇలా అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్న హైదరాబాద్‌ను ఎంపిక చేశారని వివరించారు.

# అతి త్వరలోనే

≫ సంఖ్య ఏకంగా 12498కి పెంచుకున్నామన్నారు. ఇవన్నీ మనం పెట్టిన సంస్కరణ వలనే జరిగాయన్నారు.ఈ ఏడాది మరో 637 సీట్ల పెంపుదలకు ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ విలేజ్/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు.అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు.అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు (పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్య సేవలు పొందడం గురించి ఎక్కడెక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్స సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.ఈ మార్పులను అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నామన్నారు. అనుభవం. సమర్థత ఉన్న అధికారులను ఆయా శాఖలను అప్పగించామన్నారు. ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యుద్ధంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాల్‌గా స్వీకరించాలన్నారు. ఆశించిన మార్పుల సాధన లక్ష్యాలు చేరుకోవాలని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమం వేగవంతంగా పూర్తి కావాలన్నారు. రూ.16000 కోట్లతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో విలేజ్ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు..వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సిఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు.గత ప్రభుత్వ హయాంలో అన్ని తక్కువ రకం మందులు ఉండేవన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గుడ్ మాను ఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా ఖరీదైన మందులు అందుబాటులో ఉంచామన్నారు.నాకే కాదు,ప్రధాని స్థానంలో ఉన్న వారు సైతం మన ప్రభుత్వాస్పత్రికి వస్తే మంచి మందులు దొరుకుతాయని గర్వంగా చెబుతున్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ధైర్యంగా ప్రభుత్వాస్పత్రికి వెళ్తున్నారన్నారు. ఇప్పుడున్న ఎస్ఈటీటీల ల్యాబులు నాలుగు నుంచి ఆరుకు పెంచామన్నారు..మూడు ప్రాంతీయ డ్రగ్‌స్టోర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం అవి నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులు క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు.అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులు ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు.రాష్ట్రంలో 1.42 కోట్ల కుటుంబాలకుపైగా ఈ కార్డులు అందజేశామన్నారు. ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు. దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి, వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.ఐదువేల గరిష్ఠంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తున్నారు. గతంలో ఎప్పటికైనా చెయిబిరితి భయం ఉండేదన్నారు.ఇప్పుడా భయంలేదన్నారు.జగనన్న మాతో ఉన్నారు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా తో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.వైద్య ఆరోగ్య వసతులు విస్తృతంగా అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా వైద్య విద్యను అభివృద్ధి చేస్తున్నామన్నారు.మన పిల్లలకు వైద్యవిద్య అందుబాటులో ఉండాలన్నారు. వైద్యకళాశాలు, బోధనాస్పత్రుల వలన వైద్యసేవలు విస్తారంగా లభిస్తాయని తెలిపారు.



లక్నోలో జరిగిన అఖిలభారత వైశ్య మహాసమ్మేళన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో డా॥ గిరీష్ కుమార్ సంఘీని ఘనంగా సన్మానించిన దృశ్యం

# రాజకీయాల్లో వైశ్యులు కీలక పాత్ర పోషించాలి

## అగర్వాల్ శిక్షణ్ సంస్థాన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ

**లక్నో, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రాజకీయాల్లో వైశ్యులు కీలక పాత్ర పోషించాలని, అన్ని రాజకీయ పార్టీలు వైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ పార్లమెంటు సభ్యుడు, అగర్వాల్ శిక్షణ్ సంస్థాన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ అన్నారు. లక్నో నగరంలో జరిగిన అఖిల భారత వైశ్య మహా సమ్మేళన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గిరీష్ కుమార్ సంఘీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైశ్య సమాజం బలంగా ఉందని, సామాజిక ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్రను వైశ్యులు పోషిస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాల్లో వైశ్య సమాజం ప్రత్యేక భాగస్వామ్యాన్ని కలిగి ఉండాలని ఆయన ఆశించారు. రాజకీయ పార్టీ వైశ్యులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పాల్గొన్నాలన్న ఆసక్తిఉన్న వైశ్యులు మహా సమ్మేళన్ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవవాలని కోరారు. ప్రభుత్వం కులగణన చేయాలనుకుంటే బ్రాహ్మణులు, క్షత్రియులు, శూద్రులు మిగిలిన వారు అందరు వైశ్యులుగు పరిగణించాలని ఆయన సూచించారు. మహాసమ్మేళనం జాతీయ ప్రధాన కార్యదర్శి గోపాల్‌మోర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో వైశ్యులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ ఎస్ హల్వా షియా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు నిర్వహిస్తున్నామని, ఇందులో 33 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. వైశ్య సమాజం ఇందులో ముఖ్యమైన సహకారం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మనీష్ అగర్వాల్‌ను లక్నో మెట్రో పాలిటన్ అధ్యక్షుడిగా, ఎక్తా అగర్వాల్‌ను మెట్రో పాలిటన్ మహిళా విభాగంఅధ్యక్షురాలిగా నియమించారు. ఓవర్ బ్రిడ్జి నామకరణం మహారాజా అగ్రసేన్ ఉపరిగామి సేతుగా నామకరణం చేయడం పట్ల అందరు గిరీష్ సంఘీని అభినందించారు. ఈ సమావేశంలో మహా సమ్మేళన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమేష్ అగర్వాల్, జాతీయ ఉపాధ్యక్షుడు నట్వర్ గోయల్, జాతీయ ప్రతినిధి గిరీష్ బన్సాల్, రీటా మిట్టల్, మాజీ డిజిపి కేపీల్ గుప్తా, ఆయుష్ జైశ్వాల్, పుష్పలత అగర్వాల్, అరవింద్ విక్రమ్, రామ్‌కిశోర్ గుప్తా, కె.మనోజ్ జైశ్వాల్, వివాహ్ అగ్రహరి, అరుణ్ జైశ్వాల్, నరేందర్ గుప్తా, భరత్ భూషణ్ గుప్తా పాల్గొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 734272
2nd Prize Rs.7000/- 73888
3rd Prize Rs.3500/-
06547 28264 28824 56382 82506
82530 90483 93282 96253 99411
4th Prize Rs.200/-
0029 1425 1917 2091 3709 7312 7937
9060 9515 9986
5th Prize Rs.100/-
0853 1126 2370 2377 2476 2568 3580
5757 7983 9343
6th Prize Rs.50/-
0303 2452 3251 4946 6435 8185 9316
0345 2465 3298 5295 6456 8220 9352
0466 2579 3602 5336 6502 8246 9494
0886 2667 3685 5450 6612 8266 9498
1043 2876 3707 5583 6753 8284 9633
1066 2879 3913 5659 7396 8421 9724
1223 2892 3950 5783 7572 8572 9786
1475 2961 4104 6009 7629 8589 9806
1551 2967 4362 6044 7746 8714 9962
1642 3003 4418 6064 7779 8787 9993
1721 3033 4502 6072 7811 9002
1790 3041 4508 6158 7968 9027
2075 3059 4672 6178 8005 9146
2238 3065 4711 6183 8039 9171
2252 3236 4712 6332 8055 9220

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 295364
2nd Prize Rs.7000/- 17200
3rd Prize Rs.3500/-
02262 02695 12742 13380 27919
30876 72809 83866 90623 94926
4th Prize Rs.200/-
0148 0888 3006 4418 7335 7769 8683
8798 8952 9761
5th Prize Rs.100/-
1684 1877 3203 5603 5672 6802 8727
8913 9264 9840
6th Prize Rs.50/-
0103 2215 3770 5634 7089 7872 9368
0363 2330 3879 5677 7132 7953 9411
0731 2468 3883 5692 7181 8063 9535
0891 2584 3890 5914 7189 8066 9603
0997 2629 3900 6054 7217 8274 9673
1088 2728 3942 6250 7281 8375 9746
1269 2750 4096 6304 7394 8601 9762
1336 2839 4125 6552 7421 8745 9779
1642 3029 4391 6781 7474 8832 9849
1677 3050 4484 6816 7491 8880 9893
1772 3189 4511 6930 7634 8963
2003 3287 4810 6946 7730 8989
2006 3436 5095 6998 7744 9133
2068 3511 5512 7050 7781 9140
2207 3657 5530 7065 7841 9210

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 452689
2nd Prize Rs.7000/- 56831
3rd Prize Rs.3500/-
13851 15403 17491 18678 43168
43935 49809 64082 67231 69053
4th Prize Rs.200/-
1640 2423 2622 3825 4054 4967 4971
8760 8934 9364
5th Prize Rs.100/-
0012 0107 0653 2403 3826 5106 6262
6711 6745 8182
6th Prize Rs.50/-
0013 2067 3660 5140 6179 7423 8968
0124 2078 3838 5168 6335 7567 9021
0239 2100 3961 5191 6379 7685 9074
0392 2417 4062 5311 6381 7691 9278
0514 2449 4071 5379 6477 7978 9361
0686 2554 4194 5504 6543 8228 9510
0848 2707 4409 5510 6641 8414 9562
0915 2748 4471 5519 6690 8474 9590
1109 2922 4556 5534 6697 8662 9842
1248 3109 4662 5728 6862 8734 9857
1611 3118 4885 5816 6888 8756
1692 3457 4913 5825 6948 8824
1781 3500 4964 5948 6968 8896
1893 3597 4999 6082 7105 8908
2031 3606 5066 6120 7293 8924

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 519437
2nd Prize Rs.7000/- 53561
3rd Prize Rs.3500/-
27713 42098 49467 54708 60246
63524 70588 70663 93352 98564
4th Prize Rs.200/-
1621 2355 3474 5224 5862 6177 6561
7316 7870 9062
5th Prize Rs.100/-
2456 3931 4447 5188 7205 7926 7981
8533 8829 9206
6th Prize Rs.50/-
0181 1054 2187 3928 5556 7888 9039
0206 1089 2221 4063 5608 7929 9072
0284 1099 2300 4115 5735 7968 9117
0323 1102 2473 4296 5857 7995 9144
0383 1106 2616 4311 5890 8011 9310
0413 1199 2657 4368 6340 8106 9445
0434 1393 2815 4408 6420 8124 9488
0474 1537 2857 4416 6465 8438 9762
0514 1585 2943 4567 6714 8439 9860
0520 1708 3185 4741 7075 8518 9872
0541 1710 3233 4753 7116 8549
0764 1926 3266 4759 7266 8707
0854 1934 3444 4858 7274 8827
0966 1964 3448 5023 7582 8836
1029 2010 3545 5048 7690 8858

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 322432
2nd Prize Rs.7000/- 69078
3rd Prize Rs.3500/-
07772 18314 24957 32117 40462
42859 45110 56719 59996 97077
4th Prize Rs.200/-
1642 2218 2760 2784 3203 5300 6042
6794 8367 8551
5th Prize Rs.100/-
0878 1411 2166 3155 4063 6117 6852
7445 7585 8992
6th Prize Rs.50/-
0188 1586 2693 3708 5104 7150 8555
0217 1707 2769 3835 5376 7169 8595
0225 1846 2943 3993 5386 7246 8685
0237 1896 2955 4059 5493 7267 8921
0271 1932 3005 4098 5806 7359 9437
0396 2029 3013 4115 5923 7377 9459
0504 2043 3095 4255 5968 7378 9466
0581 2139 3196 4293 5972 7460 9472
0845 2212 3242 4367 6062 7628 9760
1170 2213 3301 4489 6187 7995 9832
1199 2227 3388 4557 6614 8024
1282 2318 3402 4559 6754 8087
1297 2337 3596 4697 6897 8092
1457 2437 3623 4747 7034 8181
1512 2480 3672 4768 7051 8288

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 158695
2nd Prize Rs.7000/- 35033
3rd Prize Rs.3500/-
01281 03354 05181 07500 18552
29679 34857 42085 76180 91764
4th Prize Rs.200/-
0570 1143 2964 4361 5435 6352 7355
8430 9193 9524
5th Prize Rs.100/-
2186 2356 4762 6239 6768 7616 8268
8471 9417 9475
6th Prize Rs.50/-
0044 1529 2412 3662 5296 7965 8872
0292 1588 2524 3801 5342 7971 9010
0385 1730 2596 3824 5527 7973 9012
0423 1860 2649 3879 5604 8070 9137
0513 1934 2852 4077 5889 8088 9275
0537 1973 2933 4145 6010 8270 9390
0601 2032 2958 4201 6032 8282 9457
0750 2048 2980 4213 6150 8342 9660
0799 2194 3070 4262 6298 8478 9873
0825 2226 3216 4338 6700 8571 9955
0954 2269 3228 4440 6701 8633
1098 2273 3480 4715 6809 8710
1261 2284 3515 4799 7231 8713
1263 2308 3521 5026 7723 8716
1308 2373 3529 5138 7819 8845

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 168906
2nd Prize Rs.7000/- 54357
3rd Prize Rs.3500/-
04198 10713 17763 19572 31406
36401 56976 79919 98100 99932
4th Prize Rs.200/-
0157 0399 1195 1364 2650 3796 5355
5500 7537 9816
5th Prize Rs.100/-
0555 1106 2391 3398 5490 5744 5856
6840 7849 9755
6th Prize Rs.50/-
0172 1660 2758 3867 5945 7496 8766
0264 1725 2903 3968 6163 7509 8803
0378 1750 2958 4084 6207 7584 8863
0484 1828 3048 4086 6212 7609 8880
0498 1834 3167 4179 6280 7641 8933
0530 1854 3187 4224 6290 7783 9002
0716 1981 3245 4356 6328 8073 9169
0745 2028 3296 4451 6887 8098 9600
0812 2276 3304 4514 6991 8221 9604
0835 2355 3322 4560 7029 8449 9690
1071 2441 3619 4789 7032 8543
1155 2468 3642 5051 7109 8564
1219 2552 3692 5150 7242 8632
1317 2623 3790 5683 7341 8707
1549 2655 3856 5701 7492 8732

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 692597
2nd Prize Rs.7000/- 97811
3rd Prize Rs.3500/-
30453 35694 41043 48611 48859
59407 63652 74040 81219 85102
4th Prize Rs.200/-
0016 0739 1061 1979 5431 5808 7503
8537 9106 9473
5th Prize Rs.100/-
0674 1312 1641 2107 4918 5151 6490
8675 9222 9740
6th Prize Rs.50/-
0101 1241 2274 3446 6206 7318 9066
0132 1273 2301 3686 6219 7500 9218
0259 1501 2328 3733 6243 7521 9256
0444 1518 2433 4339 6340 7638 9343
0446 1522 2461 4423 6394 7853 9450
0624 1587 2564 4864 6502 7915 9559
0628 1593 2644 4981 6596 7938 9660
0704 1602 2655 5180 6818 7951 9823
0705 1664 2736 5188 6822 8191 9862
0720 1714 2880 5243 6898 8265 9950
0915 1754 2983 5252 6972 8267
1048 1761 2993 5286 6989 8375
1084 1951 3093 5637 7160 8380
1160 2074 3122 5927 7248 8555
1163 2155 3151 6044 7265 8867

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 635461
2nd Prize Rs.7000/- 56729
3rd Prize Rs.3500/-
00170 07463 27705 28235 41028
58576 73075 91218 93074 93738
4th Prize Rs.200/-
0978 2023 2855 3116 3546 4203 5140
5231 6112 7020
5th Prize Rs.100/-
0737 1531 2214 4139 5516 7089 8639
8827 8865 9895
6th Prize Rs.50/-
0099 1832 3098 4619 5840 7446 9107
0703 1858 3275 4694 5987 7503 9228
0730 2003 3427 4722 6114 7704 9325
0934 2007 3579 4796 6322 7759 9404
1004 2018 3671 4904 6438 7843 9610
1010 2250 3758 4982 6541 7881 9636
1233 2334 3762 5002 6615 8157 9653
1234 2336 3866 5018 6711 8446 9681
1327 2347 3873 5022 6725 8876 9835
1354 2371 4015 5166 6960 8970 9976
1358 2399 4102 5214 6988 9002
1380 2473 4179 5229 7121 9009
1492 2690 4300 5390 7268 9022
1523 2798 4537 5748 7298 9055
1740 2908 4606 5759 7303 9079

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 247367
2nd Prize Rs.7000/- 75487
3rd Prize Rs.3500/-
08496 18117 40443 44536 45357
50258 57874 73075 76851 90811
4th Prize Rs.200/-
0079 0340 1770 2197 2470 3943 5366
7867 8628 8828
5th Prize Rs.100/-
0762 2308 3647 5663 6447 6830 7311
7626 8042 9881
6th Prize Rs.50/-
0145 1876 3215 5275 6700 7846 9241
0457 1917 3217 5442 6874 7918 9467
0644 1952 3303 5753 6995 8188 9512
0755 2128 3462 5823 7087 8198 9548
0817 2142 3802 5860 7246 8231 9709
1144 2248 3897 5983 7250 8283 9732
1200 2384 3954 6067 7384 8334 9744
1231 2575 4320 6075 7459 8411 9866
1237 2638 4335 6418 7460 8482 9893
1460 2673 4470 6444 7485 8486 9923
1475 2777 4739 6457 7520 8573
1625 2836 4877 6470 7582 8620
1674 2966 4903 6505 7608 8705
1721 3099 4964 6534 7611 8807
1778 3141 5171 6594 7829 9217

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 187630
2nd Prize Rs.7000/- 43644
3rd Prize Rs.3500/-
19310 21804 32493 43178 54737
65397 76132 87325 87923 98404
4th Prize Rs.200/-
0642 1370 1844 2717 4030 4577 5780
6886 8292 9905
5th Prize Rs.100/-
1260 1751 3055 3207 4840 5208 6831
9564 9584 9608
6th Prize Rs.50/-
0030 1046 2616 4166 5408 7518 8681
0054 1170 2673 4251 5494 7664 8774
0234 1292 2778 4319 5526 7797 8820
0322 1294 2787 4334 5625 7798 8832
0531 1411 3070 4422 6208 7931 8912
0753 1436 3080 4600 6253 7945 9324
0784 1440 3097 4650 6411 8070 9493
0838 1493 3393 4678 6564 8099 9559
0879 1525 3636 4755 6612 8142 9757
0883 1696 3673 4766 6651 8506 9927
0936 1814 3681 5019 6694 8530
0959 1962 3773 5160 6696 8640
0963 2260 3795 5196 7050 8649
0966 2329 3847 5234 7063 8662
0968 2386 3970 5313 7376 8671

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 386962
2nd Prize Rs.7000/- 64758
3rd Prize Rs.3500/-
18998 29275 31109 42555 53648
64239 75438 86746 97354 97885
4th Prize Rs.200/-
0336 1738 1864 1867 1917 3123 4069
7477 9231 9669
5th Prize Rs.100/-
0592 1404 1681 1952 3441 4756 5841
6570 7855 9545
6th Prize Rs.50/-
0007 2245 3217 4490 6055 7373 9011
0070 2253 3223 4493 6178 7535 9014
0365 2453 3294 4594 6230 7871 9144
0911 2489 3310 4792 6318 7882 9215
0975 2609 3510 4802 6613 8167 9319
1204 2656 3574 4840 6625 8429 9555
1252 2681 3615 4847 6631 8430 9613
1329 2752 3757 4945 6675 8437 9675
1378 2798 3843 4990 6827 8515 9752
1415 2866 3913 5202 6910 8612 9962
1518 2874 4122 5532 6957 8656
1762 2886 4152 5548 7074 8679
1967 2983 4193 5590 7281 8753
2151 3070 4430 5631 7283 8884
2202 3172 4454 5944 7324 8950

# వెన్నుపోటు

≫ ప్రభుత్వం ఆ పనిముట్లను నిలుపుదల చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలకు పంపిణీ చేయడానికి కొనుగోలు చేసిన ఆదరణ పనిముట్ల ప్రస్తుతం గోడౌన్లలో తుప్పు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తున్న వారిపై సిఎం వైఎస్ జగన్ తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా ఒక్క డిఎస్సీని సిఎం వైఎస్ జగన్ నిర్వహించలేదన్నారు. ఇకపై డిఎస్సీ నిర్వహిస్తారనే నమ్మకం సైతం లేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే బిసిల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అత్యధిక నామినేటెడ్ పదవులు కట్టబెడతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు సైతం ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నెల 10వ తేదీ పూర్తయినా ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకపోవడంతో రోడ్డెక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జీతాల కోసం ఉద్యోగులు ఎవరైనా రోడ్డెక్కి ఆందోళన చేశారా! అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఇటు ప్రజా సంక్షేమంతో పాటు అటు ఉద్యోగుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సిఎం వైఎస్ జగన్ రాయల సీమకు తీరని అన్యాయం చేశారన్నారు.

# రాఘవ అరెస్టు

≫ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇడి దూకుడు మరింత పెరిగింది. గడచిన నాలుగు రోజుల్లో ముగ్గురిని అరెస్టు చేసిన ఇడి అధికారులు శనివారం నాడు ఎపికి చెందిన వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు, వైఎస్సార్సీ నాయకుడు, మద్యం వ్యాపారి మాగుంట రాఘవ రెడ్డిని అనూహ్యంగా అరెస్టు చేశారు. ఈ స్కాంలో దక్షిణాది రాష్ట్రాల పాత్ర విషయంలో రాఘవ రెడ్డి పేరు కొంత కాలంగా వినిపిస్తుండడం తెలిసిందే. రాఘవ రెడ్డితో పాటు తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవిత సహా మరికొందరి పేర్లు తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా ఇప్పటికే కవిత వాంగ్మూలాన్ని సిబిఐ రికార్డు చేసింది. ఇదే సమయంలో ఇడి అధికారులు నాలుగు రోజుల వ్యవధిలో ముగ్గురిని అరెస్టు చేశారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్ గోరంట్ల బుచ్చిబాబు కూడా వుండడం విశేషం. బుచ్చిబాబు గతంలో కవిత వద్ద పిఎగా పనిచేశాడు. ఇదే సమయంలో శుక్రవారం నాడు ఢిల్లీలో మాగుంట రాఘవ రెడ్డిని రాత్రి వరకు విచారించిన ఈడీ అధికారులు లిక్కర్ స్కాంలో ఆయన నుంచి కొన్ని వివరాలు రాబట్టారు. రాఘవ రెడ్డిని విచారిస్తున్న సమయంలో దీని ప్రభావం ఎపి, తెలంగాణ నేతల్లో గుబులు రేకెత్తించింది. ముఖ్యంగా ఎపిలో మాగుంట కుటుంబ సభ్యులు కొంత ఆందోళన చెందారు. ఒక దశలో రాఘవ రెడ్డిని అరెస్టు చేయరని, విచారణ తరువాత వదిలేస్తారని భావించారు. అయితే అనూహ్యంగా శనివారం ఉదయం ఈడీ అధికారులు రాఘవ రెడ్డిని అరెస్టు చేసి, వెంటనే దీనిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం వేగంగా ఇతర ప్రక్రియను పూర్తిచేసి నేరుగా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం రాఘవ రెడ్డిని పది రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని, ఈ కేసులో ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టాలని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కాంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక విడతగా అందిన వంద కోట్ల రూపాయల ముడుపులో రాఘవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఇడి అధికారులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇదే కేసులో ఇప్పటికే అరబిందో డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్ బాబు, విజయ్ నాయర్, బోయినపల్లి అభిషేక్, సమీర్ మహేంద్రు, అమిత్ అరోరాలు అరెస్టయ్యారని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. ముఖ్యంగా శరత్‌చంద్రా రెడ్డితో రాఘవ రెడ్డికి మంచి సంబంధాలున్నాయని ఇడి అధికారులు వివరించారు. ఇదే సమయంలో ముడుపుల సమీకరణలో సమీర్ మహేంద్రు కీలకంగా వ్యవహరించాడని ఇడి అధికారులు కోర్టుకు వెల్లడించారు. ఇండో స్పిరిట్ కంపెనీలో రాఘవ రెడ్డికి భాగస్వామ్యం వుందని, ఇందులో నుంచి ఆయనకు వాటాలు అందుతున్నాయని ఇడి అధికారులు తెలిపారు. ఢిల్లీ మద్యం విధానంలో లబ్ది పొందేందుకు అక్కడి పెద్దలకు ముడుపులు ఇచ్చారని, ఈ ముడుపులు హవాలా రూపంలో వెళ్లాయని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఇప్పటికే దాఖలు చేసిన ఛార్జిషీట్లో ఈ వివరాలు వెల్లడించామని ఈడీ అధికారు లు కోర్టుకు తెలిపారు. ఇందులో 30 మంది సాక్షుల వాగ్మూలం వుందని, ఇంకా 30 కోట్ల రూపాయలకు సంబంధించిన వివరాలు తీసుకోవాల్సి వుందని కోర్టుకు ఈడీ తెలిపింది.

**రాఘవ రెడ్డి రిమాండు రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించిన ఇడి**

ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇడి అధికారులు తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కవిత పేరును మరోమారు ప్రస్తావించింది. ఇంతకు ముందు ఒక సారి ఇదే కేసుకు సంబంధించిన ఛార్జిషీట్‌లో కవిత పేరును ఇడి ప్రస్తావించడం తెలిసిందే. ఈ కేసులో కవిత పాత్ర వుందని ఇదివరకే వెల్లడించిన ఈడీ ఇదే విషయా న్ని మరోమారు కోర్టు దృష్టికి తెచ్చింది. రాఘవ రెడ్డి రిమాండు రిపోర్టులోనూ ఇదే విషయాన్ని వెల్లడించిన ఈడీ అధికారులు కవిత ప్రతినిధిగా అరుణ్ పిళ్లై వ్యవహరిం చేవాడని ఇడి తెలిపింది. ఈ స్కాంలో కవిత పాత్ర వుందనికూడా ఇడి అధికారులు మరోసారి కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో రాఘవ రెడ్డి ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను కూడా పలుమార్లు కలిసి గోల్‌మాల్ వ్యవహారాలపై చర్చించినట్లు తమ వద్ద ఆధారాలు వున్నాయని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు.

**ఇడికి అరెస్టు చేసే అధికారం లేదని వాదించిన రాఘవ రెడ్డి తరపు న్యాయవాది**

కాగా లిక్కర్ స్కాంలో అరెస్టయిన మాగుంట రాఘవ రెడ్డి తరపున వాదించిన ఆయన న్యాయవాది ఈ కేసులో తన క్లయింటును అన్యాయంగా అరెస్టు చేశారని వాదించారు. ఇడికి అరెస్టు చేసే అధికారం లేదని ఆయన వాదించారు. అరెస్టువివరాలు, రిమాండువివరాలు కూడా న్యాయవాదికి ఇవ్వలేదని, ఇదంతా కుట్రగా కనిపిస్తోందని ఆయన తెలిపారు. అయితే రాఘవ రెడ్డి తరపు న్యాయవాది వాదనలపు ఇడి న్యాయవాది తోసిపుచ్చారు. రాఘవ రెడ్డి అరెస్టుకు సంబంధించిన ఆయనకు ముందుగానే చెప్పామని, ఇందులో దేవ రహస్యం ఏమీ లేదని తెలిపారు. ఇదంతా చట్టం ప్రకారం జరుగుతున్న ప్రక్రియగా ఆయన అభివర్ణించారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు రాఘవ రెడ్డికి పది రోజుల ఇడి కస్టడీకి అనుమతించింది. అనంతరం ఇడి అధికారులు రాఘవ రెడ్డిన తమ కస్టడీలోకి తీసుకుని ఢిల్లీలోని తమ కార్యాలయానికి తరలించారు.

## వారం - వర్జ్యం

12-2-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
సప్తమి తె.05-10; స్వాతి రా.10-32
వర్జ్యం తె.04-04 ల 05-38
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారఫలం

**మేషం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచనలు ఫలిస్తాయి. గృహ యోగం.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**సింహం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. కుటుంబ గౌరవం వృద్ధి.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ఆలోచనలు చేస్తాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. విద్యార్థులకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కుంభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మీనం:** వివాదాలు తీరుతాయి. ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం తెలుస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

12-02Pg3exHMNWJQE:Layout 1 2/12/23 12:25 AM Page 1



# భోళాశంకరుని ఉత్సవాలు: ఊరంతా సంబరాలు



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం

## ఎటు చూసినా ముస్తాబులే!
## రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా ధార్మిక క్షేత్రంగా విరాలజిల్లుతుంది. ఇందులో దక్షిణ కైలాసంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. 'భోళాశంకరునికి ఏటా మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఉత్సవాలకు ఊరంతా సంబరాలు' జరుపుకొనుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. పట్టణంలోనూ చుట్టుపక్కల గ్రామాల్లో ముస్తాబులే ముస్తాబులన్నట్లు మారింది. రెండేళ్లపాటు కరోనా కాటుతో మొక్కుబడిగా నిర్వహించిన కైలాసనాధుని ఉత్సవాలను ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించుటకు పాలకులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రూ. 4కోట్ల అంచనాబడ్జెట్‌తో ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని మూల మూలల్లోనూ, అనుబంధ ఆలయాల్లో విద్యుత్ దీపాల సంబరాలు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే నాలుగుమాడ వీధుల్లో శివయ్యసంబరాలకు పందిళ్లు వెలిసినాయి.

**ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాల దేవుళ్లు**

శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు. ఇప్పటికే నెలరోజుల నుంచి ఆలయంలోపల విద్యుత్ దీపాలంకరణలకు ప్రాధాన్యతతో ముస్తాబులు చేసారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గులు వేసారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్లు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటుచూసినా ముస్తాబులే ముస్తాబులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ:శివాయ'అనే నియాన్ లైటింగ్ ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చేసింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూచకంగా ఉంది. ఇక ప్రతి విద్యుత్ వెలుగుపై కాషాయం అకర్షణీయంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఊరంతా పండగ అన్నట్లుమారింది. ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణానికి ప్రత్యేకంగా ఉన్నాయి.

**నాయకులు, ఉభయదారులకు ఆహ్వానాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే బ్రహ్మోత్సవాలు గతం కన్నా భిన్నంగా జరుగుతున్నాయి. గతంలో పోస్టుల్లో అందే ఆహ్వానాలు ఈ సారి అన్ని వ్యక్తిగతంగా మారాయి. ముఖ్యమంత్రితో పాటు అందరు మంత్రులకు, దేవాదాయశాఖ అధికారులకు స్వయంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి తన అనుచరులైన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులచే పంపిణి చేసారు. రాష్ట్ర నలుమూలల్లో ఉన్న అతిధులకు ఆహ్వానాలు అందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాష్ట్ర గవర్నర్‌కు కూడా అందించటం గమనించదగ్గ విషయం. ఇక ఉభయదారులకు ప్రత్యేకంగా వ్యక్తిగతంగా ధర్మకర్తల మండలి చైర్మెన్‌యే పది రోజులుగా గడప గడపకు వెళ్లి ఆహ్వానాలు అందించారు. దాంతో ఉభయదారులు ఎంతో సంతోష పడుతున్నారు. ఇక వచ్చిన అతిధులకు సుదర్శనం, సత్వర దర్శనం కోసం ఇప్పటికే నాలుగైదు సమావేశాలు జరిపి సిబ్బందికి దిశె దెశ నిర్దేశం కల్పించారు.

**సాంస్కృతిక వేదికకుప్రాధాన్యత:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక వేదికకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. 13రోజుల పాటు జరిగే ఉత్సవాలలో సంప్రదాయ కళాకారులకు వేదికపై అవకాశం కల్పించుటకు పాలకులు నిర్ణయించుకొని ప్రణాళిక రూపొందించారు. సుమారు 150 మంది యువ కళాకారులకు అవకాశం కల్పించారు. కనుమరుగౌతున్న కళలకు కళాకారులకు నటరాజు వేదికపై అవకాశం కల్పించారు. ఈ నెల 13 నుంచిబ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.



# యేడాదికోసారి ధ్వజస్తంభానికి విశేష అభిషేకం
## కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ప్రముఖశైవాలయం తిరుపతిలోని కపిలేశ్వర ఆలయంలో ధ్వజస్తంభానికి యేడాదిలో ఒకసారి మాత్రమే విశేష అభిషేకాదులు నిర్వహిస్తారు. కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆరంభంగా శనివారం ఉదయం ఆలయంలో మొదట అర్చకులు శాస్త్రోక్తంగా ధ్వజపటం అధిరోహించారు. ఆ తరువాత ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలసందర్భంగా ఏడాదికోసారి ధ్వజారోహణం రోజునమాత్రమే ధ్వజస్తంభానికి విశేష అభిషేకం చేస్తారు. పెరుగు,పాలు, తేనె, చందనం ,విభూది, పన్నీరు, పలురకాల పండ్ల రసాలతో ధ్వజస్తంభానికి వేడుకగా అభిషేకం చేశారు.

దీపారాధనలో భాగంగా రథహారతి, నక్షత్రహారతి, సద్యజాతాధి దీపారాధన, కుంభహారతి నిర్వహించారు. ఆ తరువాత ఛత్రం, చామరాలు,అద్దం, సూర్యచంద్రులు, విసనకర్ర,ధ్వజంతో ఉపచారాలు చేశారు.

అలాగే రుగ్వేదం, యజుర్వేదం, సామ వేదం, అధర్వణ వేదాల్లోని మంత్రాలను పఠించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మణిస్వామి, కంకణ భట్టార్ ఉదయస్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజారోహణం కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ పార్థసారధి, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



# నిమిషాల్లో బుక్ అయిన అంగప్రదక్షిణ టోకెన్లు
## 23,250 టోకెన్లు అందుకున్న భక్తులు

**తిరుమల, ఫిబ్రవరి 11ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాల్లో వేకువజామున అంగప్రదక్షిణకు భక్తుల నుంచి అనూహ్యస్పందన లభిస్తోంది. తమ మొక్కుబడుల్లో భాగంగానో, తమ కోరిన కోరికలు నెరవేరిందనో, కష్టాలు తొలగి పోయాయనో విశ్వాసంతో దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు అంగప్రదక్షిణ మొక్కులు తీర్చుకుంటుంటారు. ఇదివరకు ఆఫ్‌లైన్‌లో తిరుమలలో రోజు వారీగా జారీచేసే ఈ టోకెన్లను గత కొన్ని నెలలుగా టిటిడి ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేసిన ఈ అంగప్రదక్షిణ టోకెన్లు (ఈనెల 23నుండి 28వరకు, శుక్రవారం మినహాయించి),రానున్న మార్చినెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రోజుకు 750 టోకెన్లు లెక్కన 31రోజులకు 23,250 టోకెన్లు విడుదలచేసింది. ఈ టోకెన్లను కొద్ది నిమిషాల్లోనే భక్తులు బుక్‌చేసుకోవడం విశేషం. ముందుగానే ఈ నెల 23నుండి 28వరకు 24వ తేదీ మినహాయించి టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడంతో భక్తులు అందుకున్నారు. ఆ తరువాత మార్చినెలకు సంబంధించి టోకెన్లను విడుదల చేశారు. ఇవన్నీ కూడా నిమిషాల్లోనే భక్తులు బుక్‌చేసుకోవడంతో అంగప్రదక్షిణకు భక్తుల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది.

# శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



ప్రారంభ పూజలో పాల్గొన్న ఇఒ, చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంనుండి వైభవంగా ప్రారంభంఅయ్యాయి. ఆలయ ప్రాంగణంలోని ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఈప్రారంభ పూజలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు,శ్రీశైలం దేవస్థానం ఇఒ ఎస్.లవన్న దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు విజయలక్ష్మి, మదుసుదన్‌రెడ్డి, మాదవీలత తదితరలు పాల్గొన్నారు. ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణములోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు. ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండింతులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు. వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు(ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. దినికే శివసంకల్పం అనిపేరు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలుకురిసి దేశం పాడి పంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు,వేదపండింతులు సంకల్పం చేసారు. సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈబ్రహ్మోత్సవాలు సృష్టికర్త అయిన బ్రహ్మాదేవుని ఆధ్యర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షబంధనాలకు) శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ధర్మకర్తల మండలి ఆద్యక్షులు, కార్యనిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు.

తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు. బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు సాయంకాలంజరిగే ఈ ధ్వజారోహణకు ఎంతోప్రాముఖ్యత వుంది. ఆలయ ప్రాంగణంలో ప్రధాన ధ్వజస్థంభం మీదా పతాకావిస్కరణ చేయడమే ఈ ధ్వజారోహణ. ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రికరిస్తారు. దినికే నంది ద్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీదా కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్ధం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షంలో పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే భేరీపూజ కూడా నిర్వహించబడింది. ఈ భేరీపూజలో డోలు వాధ్యానికి పూజదికాలు జరిగాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల అలాపనతో ఆయా దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేసారు. ధ్వజస్తంభం మీదా ఎగిరే ఈ నందిపతాకమే సకల దేవతలకు,యక్ష,గంధర్వ గుణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్దతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత్సవ సమయంలో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

# చంద్రబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్‌ను ఏమీ చేయలేరు
## మాజీమంత్రి పేర్ని నాని



**సచివాలయం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** చంద్రబాబు తెర వెనుక ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కోవడం ఆయన తరం కాదని మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి అధికారంలో ఉన్న చంద్రబాబు ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోలేకపోయాడో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వెన్నుపోటు రాజకీయాలు తప్ప ధైర్యంగా ఎదుర్కొనే సత్తాలేని ఓ పిరికి రాజకీయ నేతగా ఆయనపై ఆరోపణలు గుప్పించారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన ఈ హత్య జరిగినా ముఖ్యమంత్రిగా ఉండి ఆయన ప్రధాన సన్నిహితుడు ఇంటిలిజెన్స్ డిజిపిగా ఉన్నప్పటికీ కేసును పక్కదారి పట్టే విషయంలో వారే ప్రణాళిక రూపొందించే అవకాశాలు లేకపోలేదన్నారు. రాష్ట్రం అంతా వివేకా హత్యపై పలు ఆరోపణలు చేస్తున్న సందర్భంలో ప్రజలు ఈ విషయాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని కేసు నీరుగార్చే విషయంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఎందుకు సహకారం అందించిందో ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

సుదీర్ఘ రాజకీయ అనుభవంఉన్న నేతగా చెప్పుకోవడం తప్ప కేసు పురోగతిపై ఆయన సీఎంగా ఉండగా ఏమి సాధించారో జరిగిన పరిణామాలు చూస్తే అర్థం అవుతుందన్నారు. అధికారంలో ఉండగా ఎందరో ప్రముఖ రాజకీయ నేతలు మరణించిన సందర్భాల్లో ప్రధానంగా చంద్రబాబు పేరు మాత్రమే ప్రస్తావనకు వచ్చిన ఘటనలు కోకొల్లలు ఉన్నాయన్నారు. విషపు రాతలతో చంద్రబాబు ఓ పుస్తకం అచ్చు వేయించాడని.. దానిపై తన పేరుగా కూడా వేసుకోలేని పిరికి రాజకీయ నేత చంద్రబాబు అన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు
## డిఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పవిత్రపుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలోనిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలును అందరి సమన్వయంతో విజయంతం చేసేందుకు అన్ని చర్యలుతీసుకున్నామని శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ డివైఎస్‌పి ధర్మవరపు. విశ్వనాథ్, అర్బన్ సిఐ అంజూయాదవ్ శనివారం తెలిపారు. ఈనెల 13 వతేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వన్నట్లు తెలిపారు. అర్బన్ ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు భద్రతా సిబ్బంది నియమించుకున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా అడిషనల్ ఎస్‌పి ఒక్కరు, డిఎస్పీలు-1, సిఐలు-5, ఎస్‌ఐలు-8తో, ఎఎస్‌ఐలు-20మందితో పాటు సుమారు 700 మంది అదనపు సిబ్బందిని నియమించామన్నారు. వీరితో పాటు ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సేవలను కూడా ఉపయోగించుకుంటున్నామన్నారు. గత ఉత్సవాల్లో జరిగిన పొరపాట్లను, తప్పిదాలను సరిచేసుకుని పునరావృతం కాకుండా చూస్తామన్నారు. పాలకుల సూచనలతో వచ్చిన ప్రతి భక్తునికి భద్రత కల్పించటం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రతపై నిఘా ఉంచామని ఐదుచోట్ల డిఎఫ్‌ఎంఇ ట్యాగింగ్ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్నారులు తప్పిపోకుండా ఉండేందుకు వారికి ప్రత్యేకట్యాగ్‌లను చేతికి అమర్చుతామన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా ఆలయంలోఎక్కడా గేట్లు తాళాలు లేని క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉత్సవాల్లో ప్రధానంగా మహాశివరాత్రి, లింగోద్భవం, రథోత్సవం, తెప్పోత్సవం, కళ్యాణోత్సవంలతో పాటు పల్లకీసేవల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. ఉత్సవాల సమయంలో ఆర్టీసి బస్సులను పట్టణంలోనికి అనుమతి లేదని ఆలయానికి వచ్చే భక్తులు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశామని ప్రతి వాహనంలోను డ్రైవర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రథోత్సవం, తెప్పోత్సవాల్లో డ్రోన్‌కెమెరాలను ఉపయోగించి భద్రతను పరిశీలించాలని ఎస్పి ఆదేశించారని ఈమేరకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని శాఖల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటుచేసుకున్నామని ముఖ్యంగా శివపార్వతుల కళ్యాణోత్సవ సమయంలో జరిగే బాల్యవివాహాలపై ప్రత్యేకదృష్టిసారించామన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్యంతోనే మంచి సేవలు
## జీవనశైలి రుగ్మతలపై టిటిడి అవగాహన కార్యక్రమం

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షమందివరకు దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తులకు ఇతోధికంగా సేవలందిస్తున్న టిటిడి ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థకు కూడా మంచి సేవలు అందించగలుగుతారని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ఉద్ఘాటించారు. జీవనవిధానంలో ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందులును గుర్తించి వాటిపట్ల అవగాహన కల్పించుకుంటేనే, జబ్బుల నుండి రక్షణ కల్పించుకోవచ్చని తెలిపారు. టిటిడి ఉద్యోగులకు జీవనశైలి రుగత్మలపై మూడురోజుల అవగాహన కార్యక్రమం శనివారం తిరుపతి మహతి ఆడిటోరియంలో ప్రారంభమైంది. ముఖ్యఅతిధిగా ఇఒ ధర్మారెడ్డి పాల్గొని ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. స్థూలకాలయం వల్ల షుగర్, గుండెసమస్యలు ఎక్కువగా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 8గంటల నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం లాంటి అలవాట్లతో ఇలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. జబ్బులు లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. శ్వేత ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని టిటిడి జెఇఒ సదాభార్గవి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతిని ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. ఇంకా తొలిరోజు కార్యక్రమంలో జీవనశైలి రుగత్మలపై ముద్రించిన పాకెట్ పుస్తకాన్ని ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ భూమా వెంగమ్మ, పద్మావతి చిన్నపిల్లల వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి ,ఉద్యోగులు పాల్గొన్నారు. అత్యధిక షుగర్‌లెవల్స్‌తో బాధపడుతున్న ఉద్యోగులకు కిట్స్ పంపిణీ చేశారు.

# శ్రీశైలం అన్నదానంలో పేలిన స్టీం బాయిలర్

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** శ్రీశైలం నిత్యఅన్నదాన మందిరంలో అన్నం వండే సమయంలో ప్రమాదవశాత్తు స్టీం బాయిలర్ పేలడం జరిగింది. పేలుడు దాటికి అన్నదానం భవనంలో భక్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బ్రహ్మోత్సవాలకు విజయవాడ నుంచి శ్రీశైలానికి వంట వండేందుకు వచ్చారు. అయితే ఈ సంఘటనలో మొత్తం ఏడు మందికి గాయాలయ్యాయి. పేలుడు దాటికి పైకప్పు రేకులు చెల్లా చెదురయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని దేవస్థానం వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలికి దేవస్థానం ఆదికారులు చేరుకోని వివరాలు సేకరిస్తున్నారు. అన్నదానం పరికరాలను పర్యవేక్షించేందుకు ఒక ఎఇ స్థాయి ఆదికారి ఉన్నట్లు సమాచారం. ఇటువంటి సంఘటన జరగడం ఇది రెండవ సారి. పర్యవేక్షణ లోపంవల్లే ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై స్టీం బాయిలర్‌కు సంబందించిన నిపుణులు రావడం జరుగుతుందని సమాచారం. పేలుడు జరిగిన దానిపై జిల్లా సర్వోన్నతాదికారి, జిల్లా ఏస్పిలు పర్యవేక్షించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటువంటి సంఘటన జరగడంపై ఎవ్వరి నిర్లక్ష్యం వల్ల జరిగిందనేది వెలుగు చూడాల్సి ఉంది.



# విశేషంగా ఆకట్టుకుంటున్న బెజవాడ బుక్‌ఫెస్టివల్

**విజయవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నేటి తెలుగు తరానికి అర్ధమయ్యే రీతిలో సనానత భారతీయ వేదాంత జ్ఞానాన్ని తెలియజేసేలా మహనీయుల రచనలను పాఠకులు సులువుగా అర్ధంచేసుకోవటానికి తెలుగు భాషల్లో శ్లోక తాత్పర్యంతో పుస్తకాలు ప్రచురించటం జరిగిందని పంచవటి స్పిరిట్యువల్ ఫౌండేషన్ కార్యదర్శి శ్రీరామూర్తి అన్నారు. విజయవాడలో జరుగుతున్న బుక్‌ఫెస్టివల్ పాఠకులను అలరిస్తోందని, ఇక్కడి స్టాల్157లో ఈపుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

కాగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సత్యనారాయణ శర్మ వేదాంతం, యోగం, తంత్రం, జ్యోతిష్య శాస్త్రం, హోమియో వైద్యం, వీరవిద్యల్లో లబ్ద ప్రతిష్టులి ఆయన శ్రీవిద్యా రహస్యం, లలితా సహస్రనామ రహస్యార్ధ ప్రదీపిక, తారాస్తోత్రమ్, మహాసౌరమ్, ఉపనిషత్తులు, మొదలైన పుస్తకాలు రాశారని తెలిపారు. 20,30 ఏళ్లకు ముందుగానే రాబోయే రోగం గురించి ఇపుడే హెచ్చరించగల శక్తి ఉన్న ఏకైక శాస్త్ర వైద్య జ్యోతిష్యమని, మొదటిసారిగా ఒక నూరు జాతకచక్రాల విశ్లేషణ చేసి, వైద్య జ్యోతిస్యం పుస్తకం ప్రచురించినట్టు ఆయన తెలిపారు. సాధనద్వారా అనుభవ జ్ఞానాన్ని పొంది జీవితాన్ని సార్ధకం చేసుకునేందుకు దారి చూపించే పుస్తకాలు తాము ప్రచురించామని వెల్లడించారు.. మొత్తం 45 పుస్తకాలు ఈ-బుక్ రూపంలో లభిస్తాయని, అందులో 17 పుస్తకాలు ప్రింట్ లుక్ రూపంలో కూడ అందుబాటులోకి ఉన్నాయన్నారు.

# మాతృభాష పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత
## కల్లూరి భాస్కరానికి బిఎస్‌ఆర్ కృష్ణ పురస్కారం




సీనియర్ జర్నలిస్ట్ కె. భాస్కరంను పురస్కారంతో సత్కరిస్తున్న ఇందిరాదత్ తదితరులు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక ప్రయోజితాంశాల్లో తెలుగు సంస్కృతి, కళా, సంప్రదాయాలు అత్యంత ప్రభావితమైనవని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. విశ్వజనీనమైన రీతిలో మృధురమైన భాషణకు ఆనవాలుగా తెలుగు నిలుస్తుందన్నారు. ప్రాచీనమైన మన భాష ఉన్నతమైన సాంస్కృతిక ఉజ్జీవతను కలిగి ఉందన్నారు. మాతృభాషను రక్షించుకోవడం, విస్తృత పర్చడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య (చెన్నయి) విజయవాడ ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో సిద్దార్ధ ఆడిటోరియంలో "సంస్కృతి, మన కళలు (తెలుగు సాంస్కృతిక వైభవం) సదస్సును నిర్వహించారు. సమాఖ్య ప్రపంచ శాఖ అధ్యక్షులు డాక్టర్ వివి ఎల్ ఇందిరా దత్తు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ పాత్రికేయులు, తెలుగుసమాఖ పూర్వ ప్రధాన కార్యదర్శి బిఎస్‌ఆర్ కృష్ణ స్మారక పురస్కారాన్ని ప్రసిద్ద పత్రికా రచయిత, సంపాదకులు కల్లూరి భాస్కరానికి ప్రధానం చేసారు.

తెలుగు కలలు జానపదాల్లోని విలువలు, మానవీయ సంబంధాలు, సంస్కారానికి అద్దంపడతాయని ఇందిరాదత్తు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. మాతృభాషలో భావవ్యక్తీకరణ అనిర్వచనీయంగా ఉంటుందన్నారు. తెలుగు భాషా పరిజ్ఞానం విశ్వవిజ్ఞానాన్ని అందిస్తోందన్నారు. మన సొంతమైన కళలు, సంస్కృతిలో లాలిత్యం, సౌందర్యంతో పాటుగా ఆహ్లాదం ఉంటుందన్నారు. తెలుగు భాషను మరవడం మంచికాదన్నారు. మాతృభాషలో పట్టు సాధించడ ద్వారానే ఇతర భాషలపైన మనకు అవగాహన కలుగుతుందన్నారు. తెలుగు పాత్రికేయ ప్రపంచంలో భాషాభ్యుదయానికి విశిష్ట కృషిచేసిన వారు బిఎస్‌ఆర్ కృష్ణ అన్నారు. ఆయన సంపాదకీయాలు వ్యవహారికంశ ప్రాధాన్యత్తో ఉండేవన్నారు. ఆయన పేరిట సమాఖ్య అందిస్తున్న పురస్కారాన్ని అందుకుంటున్న కల్లూరు భాస్కరం ప్రశంసనీయ సంపాదకులన్నారు. ఆయన వార్తరచనా విధానం, సంపాదకీయాల్లో వ్యక్తమైన అభిప్రాయాలు సమకాలీన వ్యవస్థ తీరు వివరించేవిగా ఉండేవన్నారు. లోక్‌సభ పూర్వపు సభ్యులు గోకరాజు గంగరాజు, ఆంధ్ర వాణిజ్య, పరిశ్రమల మండలి విజయవాడ శాఖ అధ్యక్షులు ఎం.రాజయ్య ముఖ్య,గౌరవ అతిధులుగా ఆహ్వానింపబడిన ఈ సదస్సులో దీప ప్రజ్వలన, ప్రార్ధన అనంతరం సమాఖ్య ప్రాంతీయ విభాగం అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు స్వాగతోపన్యాసం చేసారు. విద్యార్ధులకు ప్రపంచ తెలుగు సమాఖ్య, సిద్దార్ధ కళాపీఠం సంయుక్తంగా నిర్వహించిన పద్యపఠనం పోటీల్లో విజేతలకు ఈ కార్యక్రమంలో బహుమతులు అందజేసారు. బిఎస్‌ఆర్ కృష్ణ స్మారక పురస్కారాన్ని అందుకున్న కల్లూరి భాస్కరం తన స్పందనను సభలో తెలిపారు. తెలుగు భాషావైభవాన్ని ఆవిష్కరిస్తూ ఆటా, పాటా పేరిట తెలుగు భాషోద్యమం, జానపద చైతన్యగీతాలను రంగం ప్రజా సాంస్కృతిక వేదిక ఆర్.రాజేష్ బృందం గానం ఉత్తేజ పూరితంగా సాగింది. కళారత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి రచన నత్య దర్శత్వంలో నర్తనశాల నృత్యరూపకం ప్రదర్శించారు.

# 3 రాజధానులను ప్రజలు నమ్మేస్థితిలో లేరు
## అమరావతి రాజధానిగా ఉంటుందని సిఎం ప్రకటన చేయాలి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపికి అమరావతి రాజధానిగా కొనసాగుతుందని సిఎం వైఎస్ జగన్ స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన సిఎం వైఎస్ జగన్‌కు లేఖ రాశారు.. ఎపి రాజధాని అమరావతి అని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం పలుమార్లు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. నాడు మీరు ప్రతిపక్షనేతగా ఉన్నపుడు అమరావతిని రాజధానిగా అంగీకరించారని అని గుర్తుచేశారు.. ఎపి హైకోర్టు కూడ అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేయాలని తీర్పునిచ్చిందని లేఖలోపేర్కొన్నారు. అంతేకాకుండా, 3 రాజధానుల బిల్లు రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహారించుకున్న విషయంవిదితమే అని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీకి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు



ఇవ్వలేని ప్రభుత్వం 3 రాజధానులంటే ప్రజలు నమ్మేస్థితిలో లేరని లేఖలో పేర్కొనాన్రు.. రాజధాని అమరావతి విషయంలో ఇకనైనా వివాదాలకు స్వస్తి పలకాలని నారాయణ సిఎం జగన్‌కు రాసిన లేఖలోపేర్కొన్నారు.

12-2Pg4 :Layout 1 2/12/23 12:27 AM Page 1



ఇదంతా ఒక ఎత్తయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త వాహనాలు విస్ఫోటనంలా దూసుకువస్తున్నాయి. వ్యక్తిగత వాహనాల సంఖ్య ఇలావుంటే నగరంలో క్యాబ్‌ల సంస్కృతి ఇటీవల బాగా పెరిగిపోయింది. ప్రతీ క్యాబ్ సంస్థల్లోనూ కనీసం వెయ్యి నుంచి ఐదు వేల వరకు కార్లు వుంటున్నాయి.అయితే ఏ సంస్థ వద్ద కూడా తమ వాహనాలకు సరిపడ పార్కింగ్ సౌకర్యం వుండడం లేదన్నదిఅందరికి తెలిసిందే.మొత్తం వాహనాలలో 50 శాతం వాహనాలు రాత్రి వేళల్లో ప్రయాణీకులు లేక పోవడంతో ఎక్కడో ఒకచోట నిలిపి వుంచాల్సి వుంటుంది.ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలోని పార్కులు, మైదానాలు, పిల్లలు ఆడుకునే చిన్నపాటి ఆటస్థలాలు కూడా వాహనాలతో నిండిపోతున్నాయి. ఈ సమస్యనుంచి బయటపడేందుకుపెయిడ్ పార్కింగ్ కేంద్రాలు విరివిగా ఏర్పాటుకావాల్సిన అవసరం వుంది. భారత్‌లో ఇవి కొన్నిచోట్ల తప్పించిహైదరాబాద్ సహాఅనేక నగరాలలో ఎక్కడా లేవనిచెప్పాలి. నగరంలోని వ్యాపార,వాణిజ్యకేంద్రాలతోపాటు బహుళఅంతస్తుల భవనాలు,విద్యాసంస్థలు ఇప్పటికీపార్కింగ్ కేంద్రాల విషయమై దృష్టిసారించకపోవడంతో ఇక్కడికి వచ్చేవాహనాలన్నీ రహదారులపైనిలిచిపోవడంతో ఆయా ప్రాంతాలలో నిత్యం ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు. ఇక ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలోని మున్సిపాలిటీలు, ఇతర సర్కారీ విభాగాలుఉచిత పార్కింగ్‌లేదా పెయిడ్ పార్కింగ్‌ల కోసం ఖాళీగావున్న ప్రభుత్వ స్థలాలు, లేదా ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంపరిపాటిగామారింది.దీనివల్ల పాదచారులకు ఫుట్‌పాత్‌లు లేకుండా పోతుండగా వున్న రోడ్లు కుంచించుకుపోతూ వాహనాల రాకపోకలకు తీవ్రఅంతరాయం కలుగుతోంది.మరోవైపు వాహనాలపార్కింగ్ కోసం మల్టీలెవల్ సిస్టం ఏర్పాటు చేస్తామని గతంలో బల్దియాఅధికారులు పలుమార్లు చెప్పినా ఇవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. రాబోయే రోజుల్లోకొత్తగా రానున్న లక్షలాది వాహనాలను దృష్టిలోవుంచుకుని ఈతరహా కేంద్రాలపై పాలకులు ఇప్పటి నుంచే దృష్టి సారించాలి.

# హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ కష్టాలు తీరెదెన్నడు?

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ కష్టాలు నానాటికి పెరుగుతున్నాయి. హైదరాబాద్ మహానగరంఅంతర్జాతీయ నగరంగా రూపాంతరం చెందినవేళ అందుకు అ నుగుణంగా రోడ్ల విస్తీర్ణం, మౌలికవసతులు లేకపోవడం, ట్రాఫిక్ వ్యవస్థ బలహీనంగా వుండడం వెరసి జంటనగరాలు, శివార్లలో వాహనదారులు నిత్యం ఏదోఒక చోట నరకం అనుభవిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనల అమలుకు సర్కారు శ్రద్ధ చూపుతుండడం సరైనదే అయినా పెరిగిన వాహనాలకు అనుగుణంగా రహదారుల విస్తరణ లేకపోవడం, వున్న రోడ్లలో అనేకచోట్ల అధ్వానంగా వుండడం, సిగ్నల్స్‌ను ఆధునీకరించకపోవడం, పార్కింగ్ వ్యవస్థను చక్కదిద్దకపోవడం,రోడ్డు ఇంజనీరింగ్‌ను పటిష్టపరచకపోవడం వంటి అంశాలు వాహనదారుల పాలిట శాపంగా మారాయి. ఇదే సమయంలో సర్కారీ విభాగాలు రోడ్లపై ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తుండడం, ఎక్కడపడితే అక్కడ నిర్మాణ సామాగ్రి పడవేస్తుండడంతో వాహనదారుల కష్టాలు అన్నీఇన్నీ కావు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాహనాల సంఖ్య కోటి దాటగా ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వాహనాలను కలుపుకుంటే వీటి సంఖ్యమరో 30లక్షల వరకు వుంటుంది. వాహనాల విస్ఫోటనానికి సరిపడే విధంగా ఆయా ప్రాంతాలలో పార్కింగ్ వ్యవస్థలేకపోవడంతో ప్రధాన రహదారులతో పాటు చిన్నా చితక రోడ్లపైనా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అనేక అంశాలలో హైదరాబాద్ దేశంలోనే మొదటి స్థానంలో వున్నప్పటికీ ట్రాఫిక్ అంశం వచ్చే సరికి పరిస్థితి దీనికి భిన్నంగా వుందని చెప్పాలి.ఓవైపు హైదరాబాద్ నగరంలో వాహనాల రద్దీ రోజురోజుకు ఎక్కువవుతుండగా రోడ్ల స్థితిగతులు దారుణంగా వున్నా ఈవిషయాన్ని రవాణా, పోలీసు విభాగాలతో పాటు ఏ సర్కారీ విభాగం కూడా పట్టించుకున్న పాపానపోలేదని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు చెబుతున్నాయి. జంట నగరాలలోని ఐదు అత్యంత రద్దీ మార్గాలుగా గుర్తింపు పొందిన చార్మినార్ నుంచి అఫ్జల్‌గంజ్, కోఠి, ఆర్టీసీక్రాస్ రోడ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లేమార్గం, చార్మినార్ నుంచి అఫ్జల్‌గంజ్, మోజంజాహీ మార్కెట్, ఖైరతాబాద్,సనత్‌నగర్ వైపు గల మార్గం, ఎల్‌బినగర్ నుంచి దిల్‌సుక్‌నగర్, కోఠి మీదుగా సికింద్రాబాద్ వెళ్లే మార్గం, సికింద్రాబాద్ నుంచి బోయిన్‌పల్లి మీదుగా బాలానగర్ వెళ్లే మార్గం, సికింద్రాబాద్ నుంచి బేగంపేట్, పంజాగుట్ట మీదుగా జూబ్లీహిల్స్ వెళ్లే మార్గంలో రహదారుల దుస్థితి గురించి ఎంత చెప్పినా తక్కువేనని అనాలి. మెట్రో రైలు ప్రాజెక్టు పుణ్యమాని ఈ ప్రాంతాలలోని రహదారులపై ట్రాఫిక్ రద్దీ కొద్దిమేర తగ్గినా కొత్త వాహనాల సంఖ్య పెరిగిపోతుండడం వల్ల సమస్య మళ్లీ మొదటికి రాసాగింది.



ఇక జంటనగరాలతో పాటు శివార్లలోని రెండు కమిషనరేట్ల పరిధుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆధునీకరించకపోవడంతో వాహనదారులకు నిత్యం నరకం తప్పడం లేదు. కొన్నిసార్లు సెకన్‌లో పదవవంతు తేడాతో జరిమానాలకు గురవుతున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఈ క్రమంలోనే చాలామంది జరిమానాలకు లోనవుతున్నారు.కొన్నిసార్లు ఒక వాహనానికి బదులు మరో వాహనం జరిమానాకు గురైన ఉదంతం కూడా వెలుగుచూడడం గమనార్హం. ఇదే సమయంలో చాలా సిగ్నళ్ల వద్ద కుడి,ఎడవ వైపుకు వెళ్లేందుకు ఐదు నుంచి పది సెకన్ల సమయం మాత్రమే వుండడం కూడా వాహనదారులకు సంకటంగా మారింది. ఈ సమస్య నుంచి బయట పడేందుకు అనేకచోట్ల సిగ్నళ్లను తొలగించి యు టర్న్‌లు ఏర్పాటుచేశారు. యు టర్న్‌ల ఏర్పాటు మంచిదే అయినా వీటిని సరైనవిధంగా అమలుచేసే వారు లేకపోవడంతో కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందానా మారింది. యుటర్న్‌ల వద్ద అనేకచోట్ల తోపుడు బళ్లు, చిరువ్యాపారులు తిష్ట వేయడం, ఆటోలు ఇష్టానుసారంగా నిలిచి వుండడంతో ఇక్కడ వాహనాలు మళ్లేందుకు చాలా కష్టంగా మారుతోంది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సులు, భారీ వాహనాలు రోడ్లఆక్రమణ కారణంగా మళ్లలేక పోతున్నాయి. దీనివల్ల అనేక యుటర్న్‌ల వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్‌లు తప్పడం లేదు. దీనిపై పోలీసులతో పాటు బల్దియా అధికారులకు నిత్యంఫిర్యాదులు అందుతున్నా వాటిపై ఎవరూ దృష్టి సారించడం లేదు. ఇదే సమయంలో ఉదయం ఏడు గంటల సమయంలో రాత్రి 11 గంటలు దాటిన తరువాత ట్రాఫిక్ రద్దీ తక్కువగా వున్నవేళ అనేకచోట్ల వాహనదారులకు సిగ్నళ్ల ఇబ్బందులు కలిగిస్తున్నాయి.ఈ సమయంలో ఎక్కడపడితే అక్కడ ఎరుపు సిగ్నళ్లు కనిపిస్తుండడం గమనార్హం. ఈ ఎరుపు సిగ్నళ్లు చాలాచోట్ల రైల్వే సిగ్నళ్లను తలపిస్తూ చాలాసేపు అలాగే వుంటుండడంతో వాహనదారులు కంగారుపడుతున్నారు. ఇక వీటన్నింటికి భిన్నంగా పోలీసు శాఖ 13 ఏళ్లుగా నిర్వహిస్తోన్న డ్రంకన్ అండ్ డ్రైవ్ దాడులు నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఓఆర్ఆర్‌తోపాటు జాతీయ రహదారులపై నాంకే వాస్తేగాకూడా కానరావడం లేదు. మద్యంసేవించి వాహనాలను నడిపే వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చనే ఉద్దేశంతో సర్కారు చేపట్టిన ఈ ఆపరేషన్ మంచిదే అయినా ఇది అన్నిచోట్ల సక్రమంగా అమలై మందుబాబుల్లో మార్పు వచ్చేలా వుంటే బాగుండేది.కానీ డ్రంకన్ అండ్‌డ్రైవ్ కొన్ని ప్రాంతాలలోనేసాగుతుండడం గమనార్హం. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే జాతీయ రహదారులు, ఇతర రహదారులు, అవుటర్ రింగు రోడ్డుపై డ్రంకన్‌అండ్ డ్రైవ్ అంతంత మాత్రంగా కూడా జరగడం లేదని చెప్పాలి. జాతీయ రహదారులపై వున్న దాబాలలో మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నా పోలీసు, రవాణా శాఖ అధికారులు మామూళ్లు తీసుకుని వాటిని ప్రోత్సహిస్తుండడంతో మద్యంమత్తులో డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలకు కారకులవుతూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారు. జాతీయ రహదారులతో పాటు అన్ని రహదారులపై వున్న మద్యం దుకాణాలలో కొన్నింటిని మూసివేసిన సర్కారు దాబాలలో మద్యం విక్రయాలను మాత్రం అరికట్టలేకపోవడం చెప్పుకోదగ్గ అంశం. ఇక ఇదే సమయంలో రోడ్డు ప్రమాదాల నివారణలో కీలకంగా వున్న అంశం రోడ్ ఇంజినీరింగ్ అభివృద్ధి చేయడం. ఇందులో భాగంగా రహదారులపై ఎక్కడైనా గోతులు వుంటే వెంటనే సరిచేయడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే వాటిపై పెయింటింగ్‌లు వేయాల్సిన అవసరం వుందని నిపుణులు చెబుతున్నారు. రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ల వద్ద పెయింటింగ్‌లు లేక పోవడం వల్ల అనేకమార్లు వాహనదారులు ప్రమాదాలకు లోనవుతున్నారని, కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తున్న ఘటనలను వారు ఉదహరించసాగారు. దీంతోపాటు మలుపులవద్ద, ప్రమాదకర మలుపుల వద్ద కచ్చితంగా హెచ్చరికల బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని,ఇవి రాత్రివేళల్లో కూడా కనిపించేవిధంగా రేడియం పెయింటింగ్‌లు వేయించాలని వారుచెబుతున్నారు. మలుపుల వద్ద జరిగే ప్రమాదాల వల్ల అనేకసార్లు గంటల తరబడి ట్రాఫిక్‌జామ్‌లు అవుతున్నాయని వారంటున్నారు. ఇకసరుకు రవాణా వాహనాలలో ప్రజలనుతరలించడం గ్రేటర్ పరిధిలోనూ కొనసాగుతుండడం చెప్పుకోదగ్గ అంశం.మారుమూల ప్రాంతాలలో అంటే ఇది పెద్దవిషయం ఏమీకాకున్నా రవాణా వ్యవస్థ అందుబాటులో వున్న హైదరాబాద్ నగరంలో కూడా ఈ తరహా పద్ధతి కొనసాగడం వల్ల ఓవైపు ట్రాఫిక్ కష్టాలు పెరుగుతుండగా మరోవైపు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి వాస్తవానికి సరుకు రవాణా వాహ నాలలో ప్రయాణీకుల తరలింపుపై చాలాకాలం నుంచే నిషేధం వున్నా ఇది ఎక్కడా అమలవడం లేదన్నది బహిరంగ రహస్యమే. ఈ నిషేధం గ్రేటర్ పరిధిలో ఖచ్చితంగా అమలు చేయాలని సర్కారు గతంలోనే ఆదేశించినా క్షేత్రస్థాయిలో ఇది ఎక్కడా కానరావడం లేదు. వాస్తవానికి సరుకు రవాణా వాహనాల్లో ప్రజలను తరలిస్తే ఆ వాహనాన్ని జప్తు చేసి, వాహనదారుడిని శిక్షించాలని సుప్రీం కోర్టు ఏనాడో చెప్పింది. రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో, మృతుల సంఖ్య ఎక్కువగా వుండడంలో ఇదీ ఒక కారణం అవడంతో సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. రాజకీయ అవసరాలతో ముడిపడి వున్న ఈ అంశాన్ని రవాణా, పోలీసు అధికారులు చూసీ చూడనట్లుగా వదిలేస్తుండడం గమనార్హం. ●

---

అసోం

# చెరగని మరకలు!

**ఎ.వి.వి ప్రసాద్**

మన చుట్టూ ఉన్న సమాజం ఒకవంక విజ్ఞానపు వెల్లువలో మునిగి తేలుతుంటే మరోవంక సమాజంలోని మరో పార్శ్వం మూఢాచారాలు, దురాచారాల ఊబిలో కూరుకుపోతోంది. దీనికి ఉదాహరణలుగా ఎన్నెన్నో సంఘటనలు కనిపిస్తాయి. మన చుట్టూనే ఎన్నో జరుగుతూంటాయి. సభ్య సమాజంలోనే అన్ని కనిపిస్తుంటే, నాగరికత అంతగా తెలియని గిరిజనఏజెన్సీలో ఇంకెన్ని కనిపిస్తాయో! అసోంలో ఇటీవల వెలుగుచూస్తున్న ఘటనలు అటువంటివే. గువాహతి ఎంతో గొప్పగా కనిపించవచ్చు.కానీ దక్షిణ అసోంలోని బారక్ వ్యాలీ జిల్లాలవైపు ఒకసారి చూస్తే అక్కడ ఎంతో అమానవీయ,దారుణ,దుర్భర దృశ్యాలు కనిపించి ఒళ్లు గగుర్పొడుస్తాయి. గతవారం వెలుగులోకి వచ్చిన బాల్యవివాహాల ఘటనలు అటువంటివే. అవి గతవారం వెలుగులోకి వచ్చాయంటే అక్కడ అనేకానేక సంవత్సరాలుగా అవి కొనసాగుతున్నాయనే అర్థం.కొన్ని గిరిజన ప్రాంతాలపై పోలీసులు దాడులు చేసిన సమయంలో బాల్యవివాహాలు చేయిస్తున్నకొన్ని వేలమంది కనిపించారట. పదేళ్ల బాలికలు, పన్నెండేళ్ల బాలికలతో వారు చేయిస్తున్న పెళ్లిళ్లు చూస్తుంటే ఎవరైనా అవాక్కవ్వాల్సిందే.అన్నీ బలవంతపు పెళ్లిళ్లే. వారి కారణాలు వారికి ఉండవచ్చు. కానీ బాల్యవివాహాలను ప్రోత్సహించడం, జరిపించడం చాలా పెద్ద నేరం. వారిలో కొందరికి ఆ విషయం తెలిసినా ఆ పెళ్లిళ్లు అలా జరిపించేస్తూ ఉంటారు. 18 యేళ్లలోపు బాలికలతో పెళ్లి జరిపిస్తే అది శిక్షార్హమైన నేరం. పెళ్లి చేసుకున్న వ్యక్తి,చేయించిన వ్యక్తిఇద్దరికీశిక్షపడుతుంది. కానీ ఆ శిక్షలకు గురికాకుండా తప్పించుకొంటూ బాల్యవివాహాలు జరిపించేస్తూనే ఉన్నారు. అసోంలో ఈ దురాచారాన్ని ఇకనైనా రూపుమాపాలనే ఉద్దేశంలో ప్రభుత్వం అనేక లోతట్టు ప్రాంతాలలో దాడులు జరిపించగా కొన్ని వందల పెళ్లిళ్ల వెలుగులోకి వచ్చాయట. పోలీసుల లెక్కల ప్రకారమే చూసినా, నెలలో వంద పెళ్లిళ్లు అలా జరుగుతున్నట్లు తెలుస్తోంది.అంటే ఈ దురాచారం మారుమూల ప్రాంతాల్లో ఎంత ఎక్కువగా ఉన్నదో అర్థమవుతుంది. అసోంలో పెరిగిపోతున్న బాల్యవివాహాలను అరికట్టాలనే లక్ష్యంతో చాలామంది విద్యావేత్తలు గతంలో చాలా సూచనలే చేశారు. కొన్ని దారుణఘటనలు వెలుగు చూడడంతో ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీలోకూడా చాలాసార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జనవరి మూడోవారంలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున విరుచుకుపడడంతో ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తక్షణమే బాల్యవివాహాలు ఎక్కడ జరిగినా కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ కారణంగానే పోలీసులు దాడులు జరపడం ఆరంభించి గతవారం 100 పెళ్లిళ్లను నిలిపివేయించడమేగాక 2278 మందిని అరెస్టు చేశారు. దాదాపు 4000మందిపై కేసులు నమోదు చేశారు. ప్రతిపక్షాలు గొడవ చేయడంతోఈ చర్య తీసుకొన్నారుగాని దానికిముందు ఎన్నెన్నో బాల్యవివాహాలు జరిగాయి.



బాల్యవివాహాలు

ఓ తొమ్మిదేళ్ల బాలిక ప్రసవ సమయంలో మరణించినట్లు వెలుగులోకి రావడంతో ప్రతిపక్షాలు ఈ అంశంపై అసెంబ్లీలో ప్రస్తావించాయి. కానీ ఆ ఘటనకు ముందు,తర్వాత కూడా అటువంటి ఉదంతాలు అనేకం జరిగాయి, జరుగుతూనే ఉన్నాయి. మరి వాటికి సమాధానం చెప్పేదెవరు? కేంద్రం చేసిన చట్టాలుఉన్నా, పోక్సో చట్టం వంటివి కఠినంగానే అమలవుతున్నా ఇటువంటి ఘటనలు కూడా జరిగిపోతూనే ఉన్నాయి. బారక్ వ్యాలీ జిల్లాలలో పోలీసులు వారం రోజులుగా దాడులు నిర్వహిస్తూ బాల్యవివాహాలు నిర్వహిస్తున్నవారిని అదుపులోకి తీసుకుంటూనే ఉన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం చూసినా ఇటీవలికాలంలో లక్షపైగా బాల్యవివాహాలుజరిగాయనీ, 'బాల తల్లుల' సంఖ్య పెరిగిపోతున్నదనీ తెలుస్తోంది. ఇలా బాల్యవివాహాలు పెరుగుతూవెళ్లే సమాజంపై అది ఎంతో దుష్ప్రభావం చూపుతుంది. బాలతల్లులు, బాల వితంతువులు ఎక్కువై అనేక విషమ పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుంది. అందుకే 18 యేళ్లలోపు బాలికలకుగాని, 21 యేళ్లలోపు యువకులకుగాని పెళ్లిళ్లు జరపరాదని చట్టం చేశారు.కానీ అసోం వంటి రాష్ట్రాలలో ఈ బాల్యవివాహదురాచారం మాత్రం వికటాట్టహాసం చేస్తూనే ఉంది. ఇంకో విచిత్రమైన విషయం ఏమంటే బాల్యవివాహం జరిగిన బాలికలు కొంతమంది ఈ పెళ్లిళ్లు తమకు ఇష్టమేనని చెప్పడం. పోలీసులు ప్రశ్నిస్తే వారు అలా జవాబిస్తున్నారట. ఆ పిల్లల వయసు చూస్తే తొమ్మిది, పదేళ్లలోపుమాత్రమే. ఆ వయసు పిల్లలు అలా చెబుతున్నారంటే వారు ఏవో ప్రలోభాలకు గురవుతున్నారనే అనుకోవాలి. 'అన్నం తినకపోతే బూచాడొస్తాడ'ని పిల్లలనుతల్లులు బెదరిస్తూంటారు.ఈ బాల్యవివాహాల వెనుక కూడా అటువంటి బెదరింపులే పనిచేస్తున్నాయనుకోవాలి.పెళ్లి చేసుకొనకపోతే దేవుడికి కోపం వస్తుందనో, లేకపోతే పాపం వస్తుందనో ఇంట్లోని పెద్దలు నూరిపోస్తుంటే ఆ పిల్లలపై అవి చాలాప్రభావం చూపుతాయి.అందుకే ఆ పెళ్లిళ్లు తమకు ఇష్టమే అని వారు అంటూంటారు. రుణబాధలవల్ల కూడా అటువంటి పెళ్లిళ్లుచేసే వారుంటారు.బాల్యవివాహాల నిషేధ చట్టం(2006) కఠినంగా ప్రయోగించడమే అందుకు సరైన నివారణోపాయం. ఏదోసంవత్సరానికోసారి ఇలాంటి దాడులు జరపడమే కాక, ఆయా గ్రామీణుల మనో ప్రవృత్తిలో మార్పు తేవడానికి ప్రభుత్వం నిజమైన కృషిచేయాలి. అప్పుడే బాల్యవివాహాలను నిరోధించడం సాధ్యమవుతుంది. లేకుంటే ఒకచోట అరెస్టులు చేస్తుంటే మరోచోట నిరాఘాటంగా జరిగిపోతుంటాయి. బాల్యంపై పడుతున్న ఈ మరకలను తుడవాలంటే ప్రభుత్వాలలోను, రాజకీయ నేతల్లోను చిత్తశుద్ధి చాలా అవసరం. పత్రికల్లో ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు నిజంగా మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయవలసి ఉంటుంది. అప్పుడే మరకలు చెరుగుతాయి. ●

---

ఉత్తరకొరియా

# వారసురాలికి తర్ఫీదునిస్తున్న కిమ్‌జాంగ్ ఉన్!

**గన్ని మోహన్**

కిమ్‌జాంగ్ ఉన్. ఉత్తరకొరియా నియంతగా ప్రపంచదేశాల్లో పేరు సంపాదించుకున్న ఈనేత పేరు ఎవ్వరికీ తెలియంది కాదు. తన వింత వింత పోకడలతో ప్రపంచదేశాలను తరచూ ఆకర్షిస్తున్న ఈ పిన్నవయసు నియంత ఇపుడు తన వారసత్వ పగ్గాలను అప్పగించే పనిలో పడినట్లు పొరుగుననే నిరంతరం నిఘానేత్రం సారిస్తున్న దక్షిణ కొరియా చెపుతోంది. కిమ్ ఎంతో ప్రేమగాను, ముద్దుగాచూసుకునే కిమ్ జుయే ఇటీవలికాలంలో ఉత్తరకొరియాలో సైనిక కవాతులు, అణుపరీక్షల వేదికల్లో కనిపిస్తోంది. గడచిన మూడునెలల్లో ఐదోసారి ఆమె సైనిక వలయంలోకి తన తండ్రితోపాటే నడుచుకుంటూ వచ్చింది. అణు క్షిపణిల తయారీలో ప్రపంచ దేశాలు హెచ్చరిస్తున్నా పెడచెవిన పెడుతున్న కిమ్‌జాంగ్ ఉన్న అగ్రరాజ్యాల నుంచి లెక్కకు మించిన ఆంక్షలు ఎదుర్కొంటున్నా తనదైన మొండిధైర్యంతో ఉత్తర కొరియాను పాలిస్తున్నాడు. ఇపుడు కిమ్ జాంగ్ ఉన్‌నుంచి ఐదోతరం వారసురాలిగా కిమ్‌జుయేను ప్రకటిస్తారన్న అంచనాలు ఇరుగుపొరుగుదేశాల్లో జోరందుకున్నాయి. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగిస్తున్న సమయంలో తన తండ్రితోకలిసి కిమ్‌జుయే ఈ ప్రయోగాలను ఊహించింది. వాస్తవానికి కిమ్ తన కుటుంబాన్ని బాహ్య ప్రపంచం దృష్టికి తీసుకువచ్చేందుకు ఎంతమాత్రం ఇష్టపడరు. అటువంటిది అతి స్వల్ప వ్యవధిలోనే తన గారాలపట్టి కిమ్‌జుయేను రక్షణరంగ సైనిక కవాతుకు తీసుకువచ్చారంటే పిన్నవయసులోనే ఉన్న ఆమెను తన వారసురాలిగా ప్రకటిస్తారన్న విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. క్షిపణుల పెరేడ్‌కుముందు ఉత్తరకొరియా ఉన్నతస్థాయి సైనిక అధికారులకోసం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి కూడా కిమ్‌జాంగ్ ఉన్ కుమార్తె హాజరయింది. ఈసందర్భంగా విడుదలయిన అన్ని ఫోటోల్లోను కిమ్‌జుయే కేంద్ర బిందువుగా కనిపించింది. ఆమె తన తండ్రికి తల్లికి మధ్య కూర్చొని ఉంటే చుట్టూ సైనిక అధికారులున్నారు. ఉత్తరకొరియా ప్రభుత్వ మీడియా ఎన్‌కెఎం తన విశ్లేషణల్లో కిమ్ జోంగ్ ఉన్ ప్రియమైన పుత్రిక అని వర్ణించింది. తాజాగా మిలిటరీ విందునాటికి మళ్లీ ఆమెను గౌరవనీయ పుత్రిక అని సంబోధనలు జోడించింది. ఈ సంబోధన ఉత్తరకొరియాలో అత్యంత ఉన్నతస్థాయిలో గౌరవింపబడేవారికి మాత్రమే పరిమితంచేస్తారు. అటువంటిది పదేళ్లున్న కిమ్‌జోంగ్ ప్రియపుత్రికను సంబోధించారంటే భవిష్యత్తులో ఉత్తరకొరియా వారసులు ఆమేనన్న ప్రచారం ఇపుడు దేశంలోనేకాదు పొరుగుననే ఉన్న దక్షిణకొరియాలోకూడా ఊపందుకుంది. గతంలో కూడా కిమ్‌జోంగ్ ఉన్ ఉత్తరకొరియా భవిష్యత్తునేత అవుతారన్న సమాచారం పూర్తిగా ఖరారయిన తర్వాతనే ఆయన్ను గౌరవనీయ కామ్రేడ్ అని సంబోధించారు. దేశం ఆవిర్భవించినప్పటినుంచి ఈ దేశాన్ని కిమ్ కుటుంబం మూడు తరాలుగా పాలిస్తోంది. అయితే వారసత్వ పగ్గాలపైనే ఇపుడు చర్చలు జోరందుకున్నాయి. ప్రస్తుత నియంత అధ్యక్షుడి వయసు కేవలం 39 ఏళ్లే. ఈ వయసులో ఇంకా పదవిలో కొనసాగే అవకాశాలున్నాయి. పైగా ఆయన ప్రియకుమార్తె వయసు ఇపుడు పదేళ్లే. ఇప్పటికిప్పుడు కిమ్‌జుయేను వారసురాలిగా హఠాత్తుగాప్రకటించే అవసరం కిమ్‌జోంగ్‌కు ఎందుకువస్తుందన్న ప్రశ్నలు కూడా ఉన్నాయి. అయితే కిమ్‌కు ఎనిమిదేళ్ల వయసు ఉన్నపుడే ఆయన తన వారసుడని తండ్రికిమ్‌జోంగ్2 వెల్లడించారని వినికిడి. అయితే కేవలం సైనికులకు ప్రైవేటుగా మాత్రమే చెప్పాడని అంచనా. తండ్రి చనిపోవడానికి ఒక ఏడాదిముందు మాత్రమే కిమ్ జోంగ్ ఉన్ పగ్గాలు చేపడతారని బహిరంగపరిచాడు. పైగా ఆనాడు కిమ్‌జోంగ్ పదవి చేపట్టిన తర్వాత అనేక ఒడిదొడుకులు, సవాళ్లను ఎదుర్కొన్నాడు. అధికారం బలోపేతంకోసం అత్యంత కర్కశంగాను, నిర్దాక్షిణ్యంగాను వ్యవహరించాల్సి వచ్చింది. అందువల్లనే ఆయన ఇపుడు తన మానసపుత్రికకు ప్రభుత్వ పాలన తీరు వ్యవహారాలను ఇప్పటినుంచే అవగాహన కల్పించేందుకు తనవెంట తీసుకువస్తున్నారన్న వాదన కూడా ఉంది. ఆమె అధికారం చేపట్టేనాటికి ఆమె స్థాయిని దేశంలో సుస్థిరం చేయాలన్న లక్ష్యంతోనే కిమ్‌జాంగ్ ప్రతి అధికారిక కార్యక్రమానికి తనకుమార్తె కిమ్‌జోయేను వెంటబెట్టుకుని వస్తున్నట్లు రాజకీయ ఉద్దండులు చేస్తున్న విశ్లేషణల్లో కొన్ని వాస్తవలుకూడా లేకపోలేదు. ఇటీవలికాలంలో కిమ్ ఆరోగ్యం సహకరించలేదని, ఆయనకు శస్త్ర చికిత్సలు జరిగాయని ప్రచారం జరిగింది. కొన్ని నెలలపాటు బాహ్యప్రపంచానికి దూరంగానే కిమ్ గడిపారు. చివరకు ఒక సైనిక కార్యక్రమంలో పాల్గొని కిమ్ జాంగ్ తను బతికే ఉన్నానని, మరింత శక్తివంతునిగా ఉన్నట్లు బాహ్యప్రపంచానికి చాటిచెప్పారు. దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో 75వ మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సైనిక కవాతు నిర్వహించారు. పేరేడ్‌కు ముందు అత్యున్నతస్థాయి సైనిక అధికారుల సమావేశానికి కిమ్ తన కుమార్తె కిమ్‌జుయేను కూడా తీసుకువచ్చారు. దీనితో కిమ్‌జాంగ్‌తోపాటు కిమ్‌జుయేకు కూడా ఉత్తరకొరియా సైన్యం ఎర్రతివాచీ స్వాగతం పలికింది. వాస్తవానికి ఇదేమీ మొదటిసారి కాదు గత ఏడాది నవంబరులో నిర్వహించిన క్షిపణి ప్రయోగంలో కిమ్‌జుయే కూడా తన తండ్రితో కలిసి అన్నింటినీ సందర్శించారు. క్షిపణి ప్రయోగాలను వీక్షించారు. ఆనాడే అందరి ఫోటోలు వైరల్ అయ్యాయి. కిమ్ జోంగ్ ఉన్‌కు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు. వీరిలో రెండో కుమార్తె కిమ్‌జుయే అంటేనే కిమ్ జాంగ్‌కు ఎక్కువ ప్రేమ అని చెపుతారు. క్షిపణుల అభివృద్ధితో అగ్రరాజ్యాలకు కూడా కంటిమీద కునుకులేకుండా చేస్తున్న ఈ పిన్నవయసు కిమ్‌జాంగ్ ఇపుడు తన వారసురాలిగా రెండో కుమార్తెను ప్రకటించేందుకే ఇలా తన వెంట అధికారిక కార్యక్రమాలకు తీసుకువస్తున్నాని అంచనా. ●



కిమ్‌జుయే

---

# మహిళా రిజర్వేషన్లపై నిర్లక్ష్యమెందుకు?

**మన్నారం నాగరాజు**

ఏదేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు ఆకాశంలో అవనిలో సగమని కీర్తించబడే అతివలు ఇంకా అధికారానికి దూరంగా ఉండటం శోచనీయం. భారతదేశం సర్వసత్తాక సార్వభౌమ దేశంగా ఆవిర్భవించి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆజాద్ కా అమృత్ ఉత్సవ్ ఉత్సవాలు జరుపుకొంటున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సబ్కాసాత్, సబ్కావికాస్ అంటున్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లపై ఇంత నిర్లక్ష్యం ఏంటో అర్థం కావడం లేదు.ఇక స్వాతంత్ర్యం వచ్చి భారత చరిత్రలో 75 సంవత్సరాలు తక్కువేమి కాదు. 75 ఏళ్లల్లో మనం ఏమి సాధించాం అన్నది సమీక్షించుకొంటే మిగిలేది నిరాశ. ఇక ఆడా,మగ సమానమే. కానీ మగవాళ్లు కాస్త ఎక్కువ సమానం అని చెప్పాల్సిందే. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇది పాత సామెతనే. ప్రస్తుత పరిస్థితులు కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఏటికేడాది జెండర్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో మనదేశం ర్యాంకు తగ్గిపోతోంది. ఇంటాబయటా నిర్ణయాధికారాలలో మహిళల స్థానం మారకుండా సమాజాభివృద్ధి జరగదని చరిత్ర చెబుతోంది. అణచివేత నుంచి విముక్తి, స్వతంత్ర వ్యక్తిత్వం ఈ దేశంలో మహిళలకు ప్రధానమైనవి. ప్రపంచ లింగ సమానత్వ సూచీ 2022లో భారతదేశం 146 దేశాలకుగాను 135వస్థానంలో ఉంది. అత్యధిక లింగ వివక్షత కలిగిన దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని ప్రపంచ ఆర్థిక నివేదిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ దశలో మహిళలకు కావలసినది కంటితుడుపు చర్యలు కాదు. రాజకీయరంగంతోసహా అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. ఈ నేపథ్యంలో మహిళా అభివృద్ధి, సమానత్వం అనేవి ఉత్త మాటలుగానే మిగులుతున్నాయి.కట్టుబాట్లు, సంప్రదాయాల పేరిట నేటి మహిళలు ఇంకా పురుషాధిక్య సంకెళ్లకే పరిమితమైపోతున్నారు. అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నా, మహిళా సమానత్వం సాకారమయ్యేదెప్పుడు? వారికి పూర్తి స్వేచ్ఛ లభించేదెప్పుడు? మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్నా నేటికీ మహిళలకు మాత్రం స్వేచ్ఛ లభించలేదు.ఇప్పటికీ వారిని వంటింటి కుందేలుగా, పిల్లల్నికనే యంత్రాలుగానే మగవాళ్లు చూస్తున్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని గొప్పలు చెప్పుకొనే మనదేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా తెరమరుగున పడింది. సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో 1/3వంతు రిజర్వేషన్లు కల్పించాలని మహిళా సంఘాలు సుదీర్ఘ కాలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయి. 1996 సంవత్సరంలో లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రభస జరిగింది. ఆర్జేడి,ఎస్పిలకు సంబంధించి లాలూప్రసాద్ యాదవ్, ములాయం, శరద్‌యాదవ్‌లు బిల్లు కాగితాలు చించివేశారు.సభ సజావుగా జరగకుండా గందరగోళం సృష్టించారు.మహిళా రిజర్వేషన్ వలనకుటుంబ జీవనం, సామాజిక సంబంధాలు దెబ్బతింటాయని బిజెపి అభ్యంతరం ప్రకటించింది.వామపక్షాలు మినహా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీలకు ఏకాభిప్రాయం లేదని బిల్లుసెలక్ట్ కమిటీకి పంపబడింది. గీతాముఖర్జీ నాయకత్వాన ఏర్పడిన పార్లమెంటరీ సెలక్ట్ కమిటీ ఏకగ్రీవంగా యధాతథంగా బిల్లును ఆమోదించమని తెలిపింది. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడున్నరేళ్లలో మహిళా బిల్లు ప్రస్తావనే లేదు.మహిళా బిల్లు గురించి మోడీ ఇప్పటివరకు ఒక్కమాట కూడా మాట్లాలేదు.గత లోక్‌సభ ఎన్నికలవేళ మహిళ ఓటర్లపై హామీల వర్షం కురుస్తోంది. మహిళకలను తమవైపు తిప్పుకునేందుకు అన్నిపార్టీలు పోటీపడుతున్నాయి. గత కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సైతం మహిళా ఓటర్లను ఆకట్టుకునేం దుకు కీలకహామీలు ప్రకటించారు. వచ్చేఎన్నికలలో తాము అధి కారంలోకి వస్తే పార్లమెంట్, అసెంబ్లీల్లో స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాహుల్‌గాంధీ స్పష్టంచేశారు. అంతేకాదు కేంద్ర ప్రభుత్వఉద్యోగాల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్‌తోపాటు తృణమూల్ కాంగ్రెస్, తృణమూల్ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాలో 41 శాతం మంది మహిళలకు టికెట్లు కట్టబెట్టారు మమతాబెనర్జీ. అటు ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ సైతం 33 శాతం లోక్‌సభ సీట్లను మహిళలకే కేటాయించారు.నిజానికిమహిళలకు పెద్దపీట వేసింది మేమే అని ఒకరు. కాదు కాదు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం, తామే అంటూ ఇంకొందరు. వాళ్లు వీళ్లు అని తేడా లేదు. అన్ని పార్టీలూ మహిళా జపం చేశాయి. కానీ టికెట్ల విషయానికి వచ్చేసరికి పెద్ద మనసు చాటుకోలేకపోయాయి. ఇంతకీ మహిళలకు ఏ పార్టీ ఎన్ని సీట్లిచ్చింది. ఎన్నికల వేళ పార్టీలు చేసే ఫీట్లు చాలానే ఉంటాయి. సామాజిక వర్గాలు, కులమతాలు, ఏఅంశాన్ని కూడాపార్టీలు వదులుకోవు.అది చేస్తాం, ఇది ఇస్తాం అని తాయిలాలు ప్రకటించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఇక మహిళల కోసం కొత్త కొత్త స్కీమ్లు ప్రకటిస్తుంటాయి. ఎన్నికల సమయానికి వచ్చేసరికి ఆ సంగతే మరిచిపోయాయి. పాలక పార్టీల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళలకు ప్రాధాన్యం ఇస్తామనే మాటలే తప్ప చేతల్లో మాత్రం చూపించలేకపోతున్నాయి. లోక్‌సభలో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. చట్టసభల్లో ఓబిసిలకు రాజ్యాంగం ఎటువంటి రిజర్వేషన్లు కల్పించలేదు.ఈ అంశంపైన పార్లమెంటులో విడిగా చర్చను చేపట్టాలి. పార్లమెంటులో అలా చర్చ చేయకుండా మహిళాబిల్లు ప్రవేశపెట్టినప్పుడు మాత్రం రగడ చేస్తున్నారు.వాస్తవానికి అన్ని రాజకీయ పార్టీలు చట్టసభల్లో 1/3 వంతు మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో, ఎన్నికల ప్రచారంలో మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వాగ్దానాలు చేస్తున్నాయి. ఓట్ల కోసం, రాజకీయ సభలకోసం మహిళలను ఉపయోగించుకుంటున్నాయి. పార్టీలో పదవులు, ఎన్నికల్లో సీట్లు ఇవ్వటంలో మొండి చెయ్యి చూపుతున్నాయి. 75 సంవత్సరాలు గడిచినా రిజర్వేషన్ ఊసేఎత్తడం లేదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితే శాసనాలు రూపొందించడంలో ప్రభుత్వపాలనలో కీలకపాత్ర పోషించే వీలు కలుగుతుంది. రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళాబిల్లు గత 12 ఏళ్లుగా పార్లమెంట్ గోడ లకు వేలాడుతోంది. మనకన్నా వెనుకబడిన రువాండా, టాంజానియా, ఉగాండా, ట్యునీషియా, దక్షిణ సూడాన్ వంటి ఆఫ్రికా దేశాలే కాదు మన పొరుగున ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల చట్టసభలల్లో మన కన్నా మహిళల సంఖ్య మెరుగ్గాఉంది. దేశ జనాభాలో సగభాగం మహిళలు ఆ మేరకు రాజకీయ రంగంతోసహా అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. కానీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లునే గట్టెక్కించలేక మూలనపడేసిన ఘనత మన నాయకులది. మహిళలు సాధికారిత సాధించారని ఎవరెన్ని కబుర్లు చెప్పినా వాస్తవ పరిస్థితులు అపహాస్యం చేస్తున్నాయి. ఉన్నత పదవుల్లో ఉన్న రాష్ట్రపతి, ఒకరిద్దరు మంత్రులను చూపించి మహిళలందరూ సాధికారిత సాధించారని ప్రచారం చేస్తున్నారు. మహిళా సాధికారిక కనుచూపుమేరలో కనిపించడం లేదు.చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళల సంఖ్యపై కేంద్రప్రభుత్వం తాజాగా పార్లమెంట్లో ప్రవేశపెట్టిన గణాంకాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి.ఇటీవల జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 8.2శాతం మంది మహిళలు శాసన సభకు ఎన్నికయ్యారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకేఒక మహిళ గెలుపొందింది.దేశవ్యాప్తంగా అసెంబ్లీల్లో 8శాతం మాత్రమే మహిళలు 17వ లోక్‌సభలో మహిళల శాతం 14.94శాతం మాత్రమే. బిల్లు కనుక చట్టరూపం దాల్చితే లోక్‌సభలో మహిళా సభ్యులు 181కి పెరుగుతారు.ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 175స్థానాలకుగాను 15మంది మాత్రమే మహిళలున్నారు.1/3 వంతు రిజర్వేషన్‌బిల్లు ఆమోదంపొందితే 58 మంది మహిళలు ఎన్నికవుతారు. ఇక తెలంగాణలో మహిళల మొత్తం ఓటర్లలో మహిళాఓటర్లు 48 శాతం.శాసనసభలో వారి ప్రాతినిధ్యంమాత్రం కేవలం ఐదుశాతం. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14.44 శాతం, బెంగాల్‌లో 13శాతం, జార్కండ్‌లో 12 శాతం, రాజస్థాన్‌లో 12 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 11.66 శాతం, ఉత్తరాఖండ్‌లో 11.43 శాతం, ఢిల్లీలో 11.43 శాతం,పంజాబ్‌లో 11.11 శాతం మహిళా ఎమ్మె ల్యేలున్నారు. మిగిలిన అన్నిరాష్ట్రాల్లో మహిళా ఎమ్మెల్యేలు సంఖ్య 10శాతం లోపేఉంది. అసెంబ్లీలతో పోలిస్తే పార్లమెంటులో మహిళా ప్రాతినిధ్యం మెరుగ్గా ఉంది. లోక్‌సభలో మహిళా ఎంపిలు 14.94 శాతం ఉండగా, రాజ్యసభలో 14.05 శాతం ఉన్నారు. మహిళా బిల్లును ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఆమోదానికి పెట్టకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ కాలయాపన చేస్తున్న పార్టీలకు మహిళలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారు. ●



12-02Pg5:Layout 1 2/12/23 12:34 AM Page 1



# ప్రపంచదేశాల్లో 67.73 కోట్లకు పెరిగిన కేసులు
## 67.81 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 11:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతుండటం కలవరం కలిగిస్తోంది. ఉన్న కేసులకుతోడు కొత్తకేసులు నమోదు అవుతుండటంతో చిన్నదేశాల్లో కరోనా కట్టడి కార్యాచరణ మరింత వేగవంతం అయింది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 67.73 కోట్లమందికి కరోనా సోకి వారిలో 67.81 లక్షలమంది చనిపోయారు. మరో 41,276 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.99 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.53 కోట్లమందికి కరోనాసోకి 20.10లక్షల మంది చనిపోయారు. మరో 6441 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.98 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.04 లక్షలమంది చనిపోయారు. మరో 8295 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.90 కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 33.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.35 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.32 లక్షలమంది చనిపోయారు. మరో 15,705 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 14లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.48 లక్షలమంది చినపోయారు.

మరో 10,216 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,304 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,537 మందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,042 మందిపరిస్థితి విషమించింది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,219 మంది పరిస్థితి విషమించినట్లు తేలింది.



# బిజెపి వల్లనే త్రిపురలో డబుల్ఇంజిన్ అభివృద్ధి
## ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

**అంబస్సా(త్రిపుర), ఫిబ్రవరి 2:** ఈశాన్యరాష్ట్రాల్లో గత ప్రభుత్వాలపాలనలో నెలకొన్న అవినీతి ఆశ్రిత పక్షపాతంతో విసిగిపోయిన ప్రజలు 2018లో బిజెపికి పట్టం కట్టారని, అందువల్లనే డబుల్ ఇంజన్ అభివృద్ధి కనిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీపేర్కొన్నారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడీ తన మొట్టమొదటి ఎన్నికలర్యాలీని ధలాయి జిల్లాలోని అంబాసానుంచి ప్రారంభించారు. రాజధానికి 87 కిలోమీటర్ల తూర్పువైపున ఉన్న ఈ అంబస్సాలో మాట్లాడుతూ సిపిఎం కాంగ్రెస్ పాలనల్లో అధికార దుర్వినియోగంజరిగిందని, అవినీతి కార్యాచరణ పెరిగిపోయిందని, అణిచివేత, పేదలపట్ల వ్యతిరేకత, గిరిజన వ్యతిరేక వైఖరితోప్రజలు విసిగిపోయారన్నారు. అలాగే ఉగ్రవాద జిమ్మికులు, విభజన సిద్ధాంతాలే గతంలో త్రిపురరాష్ట్రాన్ని యధేచ్ఛగా పాలించాయన్నారు. ఈతరహాల పాలనలతో ప్రజలు విసిగిపోయారని, జీవితాల్లో అన్నివైపులనుంచి నష్టపోయిన ప్రజలు ఇక విసిగి వేసారి బిజెపికి పట్టంకట్టారని, ఇపుడు గడచిన ఐదేళ్లుగా డబుల్ ఇంజన్ అభివృద్ధి నడుస్తోందన్నారు. ఈపార్టీలు ఇపుడు అధికార దాహంతో ఒక్కటయ్యాయని, మరోసారి చీకటి అధ్యాయం తెచ్చేందుకు అదేపనిగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. త్రిపుర ప్రజలు కమలం గుర్తుకే ఓటు వేయాలని ఏనాడో నిర్ణయించుకున్నారని వారి ఆలోచనా దృక్పథం కూడా మారిపోయిందన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షావలే కాకుండాప్రధానమంత్రి టిప్రాను ప్రస్తావించలేదు. కొన్ని చిన్న పార్టీలు ఓట్లను చీల్చేందుకు తాపత్రయపడుతున్నాయని పరోక్షంగా విమర్శలుచేసారు. కాంగ్రెస్; వామపక్ష పార్టీలుచేసే జిమ్మిక్కులకు లొంగిపోవద్దని, ఈరెండుపార్టీలు కేరళ రాష్ట్రంలో ఒకరిపై ఒకరు పోరాటంచేసారని, ఇపుడు త్రిపురలో రెండూ కలిసి పని చేస్తున్నాయంటేనే ప్రజలు అర్థంచేసుకోవాలన్నారు. అంతర్జాతీయ గేట్‌వేగాను, హబ్‌గాను త్రిపురను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్నిరంగాల సర్వతోముఖాభివృద్ధికి త్రిపుర ప్రభుత్వంపనిచేస్తోందన్నారు. హైవేలు, ఇంటర్నెట్; రైల్వేలు, ఎయిర్‌వేలు వంటివాటితో రవాణా కనెక్టివిటీని పెంచా యన్నారు. త్రిశక్తి అభివృద్ధి కార్యాచరణతో ముందుక ఎపోతున్నదన్నారు. అంబాసా ర్యాలీలోమోడీ గిరిజన జనాభాకు చేపట్టిన సంక్షేమాలను ఏకరువుపెట్టారు. త్రిపురలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి ఫలాలతో ఇపుడు గిరిజనులకు ఎంతోమేలుచేస్తున్నాయని వాటి ఫలాలను పొందగలుగుతున్నారన్నారు. మిజోరామ్‌లోని బ్రూ గిరిజన శరణార్థులకు 23 ఏళ్ల తర్వాత పూర్తి సెటిల్మెంట్ జరిగిందని వారికి త్రిపురలోనే శాశ్వత సెటిల్మెంట్ ఏర్పాటుచేసామని గుర్తుచేసారు. మొదటివిడతగా రెండుజిల్లాల్లో పర్యటించి ఎన్నికల ర్యాలీలునిర్వహించిన ప్రధానిమోడీ మరోసారి ఈనెల 13వ తేదీ పర్యటించనున్నట్లు తెలింది.

# టర్కీ లాంటి విపత్తుల వేళ ఫిజియో ఓ ఆశాకిరణం ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** తుర్కియే, సిరియా భూప్రళయం వంటి విపత్తులు సంభవించిన వేళ బాధితులు కొత్త జీవితాన్ని తిరిగి ప్రారంభించడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర కీలకమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అలాంటి క్లిష్ట సమయాల్లో ఫిజియోలు ఆశాకిరణంగా మారుతారని తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ జాతీయ సదస్సులో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ జాతీయ సదస్సులో ప్రధాని మోడీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తుర్కియే, సిరియా భూకంప విపత్తును ప్రస్తావించిన ప్రధాని విపత్కర పరిస్థితుల్లో ఫిజియోథెరపిస్టులు బాధితులకు ఆశాకిరణంగా నిలుస్తున్నారు. ప్రమాదాలు, విపత్తుల్లో గాయపడినప్పుడు వారికి కేవలం శారీరక బాధే మాత్రం కాదు. మానసికంగానూ సవాళ్ల ఎదురవుతాయి. అలాంటి సమయంలో బాధితులకు ఫిజియో వైద్యం అందించి శక్తినివ్వడమేగాక కొత్త జీవితంపై ఆశను చిగురింపచేయగలరు అని మోడీ తెలిపారు. ఇక ఇలాంటి విపత్తుల తర్వాత అధిక సంఖ్యలో ఫిజియోథెరపిస్టుల అవసరం ఉంటుందని ప్రధాని అన్నారు. బాధితులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు వీలుగా ఫిజియోలు టెలీ మెడిసిన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని మోడీ ఈ సందర్భంగా సూచించారు.

# 25 వేలకు చేరిన భూకంపం మృతులు



టర్కీలో గాయపడినవారు 80వేలకుపైనే

సహాయక చర్యల్లో 40 వేలమంది సిబ్బంది

**అంకారా, ఫిబ్రవరి 11:** టర్కీ, సిరియాల్లో సోమవారం సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ రెండు దేశాల్లో మృతుల సంఖ్య 24,804కు చేరిందని టర్కీ అధికారులు, సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమెన్ రైట్స్ పేర్కొన్నాయి. టర్కీలో 12,141 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా ధ్వంసమయ్యాయని, గాయపడినవారి సంఖ్య 80 వేలు దాటిందని ఆ దేశ అధికారులు తెలిపారు. వారందరినీ ఆస్పత్రుల్లో చేర్చి చికిత్స అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మొదటి ప్రకంపనాలు నమోదై శనివారం ఉదయానికి 120 గంటలు దాటడంతో శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ఇంకా సజీవంగా ఎంతమంది ఉన్నారన్నది చెప్పలేని పరిస్థితి. అయితే, కొన్ని పరిస్థితుల్లో వారం వరకూ ప్రాణాలతో బయటపడే వీలుంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇంకా స్వల్ప ప్రకంపనలు వస్తున్నా..సహాయక చర్యల్ని కొనసాగిస్తున్నారు. భారత్‌సహా పలు దేశాలకు చెందిన నిపుణులైన సహాయక సిబ్బందితో శిథిలాలను తొలగించే కార్యక్రమాన్ని వేగంగా కొనసాగిస్తున్నారు. సహాయక చర్యల్లో దాదాపు 32,000మంది టర్కీకి చెందినవారు, 8294మంది అంతర్జాతీయ రెస్క్యూ బృందాలకు చెందినవారు పాల్గొంటున్నారని టర్కీ అధికారులు తెలిపారు. భూకంపం సంభవించిన సమయంలో టర్కీలో దాదాపు 3000మంది భారతీయులు ఉన్నట్లు టర్కీలో భారత రాయబారి వీరేందర్‌పాల్ తెలిపారు. అయితే, వారిలో చాలా వరకు భూకంప ప్రాంతాల నుంచి బయటకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. భూకంపం వల్ల భారతీయులెవరైనా మరణించారా..? అన్న దానిపై ఇంకా సమాచారం లేదు. టర్కీలోని హతయ్ ప్రావిన్స్‌లో ఓ పదిరోజుల పసిబిడ్డ శిథిలాల కింద చిక్కుకొని 90 గంటల తర్వాత సజీవంగా బయటపడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఆ పసిబిడ్డ పేరు యాగిజ్ ఉలాల్. అతడి తల్లిని కూడా సహాయక సిబ్బంది శిథిలాల నుంచి బయటకు తీశారు. గడ్డకట్టే చలిలో వారిద్దరూ సిమెంట్ స్థంభాల మధ్య ఉండగా సహాయక సిబ్బంది గుర్తించారు. చలి తీవ్రత ఉండటంతో చిన్నారిని ఒక థర్మల్ దుప్పటిలో చుట్టి ఆస్పత్రికి తరలించారు. గంటలపాటు చలిని తట్టుకొని ఆ చిన్నారి చురుగ్గానే ఉన్నాడని వైద్యులు తెలిపారు. కానీ, అతడి తల్లి మాత్రం నీరసించిన దశలో బయటపడింది. ఇద్దరికీ చికిత్స అందిస్తున్నారు.

# పుతిన్‌ను ఆపడం మోడీకి సాధ్యమే!
## వెల్లడించిన శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కెర్బీ

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ ప్రారంభించి ఏడాది కావొస్తుంది. ఈ యుద్ధం ముగింపు కోసం పలు దేశాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ ప్రయత్నంలో భారత ప్రధాని నరేంద్రమోడీ పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంది. తాజాగా ఇదే విషయంపై అమెరికా శ్వేతసౌధం స్పందించింది. రష్యా సైనిక చర్యను ఆపడంలో, యుద్ధం ముగింపు విషయంలో అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని ఒప్పించగలరా? అని అడిగిన ప్రశ్నకు శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కెర్బీ సమాధానమిచ్చారు. పుతిన్ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇంకా సమయం ఉందని నేను భావిస్తున్నాను. ప్రధాని మోడీ ఆయన్ను ఒప్పించగలరు. అందుకోసం ఆయన తీసుకునే ఏ చర్యలైనా మాకు అంగీకారమే. ఉక్రెయన్‌లో ప్రస్తుత పరిస్థితికి కారణమైన ఒకే ఒక్క వ్యక్తి పుతిన్. ఆ దురాక్రమణను ఆయన ఇప్పటికిప్పుడే ఆపగలడు. కానీ దానికి బదులు క్షిపణులను ప్రయోగిస్తున్నాడు. అక్కడి వ్యవస్థలను ధ్వంసం చేసి అక్కడి ప్రజలను మరింత ఇక్కట్లకు గురిచేస్తున్నాడు అని వెల్లడించారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ మాస్కోలో పుతిన్‌తో సమావేశమైన మరుసటి రోజు ఈ స్పందన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. యుద్ధం మొదలైన దగ్గరి నుంచి మోడీ అటు పుతిన్, ఇటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో పలుమార్లు మాట్లాడారు. గత యేడాది ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన ఎస్‌సిఒ సదస్సులో భాగంగా పుతిన్‌తో సమావేశమయ్యారు. ఇది యుద్ధాం యుగం కాదంటూ సూచన చేశారు. ఈ మాటపై పాశ్చాత్య దేశాలు హర్షం వ్యక్తం చేశాయి.

# నటి చాహాత్‌ఖన్నాకు రూ.100 కోట్ల పరువు నష్టం - నోటీసు పంపిన సుకేశ్ చంద్రశేఖర్

**ముంబయి, ఫిబ్రవరి 11:** మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన సుకేశ్ చంద్రశేఖర్..బాలీవుడ్ నటి ఛాహత్‌ఖన్నాకు రూ.100 కోట్ల పరువు నష్టం దావా నోటీసులు పంపాడు. తనపై చేసిన ఆరోపణలకు వారంరోజుల్లో క్షమాపణలు చెప్పాలని, లేదంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధం కావాలని అతని తరఫు న్యాయవాది ద్వారా నోటీస్ పంపాడు. ఛావత్‌ఖన్నా ఆరోపణల వల్ల సుకేశ్ పరువు పోయిందని, మానసికంగా వేదనకు గురయ్యాడని న్యాయవాది ఆ నోటీస్‌లో పేర్కొన్నారు. ఛాహత్‌ఖన్నా.. బాలీవుడ్ సినిమాలతోపాటు టీవీ సీరియళ్లలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'బడే అచ్చే లగ్తే హై' సీరియల్‌తో పాపులర్ అయింది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడ్తూ..సుకేశ్ తనను మోసం చేయడానికి యత్నించాడని,జైల్లో కలిసినపుడు తనను పెళ్లి చేసుకుంటానని ప్రపోజ్ చేశాడని ఆరోపించింది.

# మాండ్యలో బ్రహ్మచారుల 'పాదయాత్ర'
## 105 కిలోమీటర్ల మేర నిర్వహించనున్నట్లు వెల్లడి

**మాండ్య,(కర్ణాటక), ఫిబ్రవరి 11:** కర్ణాటకలోని మాండ్యలో అబ్బాయిలు పెళ్లిళ్లకు అమ్మాయిలు దొరక్క నానా యాతన పడుతున్నారు. వారంతా తమకు మంచి అమ్మాయి దొరకాలని పాదయాత్రచేయాలనినిర్ణయించారు. అక్కడ పెళ్లికాని బ్రహ్మచారులు మొత్తం 200 మంది గుమిగూడి మాండ్యనుంచి చామరాజనగర్‌జిల్లాలోని ఎంఎంహిల్స్ దేవాలయం వరకూ పాదయాత్ర చేపట్టనున్నారు. తమకు పెళ్లిచేసుకునేందుకు మంచి అమ్మాయి దొరికేలా ఆ దేవతా ఆశీర్వాదం పొందడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని చెపుతున్నారు. ఐతే గతంలో ఈజిల్లాలో భ్రూణహత్యలు ఎక్కువ జరిగేవని దీనికి ఇప్పుడు ఆ యువకులంతా తగిన మూల్యం చెల్లించుకుంటున్నారని ఒక మహిళారైతునేత చెపుతోంది. మైసూరుకి 40 కిలోమీటరన లదూరంలో ఉన్న మాండ్య జిల్లాలో వధువుల కొరత బాగా ఎక్కువగా ఉందని ప్రధానంగా వ్యవసాయ సంబంధిత పనులుచేసే యువతకు అమ్మాయిలు దొరకడం చాలా కష్టంగా ఉందని స్థానికులు చెపుతున్నారు. కాగా ఫిబ్రవరి 23నుంచి ఈ పాద యాత్ర ప్రారంభం అవుతుందని తెలుస్తోంది. 30ఏళ్ల పైబడిన 200 మంది యువకులు మొత్తం పాల్గొనాలని నిర్ణయించారు. ఈ పాదయాత్రకు బ్రహ్మచారుల పాదయాత్ర అని పెట్టారు. ఈ యాత్రనుప్రకటించినపదిరోజుల్లోనే సుమారు 100 మందివరకూ పెళ్లికాని ప్రసాదులు తమపేర్లు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 23న మద్దూరు తాలాకూలోని కెఎం దొడ్డిగ్రామం నుంచి ప్రారంభం అవుతుంది. మూడురోజుల్లో పాదయాత్ర 105 కిలోమీటంసాగి 25న ఎంఎం హిల్స్‌కు చేరుతుందని చెప్పారు.

# జైన్ యూనివర్సిటీలో అంబేద్కర్‌ను అవమానిస్తూ స్కిట్ - ఆరుగురు విద్యార్థుల సస్పెన్షన్

**బెంగళూర్, ఫిబ్రవరి 11:** జైన్ యూనివర్సిటీ నుంచి ఆరుగురు విద్యార్థులను సస్పెండ్ చేసినట్లు ఆ యూనివర్సిటీ అధికారి ఒకరు వెల్లడించారు. బెంగళూర్‌లోని జైన్ యూనివర్సిటీలో ఈ నెల 6న జరిగిన యూత్‌ఫెస్ట్‌లో ప్రదర్శించిన ఓ స్కిట్ వివాదాస్పదం కావడంతో ఈ చర్య చేపట్టినట్లు ఆ అధికారి పేర్కొన్నారు. యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విద్యార్థులు ప్రదర్శించిన ఆ స్కిట్‌లో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌తోపాటు దళితులను, రిజర్వేషన్లను అవమానించేలా ఆ స్కిట్ ఉన్నదని ఆరోపణలొస్తున్నాయి. ఆ స్కిట్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జరిగిన ఘటనపై యుజిసి మార్గదర్శకాలకనుగుణంగా క్రమశిక్షణా కమిటీ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించి, బాధ్యులైన విద్యార్థులపై చర్యలు తీసుకున్నామని ఆ అధికారి పేర్కొన్నారు.

# పాతపద్ధతిలోనే అమెరికా వీసాల పునరుద్ధరణ!

**వాషింగ్టన్, ఫిబ్రవరి11:** అమెరికాలో నివసిస్తున్నవారు వీసా పునరుద్ధరణ కోసం స్వదేశానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా నిబంధనలు మార్చుతూ బైడెన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోబోతోంది. హెచ్1బి, ఎల్1 వంటి వీసాల పునరుద్ధరణ ప్రక్రియకు సంబంధించి పాత విధానమైన డొమెస్టిక్ వీసా రీవ్యాలిడేషన్‌ను అమెరికా పునరుద్ధరించబోతోంది. దీనివల్ల వేలాది హెచ్1బి,ఎల్1 వీసాదారులకు ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా భారత టెకీలు అధికంగా లాభపడతారు. గతంలో హెచ్1బి వీసా కలిగిన వారు తమ వీసా పునరుద్ధరణ లేదా స్టాంపింగు కోసం అమెరికాను విడిచి బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదు. 2004 వరకు ఇదే విధానం కొనసాగింది. ఆ తర్వాత ఇందులో మార్పు చేశారు. హెచ్1బి వీసా రెన్యువల్ కోసం స్వదేశానికి వెళ్లి, అక్కడి యూఎస్ కాన్సులేట్ కార్యాలయాల్లో వీసా పొడిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని నిబంధనలు మార్చారు. దీనివల్ల అమెరికా నుంచి స్వదేశాలకు వెళ్లినవారు మళ్లీ అమెరికాలో అడుగు పెట్టాలంటే కొన్నిసార్లు పాస్‌పోర్టులపై స్టాంపింగుకు సుదీర్ఘ సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో పాత విధానాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. ఏడాది చివరినాటికి ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తామన్నారు. దీనివల్ల వీసాల పునరుద్ధరణకు స్వదేశాలకు వెళ్లాల్సిన శ్రమ తప్పుతుంది. అయితే ప్రారంభంలో ఎంతమందిని అనుమతించాలనే దానిపై ఇప్పుడే మాట్లాడాలనుకోవడం లేదని తెలిపారు. స్వల్ప సంఖ్యలో ప్రారంభించి ఒకటి రెండేళ్లలో క్రమంగా పెంచుకుంటూ వెళతామని చెప్పారు. మరోవైపు అమెరికా వీసాల కోసం భారత్‌లో కొండలా పెరిగిపోయిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే మరో విధానాన్ని విదేశాంగ శాఖ అమలుచేస్తోంది. ఇతర దేశాల్లోని దౌత్య కార్యాలయాల్లోనూ వీసాల పరిశీలన ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడికి సలహా సంఘం చేసిన సిఫార్సు మేరకు చర్యలు చేపట్టారు.




# ఐఎంఎఫ్ షరతులకు అనుగుణంగా ప్రజలపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమైన పాక్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్..అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నుంచి ఉద్దీపన ప్యాకేజీ అందుకోవడానికి ఆ సంస్థ విధించిన షరతులకు తలొగ్గుతోంది. ఐఎంఎఫ్‌ను సంతృప్తి పరిచేందుకు తమ దేశ ప్రజలపై పన్నుల భారం మోపాలని నిర్ణయించింది. ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం ద్వారా రూ.17 వేలకోట్ల ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. ఉద్దీపన ప్యాకేజీ కోసం పాకిస్థాన్, ఐఎంఎఫ్ అధికారుల మధ్య 10 రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఐఎంఎప్ ఉద్దీపన ప్యాకేజీ కింద ఇప్పటికే ప్రకటించిన 1.1 బిలియన్ డాలర్ల రుణం విడుదల విషయంలో ఈ చర్చలు జరిగాయి. అయితే, ఇంకా ఎలాంటి ఒప్పందం కుదరకముందే ఐఎంఎఫ్ అధికారులు శుక్రవారం వాషింగ్టన్ వెళ్లారు. దానిపై పాక్ ఆర్థికమంత్రి ఇషాక్‌దార్ మాట్లాడ్తూ..సోమవారం నుంచి వర్చువల్‌గా చర్చలు కొనసాగిస్తామన్నారు. రుణం కోసం ఐఎంఎఫ్ కొన్ని షరతులు విధించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ దేశ ఎకనామిక్ కోఆర్డినేషన్ కమిటీతో దార్ భేటీ అయ్యారు. ఈ భేటీలో కొన్ని పన్నులు విధించేందుకు ఆమోదం తెలిపారు. విద్యుత్‌పై ఒక్కో యూనిట్‌కు రూ.3.21 చొప్పున త్రైమాసిక సర్దుబాటులో భాగంగా, దీనికి అదనంగా స్పెషల్ ఫైనాన్సింగ్ సర్‌ఛార్జి కింద రూ.3.39 చొప్పున యేడాదిపాటు వసూలు చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు ఇంధన సర్దుబాటు కింద ఒక్కో యూనిట్‌కు రూ.4 చొప్పున మూడు నెలలపాటు వసూలు చేయాలని నిర్ణయించారు. జనరల్ సేల్స్ ట్యాక్స్‌ను కూడా ఒక్క శాతంమేర పెంచాలని నిర్ణయించారు. పాక్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యుత్ ఛార్జీలతోపాటు నిత్యావసరాల ధరలు భారీగా పెరగనున్నాయి. ప్రస్తుతం పాక్ విదేశీ మారక నిల్వలు 3 బిలియన్ డాలర్ల దిగువకు చేరాయి. విదేశీ మారక నిల్వలు అడుగంటడంతో చమురు దిగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే పెట్రోల్ బంకులు ఖాళీ అయ్యాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో నెలకుపైగా సరఫరా నిలిచిపోయిందని డాన్ పత్రిక పేర్కొంది. లాహోర్, గుజ్రన్‌వాలా, ఫైసలాబాద్‌లాంటి పెద్ద నగరాల్లోనూ ఇదే దుస్థితి నెలకొందని ఆ పత్రిక తెలిపింది. కొద్దిపాటి నిల్వలున్న బంకుల ముందు వాహనాలు కిలీమీటర్లకొద్దీ క్యూకడుతున్నాయి. పెట్రోల్ కొరత దృష్ట్యా ధరలు విపరీతంగా పెరిగాయి. లీటర్ పెట్రోల్ ధర రూ.250, లీటర్ డీజిల్ ధర రూ.262కు చేరుకున్నాయి.

# డిస్కమ్‌బోర్డుల్లో ఆప్‌నామినీలను తొలగించిన లెఫ్టినెంట్ గవర్నర్



మళ్లీ మొదలయిన ఎల్జీ వర్సస్ ఆప్ కోల్డ్‌వార్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఢిల్లీకేంద్రపాలితప్రాంత రాష్ట్రంలోని ప్రైవేటు విద్యుత్‌పంపిణీ కంపెనీల్లో ఆమ్ ఆద్మీపార్టీ నియమించిన ఇద్దరుసభ్యులను లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా తొలగించారు. దీనితో ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్ మరోషాక్ ఇచ్చినట్లయింది. ఆప్ అధికార ప్రతినిధి జాస్మిన్ షాను, నవీన్ ఎన్‌డి గుప్తాను విద్యుత్‌పంపిణీ సంస్థలనుంచి తొలగించారు. వారిని అక్రమంగా ప్రభుత్వ నామినీలుగా ప్రైవేటు యాజమాన్యాల పంపిణీ బోర్డుల్లో నియమించారని తేలింది. బివైపిఎల్, బిఆర్‌పిఎల్ కంపెనీలు అనిల్ అంబానికి చెందినవి. ఎన్‌డిపిడిసిఎల్ టాటా కంపెనీలకు చెందినది. ఆప్ నామినీలను వీటిలోనియమిస్తే ఇపుడు లెఫ్టినెంట్ గవర్నర్ వారిని తొలగించి వారి స్థానంలో సీనియర్ ప్రభుత్వ అధికారులను నియమించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ చర్యను రాజ్యాంగవ్యతిరేకమని, అక్రమమని వాదించింది. ఎన్నికైన ప్రభుత్వాలకు విద్యుత్‌లపై ఆదేశాలు జారీచేసే అధికారాలుంటాయని చెప్పింది. లెఫ్టినెంట్ గవర్నర్ సుప్రీంకోర్టు ఉత్తర్వులు, రాజ్యాంగాన్ని సైతం ఉల్లంఘించారన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులేమీ తనకు వర్తించవన్నట్లుగా లెఫ్టినెంట్ గవర్నర్ వ్యవహరించారని విమర్శించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిననివేదిక ఆధారంగా వికె సక్సేనా వారిని తొలగించారు. ఆప్ నామినీలకు ఆర్థిక ప్రయోజనాలు కూడా కల్పించారని, ప్రభుత్వ నిధులతో ప్రైవేటు డిస్కమ్ సభ్యులుగా వారికి ఆర్థిక ప్రయోజనాలు సమకూరాయని సక్సేనాకు ఇచ్చిన నివేదికలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు. కేబినెట్ నిర్ణయాలమేరకే అన్ని డిస్కమ్‌లలోను నిరంతరం ఆడిట్‌జరుగుతోందన్నారు. ఆర్థికశాఖ, విద్యుత్ కార్యదర్శి, ఢిల్లీ ట్రాన్స్‌కోలు ఇపుడు ప్రభుత్వం తరఫున అంబాని, టాటా అధీనంలోని డిస్కమ్‌లలో ఉంటారని షీలా దీక్షిత్ హయాంనుంచి ఇదే పరిస్థితి కొనసాగుతున్నదన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ తన నివేదిక సిఫారసుల్లో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం పార్టీ ప్రతినిధులను బోర్డుల్లో నియమిం చిందన్నారు. ఢిల్లీప్రభుత్వానికి ప్రైవేటు డిస్కమ్ లలో 49శాతం వాటా ఉంది. అంతేకాకుండా సీనియర్ ప్రభుత్వ అధికారులను ఈ బోర్డుల్లో సభ్యులుగా నియమిస్తారు. డిస్కమ్‌బోర్డులు తీసుకునే నిర్ణయాలను వీరు పరిశీలనచేస్తారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 132
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,994

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్, ఫిబ్రవరి11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 132 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,862 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,315మంది కోలుకోగా 1797 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,750కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,264కి చేరగా, 79,88,762 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,056కి చేరింది. అందులో 67,57,236మంది కోలుకున్నారు.71,579మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73. 161చేరింది.అందులో 40,32, 732 మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,715కి చేరింది. అందులో 35,56,622 మంది కోలుకున్నారు.

# వైద్య సిబ్బందికి హార్యానాలో డ్రెస్‌కోడ్
## భారీ నగలు, మోడ్రన్ డ్రెస్‌లను అనుమతించమన్న ప్రభుత్వం

చండీగఢ్, ఫిబ్రవరి 11: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బందికి హార్యానాలోని బిజెపి ప్రభుత్వం డ్రెస్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇకనుంచి ఆస్పత్రి సిబ్బంది ఫంకీ హెయిర్‌స్టైల్, భారీ నగలు, మేకప్ వేసుకొని వస్తే విధులకు అనుమతించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సిబ్బందిలో క్రమశిక్షణ, ఏకత్వం, సమానత్వం ఉండాలనే ఉద్దేశంతోనే డ్రెస్‌కోడ్ విధానాన్ని రూపొందించినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి అనిల్ విజ్ తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది పనివేళల్లో విచిత్రమైన హెయిర్‌స్టైళ్లు, భారీ నగలు, మేకప్, పొడగాటి గోళ్లు, స్కర్టులు ధరించడాన్ని అనుమతించమని మంత్రి స్పష్టం చేశారు. పురుషులు మోడ్రన్ హెయిర్ స్టైళ్లతో రావొద్దని తెలిపారు. గోళ్ల శుభ్రంగా ఉండాలి, టీ షర్టులు, జీన్స్‌లు, లెదర్ ప్యాంట్లు, క్రాప్‌టాప్‌లవంటి దుస్తులు వృత్తిపరంగా కనిపించవని ఆయన పేర్కొన్నారు. ప్రొఫెషనల్‌గా కనిపించే ఫార్మల్ దుస్తులనే ధరించాలన్నారు. నర్సింగ్ క్యాడర్‌మినహా ట్రైనీలు తప్పనిసరిగా నల్లప్యాంట్, తెల్ల షర్ట్ ధరించాలన్నారు.

## మూర్ఛరావడంతో మరుగుతున్న వేడి నీళ్లల్లో పడి తల్లి కొడుకు తీవ్రగాయాలు

### పరిస్థితి విషమం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలింపు

గూడెంకొత్తవీధి/చింతపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త





గూడెంకొత్తవీధి మండలం మురగడపల్లి గ్రామంలో విషాదం. మురగడపల్లి గ్రామంలో విజయ(30) అనే గృహిణి మరుగుతున్న వేడినీళ్లలో ఆమె ఒడిలో ఉన్న కుమారుడు లక్కు(1) వేడినీళ్లలో పడి తల్లి కొడుకుకి తీవ్ర గాయాలు వివరాల్లోకి వెళితే అకస్మాత్తుగా తల్లికి మూర్చ రావడంతో మరుగుతున్న వేడినీళ్లలో తల్లి కొడుకు పడిపోవడం జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు తీవ్రంగా కాలిపోవడం జరిగింది. గమనించిన స్థానికులు హుటా హుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చింతపల్లి ఏరియా ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో వైద్యం అందుతుంది. పరిస్థితి విషమంగా ఉండడంతో గమనించి నర్సీపట్నం ఆసుపత్రికి తరలిస్తామని వైద్యులు తెలిపారు.

## 13, 14 జిల్లాలో పర్యటించనున్న బాలల హక్కుల కమిషన్

పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త

ఈ నెల 13,14వ తేదీల్లో సోమ, మంగళవారాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా.గొండు సీతారాం, కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణలు పర్యటించనున్నారని కమిషన్ కార్యదర్శి టి.వి.శ్రీనివాస్ తెలిపారు. 13వ తేదీ సోమవారం పాడేరు చేరుకోనున్న కమిషన్ సభ్యులు మోదకొండమ్మ వారిని దర్శించుకుంటారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్లతో భేటీ కానున్నారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి చేపడుతున్న చేపట్టనున్న వివిధ అంశాలపై సమీక్షిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు స్త్రీ, శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ, పోలీసు, విద్యా, వైద్య, ఆరోగ్య, పోలీసు, డ్రగ్ కంట్రోల్ అథారిటీ, ఎక్సయిజ్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కె.జి.బి.వి. పాఠశాలలను, ప్రభుత్వ చిల్డ్రన్ హోమ్ సందర్శిస్తారు. రాత్రికి అరకులో బస చేయనున్న కమిషన్ సభ్యులు రాత్రి కొన్ని ఆశ్రమ పాఠశాలలు ఆకస్మిక తనిఖీలు చేసే అవకాశముంది. 14వ తేదీ మంగళవారం ఉదయం అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తారు. ఉదయం 10గం.ల నుండి ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, దిశ పోలీసు స్టేషన్ సందర్శిస్తారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం రోడ్ మార్గాన మంగళగిరి కమిషన్ కార్యాలయానికి చేరుకుంటారు.

### డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

## శృతివనంను సందర్శించిన ఎస్టీ కమీషన్

పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభ రవిబాబు, ఎస్టీ కమీషన్ సభ్యులు జంపరంగి లిల్లీ సురేష్, కొర్ర రామలక్ష్మి చిచ్చడి మురళీ, డా.వై.ఎస్.ఆర్. టీ.ఎస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తేడబరికి సురేష్ కుమార్ ఆత్మకూరులో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి శృతివనంను సంద ర్శించారు. అక్కడ ఎస్టీ కమీషన్ చైర్మన్ డా.కుంబా రవిబాబు, కమీషన్ సభ్యులు వైఎస్ శృతివనం వద్ద ఘన నివాళులు అర్పించారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 31 కేసులు పరిష్కారం

పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త



పాడేరు ప్రథమ శ్రేణి జ్యూడిషల్ కోర్టు వద్ద సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు కోర్టు న్యాయమూర్తి నిఖిత సింగర్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు కోర్టు పరిధికి సంబంధించిన కేసులలో 13 కేసులలో ఇరువర్గాల వారు పిలచి రాజీ కుదర్చడం జరిగింది. అలాగే 12 కేసులలో ముద్దాయిలు నేరం ఒప్పుకున్నందున జరిమానా విధించారు. 6 గేమింగ్ యాక్ట్‌లో జరిమానా విధించారు. పాడేరు కోర్టు ఏపీపీ వాగుపల్లి రమేష్, మండల న్యాయ సేవధికార సంస్థ సభ్యులు తమర్భ ప్రసాద్ నాయుడు, న్యాయవాదులు ఉల్లి సింహాచలం, జి.వి.రమణ, శేషు, పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, పాడేరు ఏస్ఐలు లక్ష్మణ్, రంజిత్, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధుల నిలదీత

### తూ..తూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి11 ప్రభాతవార్త



మండలంలోని పలు శాఖల అధికారుల పనితీరుపై స్వపక్ష విపక్ష ప్రజాప్రతినిధులు నిలదీశారు. శనివారం ఉదయం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల అధ్యక్షురాలు కోన లోవలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలుశాఖల అధికా రులు పాల్గొని నివేదికలు వల్లించారు. సైతారుపేటలో పశువైద్యం సరిగా లేదంటూ సర్పంచ్ రావి రమ ణబాబు అధికారుల పనితీరును ఎండగట్టారు. ఆర్భీకేలు ఉత్సవ విగ్రహాల మాదిరి తప్ప రైతాంగానికి ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. మత్స్యశాఖ అధికారులు తమ సమస్యల పరిష్కారంలో ఏం చేశారంటూ వాకపాడు సర్పంచ్ మైలపల్లి శ్రీను లేవనెత్తారు. గృహనిర్మాణశాఖ వలన మండలంలోని పలు గ్రామాలలో గృహ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని పలువురు ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. ఎవరేమి అడిగినా అధికారులు తమతమ శాఖల పురోగతిని చదివి వినిపించి మమ అనిపించారు. సర్వసభ్య సమావేశంను అత్యంత గోప్యంగా మీడియాకు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. గ్రామాలలో సమస్యలపై ఇరు పరిష్కారం లభించకపోవడంతో యథారాజ తథా అధికారులంటూ ప్రజాప్రతినిధులు వెనుదిరిగారు. మొక్కుబడిగా తూతూ మంత్రంగా ఇలాంటి సమావేశాలు నిర్వహించడమెందుకని పెక్కుమంది ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి జెడ్పీటీసి కాకర దేవి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామ గణపతి సరస్వతి ఆలయం ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం


గొలుగొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రావణపల్లి గ్రామంలో శ్రీ సీతారామ గణపతి సరస్వతి ఆలయం ప్రథమ వార్షికోత్సవం మహోత్సవం ఘనంగా జరిగింది. గత సంవత్సరం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రోత్సాహంతో గ్రామ ప్రజల సహకారంతో గ్రామ సర్పంచ్ కొల్లి సత్యనారాయణ నిర్మించిన రామాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీరామచంద్రమూర్తి సీతామహాలక్ష్మి ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, అష్టోత్తర పూజా కార్యక్రమం అనంతరం హోమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ అయ్యన్న ప్రోత్సాహంతోను, గ్రామ ప్రజల సహకారంతోనే నిర్మించింపబడిందని ఈ ఆలయ ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలను ఎల్లవేళలా ఆ భగవంతుడు సుఖ సంతోషాలతో కాపాడి మా గ్రామ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు సన్యాసి ఎలియాస్ ఏజెంట్ రమణ కణ్ణ గంగు నాయుడు, దన్ని రమణ, జొగ్గు, రమణ ముత్యాల కన్నబాబు, పొన్నాడ రాము, అప్పలనాయుడు, కొల్లి శ్రీను పాల్గొన్నారు.

## కారులో సీట్ బెల్ట్ అలారం స్టాఫ్ క్లిప్స్ విక్రయిస్తే కఠిన చర్యలు


మాధవధార, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



కారులో సీటు బెల్ట్ పెట్టుకోకుండా ఉంటే అలారం ఆఫ్ చేయడానికి ఉపయోగించే కారు సీటు బెల్టు క్లిప్స్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. రహదారి రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ భారతదేశంలో రహదారి ప్రమాదాలు 2021 నివేదిక ప్రకారం సీటు బెల్టు పెట్టుకోకుండా వాహనాన్ని నడిపిన 16397 మంది వ్యక్తులు మృతి చెందగా 39231 మంది గాయపడడం జరిగింది. వీరిలో 8438 మంది డ్రైవర్లు కాగా సీటు బెల్ట్ లేకుండా వాహనాన్ని నడపడం వలన డ్రైవర్లు, పాసింజర్లకే కాకుండా ప్రజలకు నష్టం జరుగుతుందని కాబట్టి కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ ఆదేశాల ప్రకారం ఫ్లిప్కార్ట్, అమెజాన్, స్నాప్‌డీల్, మీషో వంటి ఆన్‌లైన్ మార్కెట్లో కార్ సీటు బెల్ట్ అలారం స్టాపర్ క్లిప్స్‌లను విక్రయించడం ఇప్పటికే నిషేధించడం జరిగిందని ఆయన తెలిపారు. కానీ కొన్ని కారు విడిభాగాల విక్రయ దుకాణలలో ఇటువంటి క్లిప్పులను విక్రయిస్తున్నందున అటువంటి షాపులలో ఈ క్లిప్పుల విక్రయాలను వెంటనే నిలిపివేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ జిల్లా రహదారి భద్రత కమిటీ ఆదేశాల మేరకు అటువంటి క్లిప్పుల విక్రయిస్తున్న షాపులపై తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.

## అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్ నిర్మాణానికి రూ.8 కోట్లతో ప్రతిపాదనలు

పద్మనాభం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్ నిర్మాణానికి రూ.8 కోట్లతో ప్రతిపాదనలు చేస్తున్నామని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ సూపరింటెండెంట్ రవీంద్రబాబు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయవలసిందిగా ఆదేశాలు వచ్చాయని అందుకు అంచనాలే ఇంకా మిగిలిన పనులను పూర్తి చేయుటకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులను ఎన్ఆర్‌జి ఎస్, పీఎంజిఎస్ నిధుల ద్వారా ఈ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అంతకుముందు ఘాట్ రోడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఈఈ శ్రీనివాసరావు జగదీష్ పద్మనాభం మండల వైసీపీ సీనియర్ నాయకులు తాలాడ పద్దు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినికి కేజీహెచ్‌లో మెరుగైన వైద్యం

చింతపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన విద్యార్థినికి విశాఖ కెజిహెచ్‌లో మెరుగైన వైద్యమందిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాజంగి పంచాయితీ కేంద్రంలోని కస్తూరిబాయి (కెజిబివి) విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ముప్వల అనిత గత 5 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడాన్ని గుర్తించిన ఉపాధ్యాయులు విద్యార్థినిని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. లోపమేమిటో తెలియక వారు విశాఖ కెజిహెచ్‌కి తరలించారు. అక్కడ అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ప్రోటీన్ లోపం కారణమని తెలిసింది. దీంతో వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## సంఘపెద్ద సోనాయి చిన్నారావుకి మాజీ మంత్రి కిడారి నివాళి

అరకులోయ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం అరకులోయ మండలం మాడగడ పంచాయితీ బోసుబెడ గ్రామంలో సంఘపెద్ద సోనాయి చిన్నారావు అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ బోసుబెడ గ్రామం చేరుకుని, సొనాయి చిన్నారావు భౌతికకాయాన్ని నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసి, మనో ధైర్యాన్ని నింపి ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మాడగడ ఎంపీటీసీ కృష్ణారావు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి కిల్లో సాయిరాం, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న యువ నాయకులు కిల్లో శ్యామ్, రమేష్, దేవిడ్, కళావతి, బిబి లక్ష్మి, నూకరత్నం, మిన్నోతి, జాన్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు... అనడానికి అనిల్ నిదర్శనం

### సొంతంగా తయారు చేసిన బైక్ -అందరి దృష్టి ఆ బైక్ పైనే..

నక్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



పట్టుదలు ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి ఆ యువకుడు పెరుగుతున్న టెక్నాలజీ రంగంలో ఊహించిన విధంగా తనసొంత జ్ఞానంతో ఒక అద్భుతమైన బైక్ను తయారు చేశాడు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని చిన్నదొడ్డిగల్లుకు చెందిన దాడిశెట్టి అనిల్ చదువుకున్నది ఐటిఐ ప్రస్తుతం చేస్తున్నది వెల్డింగ్ వర్క్, ఈయనకు పాడైన కొన్ని బైకులు పాడైన సామాగ్రి కంటపడ్డాయి. అంతే ఏదో చేయాలని ఆలోచన మొదలైంది. అప్పటినుంచి చిన్న మోపెడ్ బండి ఆయిల్ ట్యాంకు దాని ఇంజన్ దాని టైరు, తీసుకొని సొంతంగా హేండిల్ రాడ్లు తయారు చేసుకొని వెనుక కారు చక్రం తగిలించి సుమారు పది అడుగులు పొడవు గలిగిన బైకును ఇన్ ఫీల్డ్ టైపులో తయారు చేశాడు. అక్కడితో వదిలేయకుండా పెట్రోల్ అయిపోతే కొంత దూరం తొక్కుకుని వెళ్ళేటట్లు సైకిల్ చైన్ ఏర్పాటు చేశాడు. ఈ విధంగా ఆశ్చర్యపోయేటట్లు ఈ బైకును సిద్ధం చేశాడు. ఇటువంటి సొంత నైపుణ్యంతో తయారుచేసిన ఆ చిన్నపాటి ఇన్‌ఫీల్డ్ బండిని రోడ్డు మీదకు తేగానే సూపర్ లు చుట్టుముట్టారు. దాడిశెట్టి అనిల్‌లో ఏ విధంగా తయారు చేశావ్.. ఎలా తయారుచేశావ్.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. చూసిన ప్రతి ఒక్కరు అనిల్ ప్రతిభను చూసి అభినందించారు. నక్కపల్లికి చెందిన ఉపసర్పంచ్ వీసం రాజు, మాజీ సర్పంచ్‌లు మీసాల ఉమామహేశ్వరరావు, ఎల్లేటి సత్యనారాయణలతోపాటు పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. వెల్డింగ్ పని చేసుకుంటూ మెకానిక్ షెడ్‌లో పాడైన వివిధ బైకులకు సంబంధించిన పాట్లు తీసుకొని ఈ విధంగా బైక్ తయారు చేస్తే ఎలా ఉంటాదని భావించి సిద్ధమయ్యానని, ఈ చిన్న పాట మెకానిక్ అనిల్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈ విధంగా ఈ బైక్ను తయారు చేయడానికి సుమారు రూ.8వేలు ఖర్చయిందని, తయారుచేసిన బైకు చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, లీటర్ పెట్రోల్ 40 కిలోమీటర్లు వస్తుందని, చిన్నచిన్న పనులకు కొద్దిపాటు దూరానికి ఎంతో ఉపయోగపడుతుందని అనిల్ అన్నారు. లక్షలాది రూపాయలు పలికే ఈ రోజుల్లో ఈ విధంగా అవసరాలకు ఉపయోగపడే ఈ బైక్ పనులకు ఉపయోగపడుతుందని అన్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు

కోటవురట్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో కొత్త తంగేడు గ్రామంలో శనివారం గౌరీ పరమేశ్వర ల ఊరేగింపు కార్యక్రమం వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆచారం వచ్చే అమ్మవారి ఇంటి నుంచి ఆడపిల్లను ఏ విధంగా అత్తవారింటికి పంపేటప్పుడు సారే రూపంలో గ్రామస్తులు ఎవరికి తోచిన విధంగా వారు ప్రసాదాలు తయారుచేసి ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో అమ్మవారి ఉత్సవాల సందర్భంగా పిల్లలు పెద్దలు నేర్చుకున్న కోలాటం విశేషం కాకట్టుకున్నాయ. ఇంత అద్భుతంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమంలోని కోలాటం గురువు గోవిందకు కృతజ్ఞతలు తెలియజేశారు. కోలాటం నేర్చుకునేటప్పుడు సహాయ సహకారాలు అందించిన సర్పంచ్ శివ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రశాంతంగా గ్రామసభ రైతుల అభిప్రాయాలను స్వీకరించిన ఆర్డీవో

నక్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం బుచ్చిరాజుపేట పంచాయితీ నల్లమట్టిపాలెంలో శనివారం సాయంత్రం నర్సీపట్నం ఆర్డీవో జయరాం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సర్వే నెంబరు 151-2లో వున్న భూమి పచ్చిక బయలుగా (22ఏ రికార్డుల్లో) రెవెన్యూ రికార్డుల్లో నమోదైవుంది. ఈ రికార్డుల నుంచి ఈ భూమిని తొలగించాలని గతంలో వరహా ఆక్వా ప్రతినిధుల దరఖాస్తు చేసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో జయరాం, తహశీల్దార్ నీరజ నేతృత్వంలో గ్రామ సభ నిర్వహించారు. రైతులు, పెద్దల నుంచి కొన్ని అభిప్రా యాలు సేకరించారు. పూర్వం నుంచి ఈ భూముల్లో పశువులను మేపుకునేవారమని కొందరు రైతులు చెప్పారు. తమ అభ్యంతరాలు, పూర్తి వివరాలు తెలియజేసేందుకు గ్రామస్తులు రెండు రోజులు గడువు అడిగారు. దీంతో ఆర్డీవో జయరాం గ్రామసభను వాయిదా వేశారు. ఇందులో ఆర్ఎస్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేటర్ దౌలపల్లి కుమార్తె వివాహానికి ముత్తంశెట్టి

భీమునిపట్నం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



సీనియర్ నాయకులు 4వ వార్డు కార్పోరేటర్ దౌలపల్లి కొండబాబు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహఉత్సవంలో కాసేపు నాయకులతో గడిపిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నియోజకవర్గంలో ఏ కార్యక్రమాలకైనా ఆహ్వా నం పలికితే ఎన్ని పనులు ఉన్నా వారు అని తప్పకుండా విచ్చేసి పాల్గొనే ప్రియతమ నేత అవంతి శ్రీని వాసరావుకి సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు.

## లచ్చుబుక్త రామారావుకు ఘన నివాళి

భీమునిపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



భీమిలి మండలం, లక్ష్మీపురం సర్పంచ్ కీర్తిశేషులు లచ్చుబుక్త రామారావు చిత్రపటానికి వారి స్వగృహంలో నివాళులర్పిస్తున్న మాజీమంత్రి భీముని పట్నం శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు, భీమునిపట్నం వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, జిఎన్ఎస్ కమ్యూనికేషన్ అధినేత గాడు అప్పలనాయుడు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను, గాడు తాతి నాయుడు, కరుభక్త అప్పలనారాయణ, రేఖవాణి పాలెం సర్పంచ్ సమ్మిటి శ్రీనివాస్‌రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వారు దేశం కార్యకర్తలు కాదు

మాడుగుల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మాడుగుల మండలం కింతలి గ్రామానికి చెందిన 24 కుటుంబాలు తెలుగుదేశం కార్యకర్తలు వైసీపీలో చేరాలని ప్రకటించడం విడ్డూరంగా ఉందని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీలో చేరిన వారిలో కేవలం నలుగురు మాత్రమే దేశం సానుభూతిపరులని నాయకులు కాదని చెప్పారు. మిగిలిన వారంతా వైసిపి సానుభూతిపరులేనని వారందరినీ ఉపముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీ వారంటూ కండువాలు కప్పించడం సరైనది కాదని కొందరు వ్యక్తులు ఉప ముఖ్యమంత్రిని తప్పుదారి పట్టించే విధంగా చేశారని వైసిపి సానుభూతిపరులను పథకాల పేరుతో మభ్యపెట్టి ఉపముఖ్య మంత్రి వద్దకు తీసుకెళ్లి ఈ విధంగా చేస్తున్నారని నిజానికి వారు ఎవరు తెలుగుదేశం పార్టీకి చెందిన వారు కాదని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు విధానాలకు స్వస్తి చెప్పి నిజానిజాలు చెప్పాలి తప్ప ఉన్నత స్థాయి వ్యక్తులను తప్పుపట్టించే విధంగా చేస్తున్న పనులు సరైన కాదని చాలా బాధాకరమని ఆయన అన్నారు

## పారిశ్రామికవేత్త అప్పారావు మృతికి పలువురు నివాళులు

ఆనందపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



పారిశ్రామికవేత్త, ఆనందపురం మండల వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు సోదరుడు మజ్జి అప్పారావు అకాల మరణానికి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావుతో పాటు పలు పార్టీ నాయకులు అప్పారావు భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ చేశారు. తర్లువాడ గ్రామంలో నివాసం వద్ద అప్పారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పారు. అప్పారావుకు ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి తీసుకొచ్చి తర్లువాడలో అప్పారావు భౌతికాయాన్ని ఉంచారు. అప్పారావు మృతి వైసిపి పార్టీకి తీరని లోటని మంచి మిత్రులను కోల్పోయామని వారి కుటుంబానికి శాసనసభ్యులు ధైర్యం చెబుతూ సానుభూతి తెలిపారు. అప్పారావును ఆఖరి చూపు చూడ్డానికి మూడు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల అధ్యక్షులు, నాయకులు భారీగా తరలివచ్చి భౌతికాయాన్ని సందర్శించారు.

## గ్రామీణ వైద్యుల సర్వ సభ్య సమావేశం

ఆనందపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేములవలసలో మండల సర్వ సభ్యుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అంశంగా మండలంలో ఉన్న ఆర్ఎంపి వైద్యులకు ప్రతి నెల రెండవ శనివారం ఐఎంఏ క్వాలిఫైడ్ వైద్యులతో శిక్షణా తరగతి నిర్వహిస్తున్నట్లు మండలశాఖ అధ్యక్షులు. పోతి రెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎజెండా, తీర్మానం సభ్యులు తీర్మానించగా సభకు అతిథిగా జోనల్ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి ఆమోదించినట్లు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోశా ధికారి పచ్చిపులుసు కనకారావు, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రామకోటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు. జి. రఘు, కాంచన తదితరులు పాల్గొన్నారు.

## సాయి, కృష్ణ విగ్రహాలు ఆవిష్కరించిన ధర్మశ్రీ

చోడవరం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రోలుగుంట మండలం నిండుగొండ గ్రామంలో నూతన నిర్మించిన ఆలయంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ కరణం ధర్మశ్రీ గుడి ప్రారంభోత్సవం చేసి సాయిబాబా, శ్రీకృష్ణ విగ్రహాలను ప్రతిష్ట చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామంలో ప్రజల ఐక్యతకు ఆధ్యాత్మికతకు దేవాలయలు ప్రతిరూపాలని నిత్యం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక సేవలో పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదమాంబ కాలనీలో హల్‌చల్ చేస్తున్న కోతులు

మాడుగుల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మాడుగుల మోదమాంబ కాలనీలో గత కొన్నాళ్లుగా కోతులు హల్చల్ చేస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇళ్లల్లోకి మేడలు పైకి చొచ్చుకు వచ్చి సామాన్లు బట్టలు చిందర వందర చేస్తూ ఆందోళనకు గురి చేస్తున్నాయి. పలువురు కోతులు బారినబడి గాయపడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. కాలనీ వీధుల్లో తిరుగుతూ ఆందోళనకు గురిచేస్తుండడంతో కోతులను చూసి కాలనీవాసులు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా కనిపిస్తుంది. ఇప్పటికే కోతుల నివారణకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు, పంచాయితీ వారు తగుశ్రద్ధ చూపి కోతులు బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## నేడు మాడుగుల చేరుకున్న ఏకశిలా ధ్వజస్తంభం

మాడుగుల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మాడుగుల గవరవీధిలో వేంచేసియున్న శ్రీ వైభోగ సీతారామాలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఏకశిల రాతి ధ్వజస్తంభం ఆదివారం ఉదయం మాడుగుల చేరుకోనుంది. ఇందుకు సంబంధించి ఉదయం ఏడు గంటలకు మాడుగుల బస్టాండ్‌లో ఏకశిలా ధ్వజస్తంభానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికి భాజా భజంత్రీలు భజనలు మందుగుండు సామాగ్రితో పురవీధుల్లో ఊరేగించి ఉదయం తొమ్మిది గంటలకు ఆలయానికి చేర్చుతారు. కాబట్టి పురప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ధ్వజస్తంభానికి స్వాగతం పలకాలని ఆలయ కమిటీ కోరింది. కాగా మార్చి ఒకటో తేదీ ఉదయం 7.25ని.కు రామాలయం వద్ద ఏకశిలా ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయనున్నారు. ఈ మేరకు ఈనెల 25 నుంచి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సత్సంగం ద్వారా ప్రజల్లో పెరుగుతున్న భక్తి విశ్వాసాలు

మాడుగుల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



సత్సంగం కార్యక్రమాల ద్వారా ప్రజలలో భక్తి విశ్వాసాలు భగవంతుని పట్ల ప్రేరణ, హిందుత్వం పట్ల అవగాహన కలిగించవచ్చని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆర్ నరసింహచారి చెప్పారు. శనివారం మాడుగుల మండలం జమ్మదేవిపేట గ్రామంలో జరిగిన సత్సంగం కార్యక్రమంలో పాల్గొని యువకులకు విద్యార్థులకు ముఖ్యంగా గ్రామ ప్రజలకు సత్సంగం ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా పాటల రూపంలోనూ కథల రూపంలోనూ ఉపన్యాసం రూపంలోనూ హిందుత్వం గురించి సమాజంలో నెలకొన్న పరిస్థితుల గురించి పరమతాలు అవలంభిస్తున్న విధానాల గురించి వివరించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ నిత్యం భగవంతుని పట్ల విశ్వాసంతో ప్రేరణతో కలిగి ఉండాలని సూచించారు. అలాగే మన సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడుకోవాలని ఆయన విజయం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నరసింహచారిని అభినందించి సత్కరించారు.

## చెరకు సీజన్లో తప్పని ట్రాఫిక్ జామ్

చోడవరం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



గోవాడ సుగర్స్ చెరకు క్రషింగ్ సీజన్ వచ్చిందంటే చాలు చోడవరం గోవాడ రహదారిలో నిత్యం రాకపోకలు స్తంభించిపోతుంటాయి. దీంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతుంటారు. అసలే ఇరుకు రోడ్డు కావడంతో ఇటు చెరుకులోడుతో వెళ్తున్న వాహనాలు ఎదురుగా చోడవరం వైపు వచ్చే వాహనాలు ఒకేసారి రావడంతో తప్పుకునేందుకు అవకాశం లేక గంటలు తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి. శనివారం కూడా చోడవరం నుంచి గోవాడ వెళ్లే రహదారిలో పెద్ద మధుం వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. చెరుకు బండి ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా రావడంతో రాకపోకలు కిలోమీటరు మేర రెండు వైపులా నిలిచి పోయాయి. పోలీసు వారు రంగ ప్రవేశం చేసి చర్యలు చేపడతానే తప్ప పరిస్థితి చక్కబడడం లేదు. కాబట్టి ఇకనుంచైనా ఇలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## లోక్ అదాలత్తో 1400 కేసులు పరిష్కారం

చోడవరం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



చోడవరం కోర్టుల సముదాయంలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో 1404 కేసులు పరిష్కారం అయ్యాయి. న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం సీనియర్ సివిల్ జడ్జిలో ఇన్‌చార్జ్ అయిన ఎస్. అరుణ శ్రీ, జూనియర్ సివిల్ జడ్జి డి.ఉమా దేవి వివిధ కేసులను పరిశీలించి కేసులు పరిష్కారానికి చర్యలు చేపట్టారు. వీటిలో 1243 క్రిమినల్ కేసులు 67 లేబర్ కేసులు 17 సివిల్ కేసులు 15 ఎంవిఓపి కేసులు ఒక ప్రాంసరీ నోటు కేసు పరిష్కారం అయింది. ఈ లోక అదాలత్ ద్వారా ఇరు వర్గాల వారు సమ న్వయంతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాదులు కక్షి దారులు పోలీస్ వారు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

చోడవరం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

చోడవరంలో గల శ్రీ స్వయంభు గౌరీశ్వరస్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 21వరకు జరిగే ఈ ఉత్సవాలు దేవాదాయ శాఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఈ నెల 16న స్వామివారి కళ్యాణం, 17న ఆస్థాన పూజ, 18న సదస్సు మహాశివరాత్రి వేడుకలు, 19 ఆస్థాన పూజ, 20న నాగవల్లి వసంతోత్సవం, 21న పుష్పాంజల సేవా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ శనివారం తెలిపింది.

# 16 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు



వార్త 6లో



మార్చి 14న మాడుగుల మోదకొండమ్మ తీర్థ మహోత్సవం

వార్త 8లో

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం 12 ఫిబ్రవరి 2023



## జీవితకాల స్వప్నం జగన్‌తో సాకారం

-1998 డీఎస్సీ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు

-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పాతికేళ్లుగా ఉద్యోగం కోసం నిరీక్షిస్తున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో 4534మంది అభ్యర్థులకు ఉద్యోగాలు రావడంతో వారి కుటుంబాల్లో వెలుగులు నిండాయి వారంతా టీచర్లుగా రాణించాలని ఉత్తమ విద్యార్థులను తయారు చేయాని కోరుకుంటున్నానని అన్నారు. సీఎం జగన్ చెప్పారంటే చేస్తారంతే ఈ విషయం రాష్ట్రంలో ఏ ఇంటి తలుపు తట్టి అడిగినా చెబుతారని ఆయన అన్నారు.

**ఆరోగ్యశ్రీతో బాలుడికి పునర్జన్మ:**

తిరుపతి శ్రీ పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయంలో వైద్యులు ఓ బాలుడికి గుండె మార్పిడి చికిత్స విజయవంతంగా నిర్వాహించారని బాలుడికి పునర్జన్మనిచ్చిన వైద్యులకు అభినందనలు తెలియజేస్తున్నానని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద 10లక్షలు విడుదల చేసి నిరుపేద గుండెకు మిగతా 8లో

# స్టీల్‌ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం

- 9మంది కార్మికులకు గాయాలు - నలుగురి పరిస్థితి విషమం...? - సీవో 37ఏ కన్వేయర్‌కు కింద ఉండే పుల్లీషెల్ విడిపోవడంతో చెలరేగిన మంటలు - క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు







విశాఖ క్రైం - ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో తొమ్మిది మంది కార్మికులకు గాయాలయ్యాయి. స్టీల్‌ప్లాంట్ ఆర్ఎంహెచ్‌పి (రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్)లో జరిగిన ప్రమాదంలో రెండు కన్వేయర్లు కొంతమేర దగ్ధమయ్యాయి. కార్మికుల నాయకుల సమాచారం మేరకు కర్మాగారంలోని సెంటర్ ప్లాంట్-2 విభాగానికి రా మెటీరియల్ సరఫరా చేస్తుండగా సీవో 37ఏ కన్వేయర్ కింద ఉండే పుల్లీషెల్ విడిపోవడంతో మంటలు చెలరేగాయి. ఈ మండల ఓఎస్ కన్వేయర్ -1 వరకు వ్యాపించాయి. ఈ సంఘటనలో సీవో 37 ఎ కన్వేయర్ సుమారు 80 మీటర్లు, ఓఎస్-1 కన్వేయర్ 40 మీటర్లు దగ్ధమైనట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే సిఐఎస్ఎఫ్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

**9 మంది కార్మికులకు గాయాలు...**

స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో 9 మంది కార్మికులు గాయపడ్డారు. వీరిలో జె.జయకుమార్ (34), బి.ఈశ్వర్ నాయక్ (36) అనిల్ దహివాల్ (55), సూరిబాబు (36), సిహెచ్ అప్పలరాజు (37) కె. శ్రీను (34), పోతయ్య (44), బంగారయ్య (30)లు గాయపడ్డారు. వీరిలో ఒక డిజిఎం, ఒక సీనియర్ మేనేజర్, ఇద్దరు టెక్నీషియన్స్, 5 గురు కాంట్రాక్ట్ కార్మికులుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. క్షతగాత్రులలో ఇద్దరు 80 శాతం, ఇద్దరికి 90 శాతం, ఒకరికి 60 శాతం గాయాలైనట్లు వైద్యులు పేర్కొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం బూడి




వార్త 8లో

## తెలుగు రాష్ట్రాల ఐటీ మంత్రుల భేటీ




8లో



## ఎంపీ ఎంవివి సత్యనారాయణ నివాసానికి విచ్చేసిన ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి శనివారం విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ నివాసానికి విచ్చేశారు. విజయసాయిరెడ్డికి ఎంపీ ఎంవీవీ సత ్యనారాయణ, ఆయన సతీమణి నాగజో ్యతి ఘన స్వాగతం పలికారు. ఇటీవల ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు శరత్‌చౌదరి-జ్ఞానిత వివాహం బెంగళూరులో జరిగింది. అనంతరం రిసెప్షన్ విశాఖపట్నంలో జరిగిన విషయం విదితమే కొన్ని అనివార్య కారణాల వల్ల రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి రెండు కార్యక్రమాలకు హాజరు కాలేకపోవడంతో శనివారం లాసన్స్ బే కాలనీలోని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసానికి విచ్చేశారు. నూతన వధూవరులు శరత్‌చౌదరి-జా ్ఞనిత విశాఖపట్నంలో అందుబాటులో లేనందున వీడియో కాల్ ద్వారా వారిని విజయసాయిరెడ్డి ఆశీర్వదించారు.



## మంగమ్మకు ఆర్థిక సహాయం అందించిన అక్కరమాని



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

ఆరిలోవ క్యూ 1 హాస్పిటల్‌లో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న యు.మంగమ్మ అనే బాధితురాలని విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు ఆమెను పరామర్శించి, ఈ సందర్భంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



8లో

## ఉక్కు క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి అమర్నాథ్

8లో




## విద్యుత్ సిబ్బంది చేతివాటం ?

- భారీ వృక్షం కొమ్మల్లో నుంచి వెలుగులోకి వచ్చిన బిల్డింగ్



8లో

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

- అనడానికి అనిల్ నిదర్శనం
- సొంతంగా తయారు చేసిన బైక్
- అందరి దృష్టి ఆ బైక్ పైనే...

వార్త 6లో

## పంటకు తగ్గ ప్రతిఫలం పొందినప్పుడే గిరిరైతు ఆర్థికంగా ఎదగగలరు

కలెక్టర్ సుమిత్ కుమార్



8లో

## వైభవంగా శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవం

కశింకోట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో గల శ్రీగౌరీపరమేశ్వరలు మహోత్సవం శనివారం కన్నుల వైభవంగా జరిగింది. స్థానిక శివాలయం వద్ద గల శ్రీగౌరీపరమేశ్వరుల ఆలయం వద్ద శనివారం ఉదయం నుంచి భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీగౌరీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఐటి. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంట్ సభ్యురాలు డాక్టరు బివి.సత్యవతి విష్ణుమూర్తి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీశ్వరరావు, మాజీ మంత్రి వర్యులు దాడి వీరభద్రరావు,దాడి రత్నాకర్,బిజెపి నాయుకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు, జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు,గొల్లవిల్లి శ్రీనివాసరావు,కాయల మురళి శ్రీగౌరీపరమేశ్వరులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి డిఎస్పీ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ ఎ.రవికుమార్, కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయ ణరెడ్డి,జె.నాగేశ్వరరావు, మునగపాక, అనకాపల్లి ఎస్సైలు సిబ్బంది గట్టి పోలీసు ఏర్పాటు చేశారు.

## వైసీపీతోనే రైతులకు ఇబ్బందులు

కశింకోట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



ఉత్తరాధ్ర జిల్లాల జీవనాడి సుజలస్రంతి ప్రాజెక్టు కోసం జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన విధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర బాధ్యుడు పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర భూములు భీడుభూములుగా మారుతున్నాయని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో పంటకాలువలు గ్రోయిన్‌లు మరమ్మత్తులు చేయకపోవడం వల్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైకాపా పాలనలో వ్యవసాయరంగం నిర్వీర్యం అవుతుందని ఆరోపించారు. కశింకోట మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో కలగా సోపేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తేదేపా నాయుకులు కాయల మురలి, ఉగ్గిన రమణమూర్తి, కరణం గోవింద, సిదిరెడ్డి శ్రీనివాసరావు పాల్గోన్నారు.

## రూ.7లక్షలు విలువైన అటవీ ఫలసాయం కొనుగోలు : బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో రూ.7లక్షలు విలువైన అటవీ ఫలసాయాన్ని శాండీ ఇన్‌స్పెక్టర్ బుచ్చిరాజు పర్యవేక్షణలో తమ సేల్స్‌మెన్లు, డీలర్లు సహకారంతో కొనుగోలు చేయడం జరిగిందని రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి తెలిపారు. అటవీ పలసాయం కొనుగోలుపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. శీకాయి, నల్లజీడి పిక్కలు, తానికాయలు, తిప్పతీగ, తేనెను కొనడం జరిగిందన్నారు. 20 రకాల అటవీ ఫలసాయాలను కొనడం జరుగుతుందని, సమీప జిసిసి డిపోకు ఫలసాయాన్ని తీసుకుని వెళ్ళాలని మేనేజర్ అన్నారు. బలిజిపాడు, కొమరాపురం, లోదొడ్డి, దోనెలపాలెం, రాజవొమ్మంగి, తాళ్ళపాలెం డిపోలు పరిధిలో ఫలసాయం కొనుగోలు జరిగిందని, ఉసిరిపప్పు కిలో రూ.90లు అని మేనేజర్ వెల్లడించారు. కార్యక్రమంలో మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌండెంట్ గౌరమ్మ, శాండీ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్ కలింకోట బుచ్చిరాజు, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, దళే మాతయ్యమ్మ, లోసుల లక్ష్మి, గంగ, బాలురెడ్డి, పార్వతి, అబ్బాయిరెడ్డి, చిన్నయ్య, మంగరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయ సమస్య వెంటనే పరిష్కారానికి కొత్త కార్యక్రమం : జెఇ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఏపిఇపిడిసియల్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన వెంటనే పరిష్కరించడానికి సర్వీసు ఇన్యూమరేషన్ అనే కొత్త కార్యక్రమాన్ని చేపట్టినట్లు జూనియర్ ఇంజనీర్ సురేష్‌కుమార్ శనివారం తెలిపారు. రాజవొమ్మంగి, జెడ్డంగి గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్థంబాలకు నెంబర్లను నమోదు చేసామన్నారు. ప్రతీ స్థంబంపైన ఎన్ని సర్వీసులు ఉన్నాయనే వివరాలను తమ సిబ్బంది సర్వే చేసారన్నారు. ఈవివరాలన్నీ ఆన్‌లైన్ చేస్తామన్నారు. బిల్లులు వసూలు చేయడానికి కూడా ఈ నెంబరు దోహదపడుతుందని సురేష్‌కుమార్ వెల్లడించారు. తమ సిబ్బంది సర్వేని వేగవంతంగా పనిచేసారని తెలిపారు.

## జనసేనలో పలువురు చేరిక

చోడవరం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



చోడవరం నియోజవకర్గం చోడవరం మండలం అంబేరుపురం గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాడి వెంకట అప్పారావు చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీఎస్ఎన్‌రాజు సమక్షంలో పార్టీనాయకులు అల్లం రామప్పరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ప్రస్తుతం వీరు అంబేరుపురం పంచాయితీ బోర్డు సభ్యులుగా ఉన్నారు. గతంలో ఎంపిటీసీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. వైసీపీ ప్రభుత్వ విధానాలు, స్థానిక వైసీపీ నాయకుల రాజకీయాలు నచ్చక జనసేన పార్టీ ఆశయాలు, స్థానికంగా జనసేన పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలు, కార్యక్రమాలు పట్ల ఆకర్షితులై జనసేనలో జాయిన్ అయ్యారని భవిష్యత్తులో జనసేన పార్టీ విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ అప్పారావు పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరినట్టు అయిందని భవిష్యత్తులో వారి సేవలు పార్టీ పూర్తిస్థాయిలో వినియోగించుకుంటామని అలాగే వారికి పార్టీ ఎల్లప్పుడు అండదండలుగా ఉంటుందని పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూలు నాయుడు, కర్రి రమేష్, నరవ సరోజిని, కరణం రామకృష్ణ, నీల మహేష్, వేణు, జాని, డీఎస్‌నాయుడు, మంగ, శ్రీను, గణేష్, తుమ్మపాల రమేష్, వరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మీయ అభినందన

### మర్యాద పూర్వక భేటీ

ఏయూ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



జెఎన్‌టీయూ గురజాడ విజయనగరం విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులైన ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు కె వెంకట సుబ్బయ్య మర్యాద పూర్వకంగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో భేటీ అయ్యారు. ఆయన కార్యాలయంలో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నూతనంగా వీసీగా నియమితులైన వెంకటసుబ్బయ్యను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అభినందించారు.

## స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో హోమం

చోడవరం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో సంకటహరచతుర్థి సందర్భంగా శ్రీ లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, మహేష్, ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో ఈ హోమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గోపవరం ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

కొయ్యూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండలంలోని బిట్టిపాడు పంచాయితీ గోపవరంలో శనివారం నిర్వహించిన ఉచితమెగావైద్యశిబిరానికి విశేష స్పందనలభించింది. నర్సీపట్నం శ్రీసాయిసంజీవని హాస్పిటల్ వైద్యనిపుణులు సుర్యనారాయణబాబు మండల మగ్‌రెడ్డి నిపుణుల వారిచే సౌజన్యంతో దొంగరుంపంచాయితీ బిడిజనులపాలొప్పారావు, ఉపసర్పంచ్ పాడిరాజలక్ష్మి, గంగి, అప్పన్నదొర, ఆశాలక్ష్మి తదితరుల నేతృత్వంలో ఈ వైద్యశిబిరంలో చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన సుమారు 120మంది వివిధరోగులు పాల్గొని వైద్యపరీక్షలు,మందులు ఉచితంగా పొందారు. కాగా వైద్యనిపుణులు సుర్యనారాయణబాబు, సిబ్బంది తులసి, సుష్మిత, ప్రసాద్ తదితరులను స్థానికప్రజా ప్రతినిధులు, ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో పొట్టుదొర, నాగరాజు, మల్లేశ్వరరావు, వెంకటేష్, బుజ్జబ్బాయి తదితరులు పాల్గొని సహాయసహకారాలు అందించారు.

## అధైర్యపడకండి.. అండగా ఉంటా..

### బాధిత కుటుంబానికి అరకు ఎంపి గొడ్డేటి మాధవి ఓదార్పు

కొయ్యూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



అధైర్యపడకండి, అండగా ఉంటానంటూ అరకుఎంపీ గొడ్డేటిమాధవి ఓ బాధితకుటుంబాన్ని ఓదార్చారు. పాడేరు నియోజకవర్గం దామనాపల్లి పంచాయితీకి చెందిన జీవీఎంసి ఉద్యోగి అరకు ఆనందరావు విశాఖపట్నం కెజిహెచ్‌లో మృతిచెందిన విషయం తెలుసుకున్న అరకుఎంపీ మాధవి శనివారం హుటాహుటిన కెజిహెచ్ చేరుకుని ఆనందరావు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం స్వయంగా ఎంపి మాధవి అంబులెన్సు ఏర్పాటుచేసి ఆ మృతదేహాన్ని స్వగ్రామం తరలించేందుకు చొరవ తీసుకున్నారు. అనంతరం ఎంపీమాధవి ఆనందరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, మానసికంగా అండగా ఉంటానని ఆమె బాధితకుటుంబానికి ధైర్యం చెప్పారు.

## పంటకు తగ్గ ప్రతిఫలం పొందినప్పుడే గిరి రైతు ఆర్థికంగా ఎదగగలడు : కలెక్టర్

హుకుంపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పంటకు తగ్గ ప్రతిఫలం పొందినప్పుడే గిరి రైతు ఆర్థికంగా ఎదగగలడని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. శనివారం తడిగిరి పంచాయితీ పరిధిలో గలన్ని గ్రామాలను పర్యటించి ప్రతి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ పిప్పలు మిరియాలు తదితర పంటలు పంటలు పండించి శ్రమకు తగ్గ ప్రతిఫలం పొందేటట్టు అమ్మకాలు సాధించినాడే ఆర్థికంగా నిలదొక్కు కోగలుగుతారని అన్నారు. గ్రామాలలో వచ్చిన దళారి వ్యాపారస్తుల మాయ మాటలు నమ్మి వారు ఉచ్చులో పడిమోసపోకుండా నేరుగా పంటలను అమ్ముకోవాలన్నారు. పండిస్తున్న కాఫీ పంటలో పార్చ్ మెంట్ రకం కిలో రూ.280 వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసేటట్టు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే పూర్తిస్థాయిలో విద్య వైద్యం అందుతున్నది లేనిది గిరిజనుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది పూర్తి పూర్తి సేవలు గిరిజనకు అందిస్తున్నారా లేదా అని ఆరాతీశారు. తమ గ్రామాలలో ఎటువంటి సమస్య తలెత్తిన నేరుగా తన వద్ద ప్రస్తావించాలని ఆయన కోరారు. ముల్లు మెట్ట గ్రామస్తులు సమస్యలు ప్రస్తావించగా 13వ తేదీ సోమవారం లిఖితపూర్వకంగా రాసి తమను కలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాఫీ సబ్సిస్టెంట్ దాల్ నాయుడు లైజన్ వర్కర్లు శ్రీను బుజ్జిబాబు నాగేశ్వరరావు మల్లేశ్వరి శ్రీధర్ సుబ్బారావు, వాలంటరీ కమల అప్పలమ్మ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది చేతివాటం?

### భారీ వృక్షం కొమ్మల్లో నుంచి వెలుగులోకి వచ్చిన బిల్డింగ్

పాయకరావుపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఓ వ్యాపారవేత్త కడుతున్న నూతన బిల్డింగుకు మెయిన్ రోడ్‌పై భారీ వృక్షం అడ్డు వచ్చింది. ఈ వృక్షానికి నాలుగు అడుగుల సైజులో ఉన్న భారీ కొమ్మలు ఆ బిల్డింగ్‌కు అడ్డం వచ్చి బిల్డింగ్ రూపురేఖలు కనిపించడం లేదు. కాగా వ్యాపార లావాదేవీలు జరిగేటప్పుడు వాహనాలు రాకపోకలకు ఈ చెట్టు కొమ్మలు అడ్డంగా ఉన్నాయి. వాస్తవానికి ఆర్ అండ్ బి అధికారులు పర్మిషన్ తీసుకుని చెట్టు పూర్తిగా నరికి వేసుకోవచ్చు. కానీ ఈ బిల్డింగ్ యజమానులు ఆర్ అండ్ బి అధికారులతో పెట్టుకుంటే ప్రాసెస్ ఎక్కువగా ఉంటుంది. డబ్బులు కూడా ఎక్కువగా అవుతాయనే ఉద్దేశంతో విద్యుత్‌శాఖ అధికారులను పట్టుకున్నారు. చెట్టు కొమ్మలు పడి విద్యుత్ వైర్లు తరచూ తెగపడిపోతున్నాయని, కొత్త బిల్డింగ్ యజమానితో పాటు మిగిలిన పక్కన బిల్లింగ్ యజమానులు విద్యుత్ శాఖకు ఓ పథకం ప్రకారం ఫిర్యాదు చేశారు. దీంతో విద్యుత్ శాఖ తమ చేతిలో ఉన్న నిబంధనలు అన్ని ఉపయోగించి విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న కొమ్మలతోపాటు బిల్డింగుకు అడ్డంగా ఉన్న కొమ్మల సైతం తీసివేశారు. అప్పటివరకు చెట్టుకొమ్మల మధ్యలో కనీకనిపించిన బిల్డింగ్ ఒక్కసారిగా రోడ్డు మీదకు కొట్ట వచ్చినట్లు కనిపిస్తోంది. ఈ చెట్టు నరికివేత వెనుక బిల్డింగ్ యజమానికి విద్యుత్‌శాఖ సిబ్బందికి కొన్ని ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు అందువల్లే భారీ వృక్షానికి ఉన్న భారీ కొమ్మలు తొలగించినట్లు తెలుస్తోంది. విద్యుత్ శాఖ ఏఈ ఎలాంటి అవినీతి జరగలేదని చెబుతున్న బిల్డింగ్ యజమాని చేతివాటంతో విద్యుత్‌శాఖ సిబ్బంది ఈ పని చేశారని ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో ఉన్నత విద్యుత్ శాఖ అధికారి ఏ విధంగా స్పందిస్తారో మరి.

## మెయిన్ రోడ్ విస్తరణ దిశగా అడుగులు వేస్తున్న అధికార పార్టీ, ప్రభుత్వ అధికారులు

### మెయిన్ రోడ్డు విస్తరణపై మరో మూడు రోజుల్లో ఎమ్మెల్యే గొల్ల, పంచాయితీ పాలకవర్గంతో సమావేశం - నర్సీపట్నం ఆర్డిఓ జయరామ్ వెల్లడి -అదే రోజు రోడ్డు చిల్లర వర్తక సంఘంతో మాట్లాడి సమస్య పరిష్కరించే దిశగా అడుగులు

పాయకరావుపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మెయిన్ రోడ్డు విస్తరణపై మూడు రోజుల్లో ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆధ్వర్యంలో పంచాయితీ పాలకవర్గంతో సమావేశం నిర్వహించి ఈ సమావేశంకు చిల్లర వర్తకుల సంక్షేమ సేవా సంఘాన్ని ఆహ్వానించి వారితో మాట్లాడనున్నట్లు ఆర్డిఓ జయరాం చెప్పారు. పాయకరావుపేట మెయిన్ రోడ్డు ప్రతి ఒక్కరి సమస్యగా భావించి విస్తరణకు అందరూ సహకరించాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రోడ్ మార్జిన్ చిల్లర వర్తకల సంక్షేమ సంఘం కూడా మానవతా దృకృథంతో తమ వంతు సహకారం అందించే ముందుకు రావాలని కోరారు. మెయిన్ రోడ్డు విస్తరణ పై ప్రజల్లో చైతన్యం రావడంతో ఇటు అధికార పక్షం అటు ప్రతిపక్షం ప్రభుత్వ అధికారుల్లో స్పందన మొదలైంది. ఈ నేపథ్యంలో ఆర్డిఓ నిర్వహించే సమావేశంలో పలు అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా రోడ్డు విస్తరణ అడ్డంకిగా మారిన చిల్లర వర్తకుల సంక్షేమ సంఘం సమస్య ఏ విధంగా పరిష్కరించాలి అనే దానిపై ప్రధానంగా చర్చ జరగనుంది. చిల్లర వర్తకలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎలా చేయాలి, వారి వ్యాపారానికి అనుకూలంగా ఉన్న ప్రదేశాల్లో స్థలం కేటాయించాలా, అలాంటి అనుకూలమైన ప్రభుత్వం ఎక్కడ ఉంది, అనేదానిపై చర్చించనున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఆర్ అండ్ బి స్థలంలో బడ్డీ కొట్టులను తొలగించి రోడ్డు మార్జిన్ విస్తరణ పనులు పూర్తయిన తర్వాత తిరిగి అదే ప్రదేశంలో బడ్డీలకు బదులు సంచార బళ్ళు పెట్టుకొని ఏ రోజు కా రోజు సంచార బళ్ళు తమ తమ ఇళ్లకు తీసుకువెళ్లే విధంగా చేస్తే బాగుంటుందా అనే ఆలోచన కూడా అధికారి యంత్రాంగం చేస్తున్నట్లు తెలిసింది. ఏదో ఒక రూపంలో రోడ్డు మార్జిన్ చిల్లర వర్తకుల సంక్షేమ సంఘానికి ప్రభుత్వ పరంగా హామీ ఇచ్చి మెయిన్ రోడ్డు విస్తరణ పనులు సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఎఫ్ఎంబి ప్రకారం ఇటీవల రెవెన్యూ అధికారులు మెయిన్ రోడ్డు హద్దులు నిర్ణయించిన విషయం తెలిసిందే. రెవిన్యూ అధికారి లెక్కల ప్రకారం మెయిన్ రోడ్డు పొడవు 1.9 కిలోమీటర్లుగా ఉంది. ప్రస్తుతం మెయిన్ రోడ్డు విస్తరణ రూ.5 కోట్ల నిధులు రెడీగా ఉన్నాయి. అవసరం అయితే మరిన్ని నిధులు ఇచ్చేందుకు ఉడా అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. రెవెన్యూ అధికారులు పెట్టే ప్రపోజల్స్‌కు రోడ్డు మార్జిన్ చిల్లర వర్తకుల సంక్షేమ సంఘం అంగీకరించకుండా తోక ముడిస్తే ఏం చేసి మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి అనే ప్రత్యామ్నాయ ఆలోచన కూడా ఎమ్మెల్యే సహకారంతో అధికారులు చేసేందుకు సిద్ధం అయ్యే అవకాశాలు లేకపోలేదు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం పరిధిలోగల కె.కోటపాడు మండలం గొండుపాలెం గ్రామంలో నిర్మించనున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శనివారం భూమి పూజ నిర్వహించారు. స్థానిక గ్రామస్తుల సహాయ సహకారంతో నిర్మించిన ఈ ఆలయానికి తాను తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

## మార్చి 14న మాడుగుల మోదకొండమ్మ తీర్థ మహోత్సవం

మాడుగుల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత ఈ ప్రాంత ఇలవేల్పు శ్రీ మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం మార్చి 14న నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశం చర్చించి మార్చి 14వ తేదీన తీర్థ మహోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తీర్థ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకులు

అరకులోయ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



ఏజెన్సీలో గిరిపుత్రుల మధ్య కుల మతాలను రెచ్చగొట్టే విదంగా కావాలనే కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మెసేజ్ రూపంలో కొన్ని గ్రూపుల్లో పెడుతున్నారని, అటువంటి వారిని తక్షణమే గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రశాంతత కలగజేసేలా చూడాలని కోరుతూ శనివారం తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం లీగ్ సెల్ అధ్యక్షుడు జె కె రత్న రాజు ఆధ్వర్యంలో మాజీ ఉప ఎంపిపి పొద్దు అమ్మన్న, నాయకులు కూన రమేష్, యువ నాయకులు కిల్లో శ్యాం కుమార్, సాయిరాం, రమేష్ తదితరులు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ టీడీపీ యువ నాయకుడు కిడారి శ్రావణ్ కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కావాలనే కొంత మంది ఇటువంటి మెసేజ్ లు పెడుతున్నట్లు వారు చెప్పారు. రాజకీయ నాయకుల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు జరిపి సమాజంలో అలజడులు సృష్టించి ప్రశాంత్ కిశోర్ ఆలోచనలకు అనుగుణంగా సంఘ విద్రోహ చర్యలకు పూనుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, ఏజెన్సీలో గిరిపుత్రుల మధ్య కుల మత ఘర్షణలు తలెత్తకుండా ప్రశాంతత కలగజేసేలా చూడాలని కోరినట్లు వారు తెలిపారు. పోలీసులకు పిర్యాదు చేసిన వారిలో మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## విశాలాక్షిసమేత నాగలింగేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ

కొయ్యూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలోని ఎం.మాకవరంలో శుక్రవారం విశాలాక్షి సమేత నాగలింగేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగవైభవంగా సాగింది. ఈ సంధర్భంగా వేదపండితులు వి.భద్రాద్రిరాముడు ఆధ్వర్యంలో హోమా లు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయప్రాం గణంలో ధ్వజస్థంభాన్ని ఏర్పాటుచేసారు. అలాగే నవగ్రహవిగ్రహాలను ప్రతిష్టించారు. భక్తిపారవశ్యంతో శివపార్వతుల కళ్యాణం జరిపించారు. పండగలా సాగిన ఈ విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాలనుండి పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉత్సవకమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

## తెలుగు రాష్ట్రాల ఐటీ మంత్రుల భేటీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే మంత్రులకు కాస్త ఆటవిడుపు లభించింది. హైదరాబాదులో శనివారం జరిగిన ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ కార్ రేసులలో తెలుగు రాష్ట్రాల ఐటీ మంత్రులు హాజరయ్యారు. ఏపీ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఒకే వేదిక మీద కలుసుకున్నారు. వీరిద్దరూ కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ హైదరాబాదులో ఇటువంటి రేసులు జరగటం ముదాహవమని అన్నారు. ప్రపంచ స్థాయి కలిగిన రేసులు ఇక్కడ జరగడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం అని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఆంధ్ర ప్రాంత ప్రజల పాత్ర ప్రముఖమైనదని అన్నారు. హైదరాబాదుకు దీటుగా ఆంధ్రప్రదేశ్లో కూడా ఇటువంటి రేసులు నిర్వహిస్తామని అమర్నాథ్ చెప్పారు.

## అనారోగ్యంతో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మృతి

### కుటుంబాన్ని పరామర్శించి అంతక్రియలకు ప్రభుత్వం నుంచి 25 వేలు అందజేసిన సిఐ అశోక్ కుమార్

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త





గూడెంకొత్తవీధి మండలం సీలేరు పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పాంగి జగత్ రాయ్ అనారోగ్యంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి చికిత్స పొందుతూ శనివారం మరణించారు. 1984లో పోలీసు ఉద్యోగానికి ఎంపికై 39సం.గా పోలీసు డిపార్ట్‌మెంట్‌కి ఎంతగానో సేవలందించారు. ఆయన ఆకస్మిక మరణం పోలీసు శాఖకు తీరనిలోటని ఇబ్బంది తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ కుటుంబాన్ని సందర్శించి భరోసాని కల్పించారు. ప్రభుత్వం నుండి అంత్యక్రియలకు రూ.25వేల నగదు సహాయాన్ని అందజేసి వాహనం ఏర్పాటుచేసి పార్థివ దేహాన్ని వారి స్వగ్రామానికి పంపించే ఏర్పాట్లు చేశారు. ఆయన సేవలు కొనియాడలేనివని మంచి మనసుని కోల్పోయామని సిఐ అశోక్ కుమార్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉక్కు క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి అమర్నాథ్

### -మెరుగైన వైద్య సహాయం అందించాలని డాక్టర్లకు ఆదేశం

### -అవసరమైతే ముంబై తరలించేందుకు కూడా ఏర్పాట్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్-2 విభాగంలో శనివారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్థానిక సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పరామర్శించారు. ఆయన రోగుల వద్దకు వెళ్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాద తీవ్రతను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులు అందరికీ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ క్షతగాత్రులకు ప్రాణాపాయం లేదని ఇద్దరు, ముగ్గురికి 50 నుంచి 65 శాతం, మిగిలిన వారికి 20 నుంచి 25 శాతం కాలిన గాయాలు అయ్యాయని చెప్పారు. వైద్య సహాయ విషయంలో ఎటువంటి తారతమ్యాలు లేకుండా చూడాలని ప్లాంట్ అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైతే మరింత మెరుగైన వైద్య సహాయం అందించేందుకు ఎయిర్ లిఫ్ట్ ద్వారా ముంబై తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని ఈ మేరకు ముంబైలో సంబంధిత వైద్యులతో కూడా మాట్లాడినట్లు మంత్రి అమర్నాథ్ చెప్పారు. ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించనున్నామని అమర్నాథ్ తెలియజేశారు. కార్మికుల భద్రత విషయంలో రాజీ పడేది లేదని ఆయన అన్నారు. అనంతరం బాధిత కుటుంబాలను మంత్రి అమర్నాథ్ కలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. మంత్రి అమర్నాథ్ వెంట ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు ఉన్నారు.

## అధిక ప్రయోజనాలను అందించే దిశగా బిఎస్ఎన్ఎల్

జి.మాడుగుల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ప్రభుత్వ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కొత్త నిర్ణయం తీసుకుంది. అధిక ప్రయోజనాలను అందించే దిశగా బిఎస్ఎన్ఎల్ కొత్త చర్యలను తీసుకుంది. 1000 పైగా టీవీ ఛానల్స్‌ను వీక్షించే అద్భుతమైన సదుపాయాన్ని అందుకోనున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్, సిటీ ఆన్లైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌తో జతగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్ సర్వీస్‌లను తీసుకొచ్చింది. ఈ సర్వీస్‌ల ద్వారా ఒకే కనెక్షన్ పైన బ్రాండ్ బ్యాండ్, టీవీ ఛానల్స్‌ను పొందవచ్చు. ముందుగా, బిఎస్ఎన్ఎల్ ఈ ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్ సర్వీస్‌లను ఉల్కా టీవీ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పరిసర ప్రాంతాల్లో శ్రీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు వారు అది తక్కువ ధరలకే, నాణ్యమైన వస్తువులతో అందించింది. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## జగన్ పాలనకు దేశమంతా ప్రశంసలు : శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

జి.మాడుగుల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పాలనకు దేశమంతటా ప్రశంసలు లభిస్తున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కూడా అమలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం సంతోషదాయకమని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం పెదలోచలి గ్రామ సచివాలయం పరిధిలోని బుర్రతాడే, చిన్న సంగం, సందుగుల, సాకిరేవు గ్రామాల్లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 140 గడపలను ఎమ్మెల్యే శనివారం సందర్శించారు. గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. దానిలో భాగంగా ఈ మూడేళ్లన్నరేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి గణాంకాలతో సహా వివరించారు. అర్హత ఉండి ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందనటువంటి వారి జాబితాను సేకరించి వాళ్ళు ఏ విధంగా ఈ పథకాలను పొందగలుగుతున్నారన్న విషయాలపై అవగాహన కల్పించారు. అటువంటి వారికి గ్రామ సచివాలయ సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు వెళుతున్న తరుణంలో వివిధ పార్టీలకు చెందినటువంటి వ్యక్తులు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొందడం. ఆ విషయం తనకు తెలియజేయడం చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి విజన్, సంక్షేమ పాలన ఎంత ఉత్తమంగా ఉందో అర్థం అవుతుందని ఆమె పేర్కొన్నారు. చెప్పడమే కాదు చేసి నిరూపించారని ప్రతిపక్ష పార్టీలకు చెందినటువంటి వ్యక్తులే తమకు ఈ ప్రభుత్వంలో మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడం చూస్తుంటే నిజంగా సంతోషమేసిందని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి ఉత్తమ ప్రభుత్వాన్ని కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉందని మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలే స్వయంగా చెబుతున్నారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోడికి చిన్నకుమారి, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల ప్రెసిడెంట్ మత్స్య కొండం నాయుడు, లువ్వా సింగి ఎంపిటిసి గబ్బాడి సన్యాసిదొర, కోడాపల్లి సర్పంచ్ వెంకటరమణ, సింగర్భ ఎంపిటిసి పాంగి చిట్టిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ బట్టి కొండబాబు, మండల కన్వీనర్లు బోడిగి ఉమా కళ్యాణ్, శివలింగం నాయుడు, టి.వరలక్ష్మి, గృహ సారథి ఎం.శ్రీను వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

### - జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఆనందపురం మండలం తంగిడిబిల్లీలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 690 ఎకరాలలో 16,800 ఇళ్ళు నిర్మించి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం 1200 ఇళ్ళు మ్యాపింగ్‌తో పాటు ట్యాగింగ్ కూడా పూర్తి అయ్యిందని, 6000 ఇళ్లకు పింత్ బీమ్ వరకు పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన ఇళ్ళు లబ్ధిదారులకు మ్యాపింగ్ ట్యాగింగ్ చేసి ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఇళ్ళు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఇళ్ళు నిర్మాణ పనుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, నాణ్యత పరిమాణాలు పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్‌కు కావల్సిన మౌలిక వసతులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 11 బోర్లు పనిచేస్తున్నాయని, ఇంకా ఏడు బోర్లు ఏర్పాటు చేయవలసి ఉందని బోర్ల నుంచి నీటి పరిమాణం తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రాజెక్టు డైరెక్టర్ (యుసిడి) పాపునాయుడు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, హౌసింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితకాల స్వప్నం జగన్‌తో సాకారం

7వపేజీ తరువాయి

ఊపిరి పోసిందని అన్నారు.

### జగనన్న గోరుముద్దలో రాగిజావ

మర్చి నుంచి జగనన్న గోరుముద్దలో అదనంగా రాగిజావ అందించనున్నారని ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి ట్రస్టుతో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. 6వ తరగతి, అపై తరగతి గదుల్లో ఇంటరాక్షన్ ప్లాట్ ప్యానల్లు ఏర్పాటు చేయనున్నారని అన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి 30,230 తరగతి గదుల్లో ఈ సౌకర్యాలు కల్పించనున్నారని అన్నారు. నాడు-నేడు తొలిదశలోని సమారు 15,000 స్కూళ్లలో ఈ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సింహాద్రినాథుని దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం, ప్రభాతవార్త



సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ హానర్ బుల్ జస్టిస్ కె.సురేష్‌రెడ్డి జడ్జ్ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు రమణాచార్యులు ఆలయ ఇన్స్‌పెక్టర్ కనకరాజు, పిఆర్ఓ నాయుడు పర్యవేక్షకులు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభముతో ఆహ్వానించారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ ఇన్స్‌పెక్టర్ కనకరాజు స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రజకుల బల్లల పండుగలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పూర్వం నుంచి వస్తున్న ఆచారాలను ఆదరిస్తూ రజకులకు తమ కుల దైవమైన మహా శివుడు, వీరభద్రుడుని కొలుస్తూ బల్లల పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా



శనివారం ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద గల రజకులరేవులు స్థానికంగా ఉన్న 14, 24 వార్డులు పరిధిలోని గల రజక సంఘాల కనకమహాలక్ష్మీ రజక సేవా సంఘం, లావతల్లి రజకుల సంఘం శ్రీరామ రజక సంఘం, శ్రీవెంకటేశ్వర రజక సంఘం, ఆంజనేయ రజక సంఘం, బాలగణపతి రజక సేవా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కోడూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో బల్లల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకు ముఖ్యఅతిధులుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాక్సర రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, రజక సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రతిభను గుర్తించి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా గెలిపించండి

## స్వతంత్ర అభ్యర్థి -ఈర్లె శ్రీరామమూర్తి



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అన్ని రంగాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన విద్యావంతుడైన తనకు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయం చేకూర్చాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యోగ సంఘాల, బీసీ సంఘాల నాయకులు ఈర్లె శ్రీరామమూర్తి పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టుక నుంచి ఒక క్రమశిక్షణ గల నాయకునిగా పార్టీలో కొనసాగుతుండగా తనకు వచ్చిన రాజకీయ అవకాశాలను జిల్లాలో ఉన్న సీనియర్ నాయకులు అయ్యన్నపాత్రుడు అడ్డుకున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం అన్ని విధాల తనకు పదవులను కల్పించడానికి కృషి చేసినప్పటికీ ఆయ్యన్నపాత్రుడు వ్యక్తిగత కక్షతో పార్టీకి వ్యతిరేక సంకేతకాలు పంపి తన రాజకీయ జీవితంలో ఎటువంటి పదవులు రాకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధన బలంతో ముదుకు వస్తున్న సామాన్యుడని ఆయిన తనకు మొట్టమొదటి ప్రాధాన్యాత ఓటును వేసి గెలిపించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అవుట్ సోర్సింగ్, తాత్కాలిక ఉద్యోగుల భద్రత కోసం, రైతు సమస్యల కోసం ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సమస్యల కోసం శాసనమండలిలో ప్రజల తరపున గొంతెత్తి పోరాడుతున్నాని తెలిపారు. 40ఏళ్లుగా వివిధ ఉద్యోగ సంఘాలకు ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా అనేక పదవులు చేస్తూ నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘాల మాజీ అధ్యక్షులు గొర్లె అప్పలనాయుడు, చోడవరం మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ చైర్మన్ ఏవిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలాక్స్ స్కూల్‌లో క్యాన్సర్ రోగుల కోసం హెయిర్ డొనేషన్ డ్రైవ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

వైజాగ్ లేడీస్ సర్కిల్ 201, వైజాగ్ రౌండ టేబుల్ 77, పోలాక్స్ స్కూల్‌తో కలిసి వైజాగ్‌లోని కోకు సెలూన్ పార్టనర్‌గా, చెన్నైలోని ఆద్యర్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాన్సర్ రోగుల కోసం హెయిర్ డొనేషన్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్ రాజా బ్లడ బ్యాంక్ మెడికల్ డైరెక్టర్ ఎ.సుగంధి, వారి జుట్టును దానం చేసిన పోలాక్స్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు. వారికి క్యాన్సర్, క్యాన్సర్ రోగులకు వారి సంజ్ఞ యొక్క ప్రాముఖ్యత గురించి వారికి అవగాహన కల్పించారు. మొత్తం 57 మంది విద్యార్థులు, పెద్దలు ఒక్కొక్కరు 7 నుంచి 14 అంగుళాల జుట్టును దానం చేశారు. విఎల్‌సి 201 ద్వారా ముందస్తుగా తీసుకున్న పిల్లలకు తల్లిదండ్రుల అనుమతితో, వైజాగ్ లేడీస్ సర్కిల్ 201 చైర్‌పర్సన్ శ్వేతాజోషి, అమ్మాయిలు తమ విలువైన సహకారాన్ని ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్వీట్ ఇండియా నుంచి స్నాక్ బాక్స్‌లను తెప్పించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన పోలాక్స్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ రజనీ చిత్ర, కోకు యాజమాన్యం శ్రావ్య కూచిపూడికి కృతజ్ఞతలు తెలిపారు.


# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య అనుబంధ విద్యాలయం డివైన్‌టచ్ పాఠశాల 12వ వార్షికోత్సవం నగరంలోని వుడాచిల్డ్రన్స్ ఎరీనాలో శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా డిఐజి ఆఫ్ పోలీస్ విజయ్‌కుమార్, దిశ పోలీస్‌స్టేషన్ ఎసిపి సిహెచ్.వివేకానంద హాజరై కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగాచదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలతో కూడిన విద్యను నేర్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నేహాదాస్ సభనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సంస్కారంతో కూడిన విద్యనున అభ్యసించినట్టయితే ఆ విద్యార్థులు సమాజంలో ఉత్తమ విద్యార్థులుగా రాణిస్తారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్‌పై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ అధ్యక్షులు సాంబాదాస్ ప్రభూజీ, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ పి.విశ్వేశ్వరరావు, న్యాయవాది కనకరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఇదిలా ఉండగా కార్యక్రమం యావత్తూ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ముచ్చటైన ఆహ్వాన పలుకులతోను, అతిధుల వివరాలను తెలపడం, వారు చేస్తున్న విధి నిర్వహణలో చేపడుతున్న విశేష కృషిని తెలియచేస్తు చేసిన వాఖ్యానం అందరిని ఆకట్టుకుంది. ముఖ్యంగా నర్సరీ నుంచి 7వ తరగతి వరకు వివిధ విభాగాలుగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పలు విభాగాల్లో ప్రదర్శించిన పలు నృత్యాంశాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి అతిధుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మెడల్స్, బహుమతులు అందచేసారు.

# శ్రీపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 55వ వర్ధంతి



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పద్మనాభం మండలం ఆవరణలో బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ ముందుగా దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాత్మత మానవవాద సిద్ధాంత రూపకర్త దీన్ దయాల్ అని అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ స్థాపనలో కృషిచేసి అధ్యక్షుడిగా వ్యవహరించారు. హిందూ భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి సంఘ విస్తరణ కోసం విద్యకు స్వస్తి పలికారు. రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను స్వదేశ్ అనే దినపత్రికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మెంబర్ అప్పాడ అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శులు పాలూరి కృష్ణారావు, మహంతి అప్పలరమణ, హంస, మహేష్, కర్రి ఈశ్వరరావు, పడాల శ్రీను, గౌరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో పార్టీ కార్యక్రమాలు వివరించండి

## -కన్వీనర్లు, గృహసారథుల శిక్షణ తరగతులు : గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి



అగనంపూడి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

ప్రజల్లో పార్టీని కార్యక్రమాలను వివరిం చాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారుదుల శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతి పేదవాడికి న్యాయం చేయాలని ఉద్దేశంతో జగనన్న ఆశయాలకు అనుగుణంగా కన్వీనర్లు పార్టీ కార్యకర్తల కలుపుకొని పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని అన్నారు. వార్డులో సమర్ధవంతమైన నెట్వర్క్ ఏర్పాటు చేసుకుంటూ ప్రజలకు సేవ చేయాలని తెలిపారు కన్వీనర్లు మండల ఇన్చార్జ్ రామచంద్రరాజు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జగన్మోహన్‌రెడ్డి కన్వీనర్ల వ్యవస్థ తీసుకొచ్చారని తెలిపారు. గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టకు జగనన్న సచివాలయం కన్వీనర్లు ఎనలేని కృషి చేయానలి ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడికి అందించే విధంగా కృషి చేయాలి అన్నారు కార్యకర్తలను కలుపుకుంటూ కన్వీనర్లు గృహ సారథులు పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బోడ్డేటి ప్రసాద్, వార్డు కార్పొరేటర్ వరలక్ష్మీప్రసాదు, 79వ వార్డు ఇన్‌చార్జి అప్పకుండా మహాలక్ష్మీనాయుడు, పూర్ణానంద శర్మ, హాస్పిటల్ డైరెక్టర్ గొలగాని శ్రీను, కవైసీపీ యూత్ లీడర్ ఎదురు రాజేశ్, 79వ వార్డు కన్వీనర్ తమ్మిన హర్ష, జగన్నాధంస్వామి, చైర్మన్ సమర, గుర్రం శ్రీను, సోమినాయుడు, వార్డు కన్వీనర్లు, గృహ సారదులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ కుమారుడు డా.యశ్వంత్‌ను ఆశీర్వదించిన ఎంపీ విజయసాయిరెడ్డి



అనకాపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

ఇటీవల వివాహం జరిగిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ-విష్ణుమూర్తి దంపతుల కుమారుడు డాక్టర్ యశ్వంత్‌ను శనివారం



వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ ఉభయ సభల అధికార ప్రతినిధి వి.విజయసాయిరెడ్డి యశ్వంత్ దంపతులను ఆశీర్వదించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ చోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ, మిలీనియం శ్రీధర్, ఉత్తరాంధ్ర గృహసారుదుల కోఆర్డినేటర్ హర్షవర్ధన్, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్‌వర్మ, అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్‌లు పాల్గొని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, వైఎస్ఆర్సీపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి శూన్యం



## జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి శూన్యం అని టీడీపీ సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారులకు వచ్చినప్పటి నుంచి మాయ మాటలు అబద్ధాలు గందరగోళం అమలుకాని విషయాలు ఆరాచకం అన్యాయాలు దోపిడీలు భూదందాలు అవినీతి అక్రమాలకు నాలుగు సంవత్సరాల నుంచి వీటికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధిని రాజధానిని సర్వ నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అమరావతి రాజధాని రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధానిగా నోటిపై చేవారని మూడు రాజధానుల పేరుతో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు అధికార లేదని విషయాన్ని వైసీపీ ప్రభుత్వం తెలుసుకోవడం వాళ్ళు నియంతృత పోకడలకు నిదర్శనమని అన్ని తెలిసి ఆడుచున్నారని ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు 151 సీట్లు ఇచ్చారని మాకు శాసన సభలో చట్టం చేసే అధికారం ఉందని అహంకారమే తప్ప రాష్ట్ర విభజనకు సెక్షన్ 94ప్రకారము ఏర్పడిన రాజధానిని మార్చే అధికారం మాత్రమే శాసన సభకు లేదని హైకోర్టు స్పష్టం చేసిందని దీనికి సుప్రీంకోర్టు కూడా వైసీపీ ప్రభుత్వానికి అనుమతించలేదని విభజన చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్రాలకు మరలా పార్లమెంట్ అనుమతి తోటే చెయ్యాలని విషయాన్ని కూడా తెలియకపోవడం వింతగా ఉందని అసలు చదువుకున్న మంత్రులు గాని ఎమ్మెల్యేలు గాని అవగాహన లేకపోవడం ఏపీ ప్రజల దౌర్భాగ్యమని అన్నారు. ఇప్పటికే విశాఖ పరిపాలన రాజధానితో గతంలో ఎన్నడూ లేని విధంగా భూ దందాలు దౌర్జన్యాలు అక్రమాలు, సుమారు 40వేల కోట్ల భూములను దోచుకున్నారని గతంలో విశాఖలో మంజూరైన ఐటీ కంపెనీలలో తరలిపోయాయని ఉద్యోగ అవకాశాలు రాకుండా అసమర్థ మంత్రులు అడ్డుపడ్డారని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నా యువతకు నిరాశ మిగిలిందని ఇక వికేంద్రకరణ పేరుతో కాలయాపన చేశారు. తప్ప ఉత్తరాంధ్రలో ఒక పరిశ్రమ గాని శాశ్వత అభివృద్ధి పనులు గాని సాగునీటి ప్రాజెక్టులు గాని మంజూరైన విశ్వవిద్యాలయం నిధులు గాని విశాఖ రైల్వే జోన్ వాల్తేరు డివిజన్ తో కలిపి సాధించలేకపోయారని గంగవరం పోర్టుని 642 కోట్లకు అమ్మేసి ప్రభుత్వానికి 32వేల కోట్లు నష్టం కలిగించారని అనానరు. 28 మంది పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు ఉన్నప్పటికి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడలేకపోయారని ఇటువంటి చెత్త ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ విధ్వంసక పాలనలో జరిగిననష్టం ఎక్కువ అని అన్నారు. అసమర్దులు రాజ్యము వెలితే అభివృద్ధి కానరాదని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై ఇప్పటికే ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని వీరిని ఇక సాగనంపడమే మేలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి పార్లమెంట్ కార్యదర్శి మళ్ల గణేష్, టిఎన్‌టియుసి పార్లమెంట్ కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు, బీసీ నాయకులు దూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట పోలీసు వ్యవస్థతోనే ప్రశాంత విశాఖ సాకారం

## -రూ.84 లక్షలు విలువైన వాహనాలు ఉపకరణాల బహుకరణ

## -విశాఖ పోలీసు శాఖకు భారీ సహకారం అందించిన హెచ్‌పిసిఎల్



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పటిష్టమైన పోలీసు వ్యవస్థతోనే ప్రశాంత విశాఖ సాకారం అవుతోందని హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి రతన్‌రాజ్ అన్నారు. శనివారం ఉదయం విశాఖ పోలీసు కమీషనర్ సి హెచ్ శ్రీకాంత్ సమక్షంలో పోలీసు శాఖ భారీ సహకారాన్ని అందించారు. కీ సందర్భంగా రతన్‌రాజ్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతూ, శాంతిభద్రతల పరిరక్షకులుగా నిలుస్తున్న పోలీసు శాఖకు తమ సంస్థ తరపున సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా రూ. 84 లక్షలు విలువైన మహేంద్ర బొలేరో వాహనాలు, మహేంద్ర



మేక్సీ ట్రక్, ఎల్ఇడి డిజిటల్ వీడియో వాల్ ఎక్విప్‌మెంట్, షెడ్‌తో కూడిన యు.వి. వాటర్ ప్లాంట్ టూ వీలర్ అందించారు. విశాఖ పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ హెచ్‌పి సిఎల్ సంస్థ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి లక్షల రూపాయలు విలువైన వాహనాలు, వస్తువులను పోలీసు శాఖకు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు మరింత సమర్ధసేవలు అందించడానికి ఇవి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. హెచ్‌పిసిఎల్ సిజిఎం కె నగేష్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పోలీసు శాఖ సమర్ధవంతంగా సేవలను అందిస్తోందన్నారు. ప్రజలకు మరింత సమర్థ సత్వర సేవలు అందించడానికి ఉపయుక్తంగా పోలీసు శాఖకు ఈ ఉపకరణాలను అందించడం జరుగుతోందన్నారు. ప్రజా రక్షణలో పోలీసు శాఖకు హెచ్‌పిసిఎల్ ఎల్లవేలగా వెన్నంటి నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో సైతం ఇదే విధమైన సహకారాన్ని తాము అందిస్తామనన్నారు. నేరాలు అరికట్టడంలో పోలీసు శాఖ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు.



విశాఖలోని తాటిచెట్లపాలెంలోని వాల్తేర్ రైల్వే క్రికెట్ స్టేడియంలో వాల్తేరు, ఖుర్దా మధ్య స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించబడింది.



వాల్తేరు డివిజన్, ఖుర్దా డివిజన్‌కు చెందిన యువ, వెటరన్ ఆటగాళ్లు పాల్గొనడంతో మ్యాచ్ చాలా ఆసక్తికరంగా సాగింది. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# అనిట్స్‌లో ఐసీ డిజైన్‌లో ఇటీవల పోకడలు, అవకాశాలపై సదస్సు



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అనీల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్‌లో శనివారం ఉదయం ఐసి డిజైన్‌లో ఇటీవల పోకడలు, అవకాశాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధి ఉపన్యాసం డా. పి శ్రీహరిరావు ప్రొఫెసర్ యాంప్ హెచ్ఓడి, ఈసీఈ డిపార్ట్‌మెంట్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ఈసిఈ విద్యార్థుల ప్రయోజనం కోసం ఐసి డిజైన్‌లో ఇటీవల పోకడలు, అవకాశాలు అనే అంశంపై ఈసిఈ విభాగం ఏసిఈఎస్, ఐఈటిఈ స్టూడెంట్ ఫోరమ్ యాంప్ విఎల్ఎస్ఐ క్లబ్ శ్రీహరిరావు తన ఉపన్యాసంలో ఐఓటి అప్లికేషన్స్ కోసం ఐసి ఫ్యాబ్రికేషన్ గురించి వివరంగా చర్చించారు. అనలాగ్ సిగ్నల్ ప్రాసెసింగ్ కోసం ఐసి డిజైన్‌లో అవకాశాల గురించి కూడా ఆయన వివరించారు. విఎల్ఎస్ఐసి ఫ్యాబ్రికేషన్‌ను పరిశోధనా వృత్తిగా ఎంచుకోవడం వంటి ప్రాముఖ్యతను తెలిపారు. 3/4 ఈసిఈ, అనిట్స్ విద్యార్థులు గెస్ట్ లెక్చర్‌లో పాల్గొన్నారు. డాక్టర్ పి శ్రీహరిరావును హెచ్ఓడి ఇసిఇ ప్రొఫెసర్ బి జగదీష్, హెడ్ ప్లేస్‌మెంట్స్ ప్రొఫెసర్ జి మన్మథరావు, ఎనిట్స్ హెడ్ అకడమిక్స్ ప్రొఫెసర్ వి.రాజ్యలక్ష్మీ, ఫ్యాకల్టీ సభ్యులను సత్కరించారు.


## పంజాబ్ నేషనల్ బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 94925 08516, E-Mail: cs8333@pnb.co.in

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం.10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293) (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి) ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహరాణిపేట, విశాఖపట్నం-530002, హామీదారు: శ్రీ బి.సూరిబాబు, తండ్రి: బి.అప్పారావు, డి.నెం.54-11-23/1, భాను నగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం. డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై. (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-02-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/- |
| --- | --- |

ఇ -వేలం తేది మరియు సమయం : 28-02-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
| --- | --- | --- |
| ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి: విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి ఎల్.పి.నెం.26/2006/విశాఖపట్నం ప్రకారం భీమిలి ప్యారడైజ్ 1 లోని ప్లాటు నెం.12తో గల 200 చ॥గ॥లు లేదా 168 చ॥మీ॥ల స్థలం. సేల్ డీడ్ నెం.9497/2007 ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.13, పడమర: ప్లాటు నెం.11, ఉత్తరం: ప్లాటు నెం.3, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.05 లక్షలు | రూ. 1.01 లక్షలు |
| ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి యల్‌పి నెం.26/2006/ విశాఖపట్నం ప్రకారం భీమిలి పారడైజ్-1 లోని ప్లాట్ నెం.8తోగల 224 చ॥గ॥లు లేదా 188.16 చ॥మీ॥ల స్థలం. (సేల్ డీడ్ నెం.9500/2007 ప్రకారం). హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.9, పడమర: 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 11.26 లక్షలు | రూ. 1.13 లక్షలు |
| ఆస్తి నెం.3: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ప్లాట్ నెం.6తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. (సేల్ డీడ్ నెం.2627/2008 ప్రకారం). హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.5, ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 11.90 లక్షలు | రూ. 1.20 లక్షలు |
| ఆస్తి నెం.4: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ప్లాట్ నెం.5తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. (సేల్ డీడ్ నెం.2626/2008 ప్రకారం). హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.6, పడమర: పరవాడ-నునపర్తి రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.4, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 15.95 లక్షలు | రూ. 1.60 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.28-02-2023 ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 10-02-2023
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## వాలంటీర్లకి కష్టం వస్తే ఎప్పుడూ అండగా ఉంటా...

### వాలంటీర్లు ప్రభుత్వానికి సంక్షేమ సారథులు : ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్బ నరసింగరావు

పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త



ఇటీవల పాడేరు మేజర్ పంచాయితీ గ్రామ వాలంటీర్, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు ఎముకల మార్పిడికి సంబంధించి ఆరోగ్యశ్రీ పథకం వర్తించనీ కారణంగా విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం కోసం చేరారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్బ నర్సింగరావు తెలుసుకుని నేరుగా వెళ్లి పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆపరేషన్ అనంతరం స్వగృహానికి వెళ్ళడానికి అంబులెన్స్‌ని సమకురుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వైద్యులవైద్యులతో రాంబాబు ఆరోగ్య పరిస్థితులు డా.నరసింగరావు అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ త్వరగా కోలుకోవాలని ఏ ఇబ్బంది కలిగితే తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి కొమ్ము సురేష్ బాబుకి చరవాని ద్వారా డాక్టర్ ఆదేశించారు. ప్రభుత్వానికి వాలంటీర్స్ వెన్నెముక లాంటివారని అలాంటి వాలంటీర్స్‌కి సమస్య వస్తే తానెప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సోషల్ మీడియా సభ్యులు అల్లాడ నగేష్, బాధిత వాలంటీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్ ట్యాంకర్ ప్రమాదంలో మృతుల బాధిత కుటుంబాలకు పాడేరు ఎమ్మెల్యే పరామర్శ





పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం ఆర్.రాగంపేటలో ఆయిల్ ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం తెల్లవారు జామున పరామర్శించారు. పెదబయలు మండలం పర్రేడ పంచాయితీ పరిధిలోగల బాధితుల గ్రామాలకు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సంయుక్తంగా బాధిత కుటుంబ సభ్యుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రమాదానికి కారణాలను గురించి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆరా తీశారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం గురించి ఆయా కుటుంబాలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వివరిస్తూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి సాగర్, వెచ్చంగి నరసింహ, సంపాపుట్టుకు చెందిన కుర్రా రామకృష్ణ కుటుంబాలను ఇద్దరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి, పాల్గుణ పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం త్వరతగతిన అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యేలు వారికి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలు అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు వచ్చేలా చూస్తామని బాధితకుటుంబాలకు ఎమ్మెల్యేలు ప్రకటించారు. ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

## కోటవురట్ల హైస్కూల్లో సందడి చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

కోటవురట్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఒకే చోట చదువుకొని ఎక్కడెక్కడో చదువుకొని 33సం.లు అనంతరం ఆనాడు చదువుకున్న పాఠశాలలో కలవడంతో వారు సంతోషాలకు అవధులు లేవు. అరె అన్న.. అరే మామ.. అంటూ చదువుకున్న పాఠశాలలో సందడి చేశారు. మండలంలోని కోటవురట్ల హైస్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు స్థానిక జూనియర్ కాలేజీ ఆవరణంలో ఒక వేదిక చేసుకుని శనివారం ఒక చోట కలిశారు. 1989 సంవత్సరంలో పదో తరగతి చదివిన వారందరూ ఆత్మీయ సమ్మేళనం పేరట విద్యార్థులు అందరూ కలసి ఒకరికొకరు ఆత్మీయ పలకరింపు చేసుకున్నారు. 33సం.ల తర్వాత కలుసుకున్న వారందరూ ఒకరిని ఒకరు పలకరించుకుంటూ కష్ట సుఖాలు చర్చించుకున్నారు. ఆ సమయంలో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ చిన్నపిల్లల మారి కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులైనటువంటి తులసి, ప్రస్తుత జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌లను ఘనంగా సత్కరించారు. అలాగే ఆటపాటలతో సాయంత్రం వరకు గడిపారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల కమిటీ ఎస్.సందీప్ రాజు, జానికి శ్రీను, బత్తుల గోవిందు, తుమ్మలపెల్లి ఆంజనేయులు, కొరుప్రోలు గోవిందు, సాంబశివరావు, సురేష్, బోడపాటి నారాయణరావుతోపాటు దూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దుర్గమ్మ వారి ఆలయ వార్షికోత్సవం.. భారీ అన్న సమారాధన

నక్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామంలో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలు సమర్పించారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి అర్చకులు వెలవలపల్లి మహేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద 4వేల మందికి భక్తులు, గ్రామస్థుల సహకారంతో అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకట రమణ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ పెద్దలు, అమ్మవారి సేవకులు ఇందులో పాల్గొన్నారు.

## ఘంటసాల పాటలు అజరామరం

యలమంచిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



యలమంచిలి ఘంటసాల కళామందిరంలో శనివారం ఘంటసాల మాస్టర్ 49వ వర్ధంతి కార్యక్రమం ఆదారి పూరి జగన్నాథం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, అమర గాయకుడు ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమా కుమారి మాట్లాడుతూ ఘంటసాల పాటలు అజరామరమని, ప్రతిరోజు అందరి నోట పలికేవే అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక చార్టెడ్ అకౌంటెంట్ అందజేసిన హౌస్ హెల్ప్ కిట్స్ పేద కళాకారులకు రమాకుమారి అందజేశారు. ఆదేవిధంగా సమాజంలో సంగీతం, కోలాటం నాదస్వరం మొదలైన వివిధ కళలను ఉచితంగా నేర్పుతున్న కళాకారులను రిటైర్డ్ టీచర్ సావిత్రి అక్కయ్య, పాల సన్యాసిరావు, బొత్సకి సన్మానించారు. అధ్యక్షుడు ఆదారి పూరీ జగన్నాథం కోరిక మీదట కళలను ప్రోత్సహించడానికి సరైన భవన వసతి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు శెట్టి మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, పౌర సంఘం నేతలు పాపారావు, యలమంచిలి అప్పారావు సింహాద్రి రావు, యలమంచిలి బ్రైర్రెన్ ఆనంద్ పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి డప్పు కళాకారులు నాదస్వరం, డోలక్ సంబంధించిన వివిధ కళాకారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దైవత్వమే సకలజనులకు శ్రీరామ రక్ష

భీమునిపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపేది, సకల జనులకు శ్రీరామ రక్షణగా నిలిచేది ఒక్క దైవ మార్గమేనని భీమునిపట్నం వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డు ఎర్రబిల్లి కొలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు ఏర్పాటు చేసిన పూజలు, హోమాలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న గంటా నూకరాజు భక్తులనుద్దేశించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ పూర్తిగా దైవత్వం మూర్తీభవించిన భక్తితో మసలు కోవాలని అన్నారు. భక్తి మార్గమే మనుషుల మధ్య ప్రేమకు ప్రతిరూపం అని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి నాంది పలికిన కమిటీ వారికి ధన్యవాదములు అని అన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణుబాబు మాట్లాడుతూ వినాయక ఆలయం నిర్మించి ఏడాది అవుతుందని ఆలయ నిర్మాణానికి, నేడు అన్నదానం కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికి కమిటీ తరుపున ధన్యవాదాలు అని అన్నారు. ఆలయ ధర్మకర్త పీతల అప్పారావు, కమిటీ సభ్యులు, భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఆలయ పూజారి చౌదరి వెంకటేష్, ఎగువపేట గ్రామ సంఘం పెద్దలు, సంగయ్య, ఆనందపురం మండలం వేముల వలస పంచాయితీ ఉప సర్పంచ్ కోరాడ జ్ఞానేశ్వర్, భక్తులు పాల్గొన్నారు.

## కృష్ణరాజుపేటలో పశువుల మెడికల్ క్యాంపు

భీమునిపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



భీమిలి మండలం, కృష్ణరాజుపేటలో శనివారం పశువుల మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపుని డి.ఎల్.డి.ఏ. చైర్మన్, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, నాయకులు గాడు వెంకటనారాయణ, మద్దిల వెంకటరమణ, బోని బంగారు నాయుడు, తుపాకుల పైడిరాజు, గాడు తాతి నాయుడు, కరుభక్త అప్పలనారాయణ, గాడు వెంకటరావు, సురాల వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

యలమంచిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని పాతవీధిని గైరమ్మ గుడి వద్ద ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పేద కుటుంబానికి విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ కుటుంబానికి అవసరమైన కిరాణా సరుకులు వస్త్రాలు వంట పాత్రలు మొదలగు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, మల్ల కొండబాబు, సుందరపు బాబ్జి, సతీష్, పిట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి సమేత సోమేశ్వరాలయంలో ధ్వజస్తంభారోహణ

యలమంచిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త





యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామంలో అతి పురాతన దేవాలయమైన శ్రీ రాజరాజేశ్వరి సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఏకశిల ధ్వజస్థంభం ప్రతిష్ట చేశారు. వేల సంవత్సరాల చరిత్ర గల ఈ దేవాలయంలో పూర్వీకులు నిర్మించిన ధ్వజస్తం శిథిలం అవడంతో ఆ స్థానంలో ఏకశిలను ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఏకాశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల నడుమ ప్రతిష్ట చేశారు. గ్రామానికి చెందిన మల్ల జగన్నాథం, మల్ల అప్పలనాయుడు కుటుంబ సభ్యులు మల్ల శివాజీ, పిల్ల హేమ సుందర జగన్నాథ, పిల్ల జగన్నాథం, బుద్ధ ప్రసాద్, ఆర్థిక సహకారంతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిపి అనంతరం 10,000 మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కర్రి లక్ష్మి, పందురు హరినాథ్, గ్రామ పెద్దలు కర్రీ శివ, పిళ్ళా పైడిరాజు, విశ్వనాథం, పెళ్లా సూరిబాబు, కర్రీ నాయుడు, బొడ్డేడ శ్రీను, కోరుమిల్లి సత్యనారాయణ, గోవిందు అయ్యలనాయుడు, ఆలయ పూజారి మృత్యుంజయ శర్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేద యువకుడి వైద్యానికి ఫాబ్ వితరణ

భీమునిపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



భీమిలి కొంకి వీధికి చెందిన చిలకా శ్యామలరావు అనే యువకుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి వారు పదివేల రూపాయలు అందజేశారు. మానసిక అనారోగ్యంతో పాటు వినికిడి సమస్యతో బాధపడుతున్న చిలకా శ్యామలరావుకు హియరింగ్ మెషీన్ పెట్టుకోడానికి అవసరమైన డబ్బులను ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి అందజేశారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు సన్నీ కాళ్ళ, గోపి మారోజు, దేవానంద్, అశోక్ కట్టమూరి, శ్రీరామ మూర్తి మొకర పాల్గొన్నారు.

## సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో గరుడాలిటిక్స్ కార్యశాల

మాధవధార, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రిమోట్ సెన్సింగ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ మీద మంచి పట్టు సాధించడం ద్వారా సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని డా.వి.ఎస్.ఎస్. కిరణ్ అన్నారు. స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రిమోట్ సెన్సింగ్ కార్యశాలలో ముఖ్య వక్తగా గరుడాలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, అధినేత డా.వి.ఎస్.ఎస్.కిరణ్ ప్రసంగించారు. భౌగోళిక సమాచారం దాని లక్షణాలను ప్రయోగాత్మకంగా విశ్లేషించడం, ఉపగ్రహ సమాచారంను చిత్రపటాల ద్వారా రూపొందించడం వంటివి సివిల్ ఇంజనీర్లకు అతి ఉపయోగకరమైన అంశాలని గరుడాలిటిక్స్ కార్యనిర్వహణ అధికారి ఎ.రాజేష్‌కుమార్ వివరించారు. నిరంతర సాధన ద్వారా ఈ అంశాలను ఆకళింపు చేసుకోవచ్చని గరుడాలిటిక్స్ ట్రైనర్ కుమారి నందిని చౌదరి అన్నారు. ఈవారం రోజుల కార్యశాలలో ప్రతిభ కనబరిచిన నలుగురు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు గరుడాలిటిక్స్‌లో ప్రత్యేక శిక్షణ, ఉద్యోగ అవకాశం కల్పిస్తామని డా.కిరణ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి రామమూర్తి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధ్యక్షులు డా.రవికిషోర్, సివిల్ ఇంజనీరింగ్ ఆచార్య వర్గం, విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినందిస్తూ సత్య కళాశాలల చైర్మన్ బొత్స సత్యనారాయణ, సత్య కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి సందేశాలు తెలిపారు.

## నేటితో ముగుస్తున్న సౌందర్యలహరి ప్రవచనా యజ్ఞం

మాధవధార, ఫిబ్రవరి, 11 ప్రభాతవార్త





సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మచే గత ఎనిమిది రోజులుగా ఎంవీపి కాలనీ సెక్టార్-6లోని ఏబీసీ పార్క్ ప్రాంగణంలో నిర్వ హిస్తున్న శ్రీ శక్తి పంచాయితన యాగ పూర్వక శ్రీ సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవాలు నేటితో ముగియనున్నాయి. వైభవంగా సామూహిక శ్రీ వేంకటేశ్వరస్వామి వ్రతం కేవీఎస్ శ్యామ్, అరుణాగాయత్రి దంపతుల నేతృ త్వంలో స్థిరవార శ్రీ వేంకటేశ్వరస్వామివారి వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వాహకులు వీవీ ఆదినారాయణ మూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్, శ్రీ మాత భక్త బృందం నిర్వహించగా ఈ వ్రతంలో ఐదు వందలకు పైగా 250మంది దంపతులు పాల్గొన్నారు. శారదా సుబ్రహ్మణ్యం బృందం తమ భక్తి సంగీత గానామృతంతో అహూతులను అలరించాయి. ఈ కార్యక్రమాలలో ఏయూ పూర్వపు రిజిస్ట్రార్ డా.వి.కృష్ణమోహన్, శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ సిహెచ్.శ్రీనివాస రాజు, శ్రీ వంశీ క్లాత్ షోరూం అధినేతలు భాస్కరరావు, అప్పారావు, శివరామరాజు నగర ప్రముఖులు, వేయిమందికి పైగా భక్తులు పాల్గొన్నారు.

### జ్యోతిర్మూర్తి పుస్తకావిష్కరణ

జ్యోతిషాచార్య ఎంఆర్ఎల్ రావు జీవిత చరిత్ర జ్యోతిర్మూర్తి పుస్తకాన్ని ఎక్కిరాల అనంత కృష్ణ ఆవిష్కరిస్తున్న ఈ సభలో ముఖ్యఅతిధిగా ఏపీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, విశిష్ఠ అతిథిగా జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ పాల్గొననున్నారు.

## గొండలి గ్రామంలో టిడిపి ఇదేం ఖర్మ కార్యక్రమం

### ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రజా వ్యతిరేక పాలనపై ప్రచారం

పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం గొండెలి గ్రామంలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్య క్రమం శనివారం టిడిపి సీనియర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి మత్యరాస మణి కుమారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్, ఎంవివి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి పాల్గొని వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనపై నాయకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కిముడు నారాయణ నాయుడు, కిముడు రామలింగం నాయుడు, రొబ్బ బొంజుబాబు, బాలయ్య దొర, ఉమామహేశ్వర నాయుడు, దళపతి రాజయ్య, ఈశ్వర్ నాయుడు తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సీనియర్ సివిల్ జడ్జి లీలావతి

నర్సీపట్నం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి లీలావతి అన్నారు. నర్సీపట్నం న్యాయ స్థానాల సముదాయంలో శని వారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఏళ్ల తరబడి కోర్టులకు తిరగకుండా రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించు కోవడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లోక్ అదాలతో కేసు ఒక్కసారి రాజీ అయితే అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదన్నారు. లోక్ అదాలత్ ద్వారా క్రిమినల్, సివిల్ కేసులు అన్ని న్యాయపరంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఖర్చులు లేకుండా కాలం వృథా కాకుండా లోక్ అదాలత్ దోహదపడుతుందన్నారు. చిన్న చిన్న కేసులు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్న పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు మధుసూధనావు, అప్పారావు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిని కలుద్దాం..చంద్రన్నను సీఎంను చేద్దాం : కొప్పిశెట్టి పిలుపు

నక్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ప్రతి ఒక్క కార్యకర్తలు ప్రతి కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరిని కలుస్తూ 2024 సంవత్సరంలో చంద్రన్న ముఖ్యమంత్రిగా చూడకపోతే, ఈ రాష్ట్రానికి భవిష్యత్తు ఉండదు అనే విషయాన్ని వివరించాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ సమావేశం మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ ఆధ్వర్యంలో తన ఇంటి వద్ద జరిగింది. ముందుగా సమావేశానికి హాజరైన కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా నాయకులు కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, గింజల లక్ష్మణరావు, వెలగ శ్రీనివాసరావు, నానేపల్లి రాఘవ, అయినంపూడి అప్పలరాజు, దార్ల కృష్ణ, నల్లల దొరబాబు, ప్రగడ బుజ్జి ప్రగడ మాణిక్యం, తుమ్మల రమణ, మడిశెట్టి నానాజీ, కరణం సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, ఉపాధ్యక్షులు అందరూ కలసి క్లస్టర్ల వారీగా పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు. ప్రధానంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల విషయంలో ఏ విధమైన వ్యూహ రచన చేయాలి అనే విషయంపై చర్చించారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయని, చంద్రన్న కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, అనే విషయాన్ని తెలియజేయాలని సూచించారు. అదే కోవలో పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలం మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత చేసిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి ప్రతి గడపకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు మొదలుకొని ఎన్నికల అయ్యేంత వరకు ఏ ఒక్కరు నిద్రపోవద్దని, యువకులు కష్టపడాలని కోరారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ గోడపత్రికలు పార్టీ నాయకులు విడుదల చేశారు. ఐటిడిఎ ఇన్‌చార్జ్ రమేష్ అల్లు చంటి ఉన్నారు.

## ఘనంగా చెట్లుపల్లి శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

నర్సీపట్నం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో శనివారం శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. భక్తులు శనివారం తెల్లవారు జాము నుంచి భారీగా తరలివచ్చి గౌరీ పరమేశ్వరులను దర్శించుకొని పసుపు కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ నాగరత్నం, సూరిబాబు దంపతులు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, డాక్టర్ అధికార గోపాలరావు, అధికార బల రామ్మూర్తి దంపతులు, వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, రమణ దంపతులు, దండిన నానాజీ, ఎంపిటిసి అమ్మాజి, సతీష్‌లు, వూడి చక్రవర్తి దంపతులు, అధికారి అప్పలనాయుడు దంపతులు, యర్రంశెట్టి పాపారావు, ఎం.రాజారావు, ఎ.సత్తిబాబు, పి.చలపతిరావు తదితరులు గౌరీపరమేశ్వరులను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టారు. ఉత్సవాల నేపథ్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీనియర్ న్యాయవాది రామునాయుడు

నర్సీపట్నం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నర్సీపట్నంకు చెందిన సీనియర్ న్యాయవాది ఎస్.రాము నాయుడును అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి)గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో సెషన్స్ కేసులను ప్రభుత్వం తరపున ఈయన వాదిస్తారు. గత 32 ఏళ్లుగా న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాదులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## నర్సీపట్నంలో రోడ్డు విస్తరణ పనులపై సమీక్ష

నర్సీపట్నం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నర్సీపట్నం మెయిన్ రోడ్డు 100 అడుగుల విస్తరణ పనులు మొదలవుతున్న నేపథ్యంలో మెయిన్ రోడ్డు వ్యాపారస్తులు మున్సిపల్ కమిషనర్ కనకారావుతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. వ్యాపారస్తులు అందజేసిన వినతిపత్రంపై స్పందించిన కమిషనర్ వ్యాపారస్తులు అనుమానాలను నివృత్తి చేశారు. ఏప్రిల్ 15 నాటికి రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యే విధంగా సహకరించాలని వ్యాపారస్తులను కోరారు.

## కృషితో నాస్తి దుర్భిక్ష్యం అంటున్న మృదుల

మధురవాడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఆశయం ఉంటే ఏదైనా సాధించగలమని విశాఖ జిల్లా పీఎం పాలెంకు చెందిన క్యాండీ బ్రెయిన్ మృదుల నిరూపించింది. ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు పేదరికం అడ్డు కాదని సంకల్పం ఉంటే చదువుతో అనుకున్నది సాధించగలమని ఓ పేద విద్యార్థిని నిరూపించింది. ఫిజియోథెరపీలో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ నుంచి రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సంపాదించి ఎందరో విద్యార్థులకు నిదర్శనంగా నిలబడింది. పూర్తి వివరాల్లోకి వెళితే మహావిశాఖ 6 వార్డు పరిధి పీఎం పాలెంలో నివాసం ఉంటూ వృత్తి రీత్యా పాస్టర్‌గా పనిచేస్తున్న వై.జీ రాజు, విజయ లక్ష్మిల కుమార్తె క్యాండీ బ్రెయిన్ మృదుల విజయనగరానికి చెందిన ఎస్ఆర్ఈటి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో నాలుగు సంవత్సరాల ఫిజియోథెరపీ కోర్సును అభ్యసించి రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా మృదుల మాట్లాడుతూ తనకు ఫిజియోథెరపీ కోర్స్ ఎంతో ఇష్టమైనదని ఎంత కష్టమైనా ఇష్టపడి చదివితే సాధించగలమని అందుకు అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారంతో మొదటి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.ఏసుపాదం విద్యార్థిని అభినందించారు. అలాగే ఉన్నత చదువులకు తనవంతు సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## గిరి రైతులకు సకాలంలో సలహాలు సూచనలు ఇవ్వండి

### వ్యవసాయ అధికారులకు సూచించిన ఎంపీపీ అనూష దేవి

చింతపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రైతులకు వ్యవసాయ రంగంపై సకాలంలో సరైన సలహాలు, సూచనలు చేసి వ్యవసాయ పరంగా రైతులు అభివృద్ధి చెందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కోరాబు అనూషదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో వ్యవసాయమంతా దాదాపు వర్షాధారంగానే జరుగుతుందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ అధికారులు, సలహా మండలి సభ్యులు ఈ ప్రాంత రైతాంగానికి ఎప్పటికప్పుడు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి తద్వారా గిరి రైతుల పురోభి వృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, ఎంపిడిఓ సీతయ్య, ఎర్ర బొమ్మల సర్పంచ్ పండయ్య, స్థానిక ఎంపీటీసీ సభ్యులు దారలక్ష్మి, జయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన వైసీపీ సీనియర్ నాయకుడు

చోడవరం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



చోడవరం మండలం అంబేరుపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాడి వెంకట అప్పారావు శనివారం చోడవరం నియోజక వర్గ ఇన్‌చార్జ్ పీవీఎస్ఎన్ రాజు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీ నాయకులు అల్లం రామప్పరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఈయన అంభెరుపురం పంచాయితీ బోర్డు సభ్యులుగా ఉన్నారు. గతంలో ఎంపీటీసీగా పోటీ చేసి ఓటమి చెందారు. వైఎస్సార్ సిపి ప్రభుత్వ విధానాలు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకుల రాజకీయాలు నచ్చక జనసేన పార్టీ ఆశయాలు, స్థానికంగా జనసేన పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలు, కార్యక్రమాలు పట్ల ఆకర్షితులై జనసేనలో జాయిన్ అయ్యానని భవిష్యత్తులో జనసేన పార్టీ విజయానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ అప్పారావు పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరినట్లు అయిందని భవిష్యత్తులో వారి సేవలను పార్టీ పూర్తిస్థాయిలో వినియోగించు కుంటుందని అలాగే వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పార్టీలో వారికి సముచిత స్థానం కలిపిస్తామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూలు నాయుడు, కర్రి రమేష్, నరవ సరోజిని, శరగడం రామకృష్ణ, పీల మహేష్, వేణు, జానీ, డిఎస్ నాయుడు, మంగా శ్రీను, గణేష్, తుమ్మపాల రమేష్, చరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి డా.రమేష్ బదిలీ

పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న డా.ఎమ్.రమేష్‌ను నెల్లూరు జిల్లా పల్లెపాడు డైట్ ప్రిన్సిపాల్‌గా ఆశాఖ ఉన్నతాధికారులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారిగా అనంతపూర్ జిల్లాకు చెందిన శ్యామ్యూల్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# దాతలకు పెద్ద పీట

## శివరాత్రికి ఆహ్వానాలు


భక్తకన్నప్ప ఉత్సవానికి మొదటి ఉభయదారులు బోయవారికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న చైర్మన్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో దాతలకు పెద్దపీట వేస్తున్నారు. గతంలో లా కాకుండా ఈ సారి భూరివిరాళాల్ని అందించే వారికి ఆలయం తరఫున ఆహ్వాన పత్రికల్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని శాసనసభ్యుడు బియ్యపు మదు సూధనరెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు కలసి ఆహ్వాన పత్రికల్ని అందించి ఆహ్వానించనున్నారు.అలాగే దేవాదాయశాఖ మంత్రి, ఇతర మంత్రులతో పాటు దేవాదాయశాఖ కమిషనర్, కార్యదర్శుల్ని ఆహ్వానించారు.ఇక ఇక్కడకు వచ్చేదాతలకు అత్యధికప్రాధాన్యత ఇవ్వనున్నారు.ఈ నేపథ్యంలో ఆలయానికి ధూప దీప నైవేద్యాలకు దారి లేని రోజుల నుంచి తమ విరాళాలతో ఉత్సవాలు నిర్వహిస్తున్న అంశాలను,వారిని గుర్తించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీసివాసులు స్వతహాగా వారి ఇళ్ళకు వెళ్ళి ఆహ్వానాలు అందించారు. భూరి విరాళాల్ని అందించే దాతలకు స్వతహాగాఇళ్ళకు వెళ్ళి ఆహ్వాన పత్రికల్ని అందించటంతో ఉభయదారుల్లో ఎంతో సంతోషం వ్యక్తమౌతుంది, ఈ నేపథ్యంలో అపోలో వ్యవస్థాపకులు ప్రతాప్‌సి రెడ్డి కుటుంబం ఎన్నో విరాళాల్ని అందించారు. వారిని కలసి ఆహ్వాన పత్రికల్ని అందించారు. ఇక సినీనటుడు ప్రభుదేవ ప్రతి ఏడాది రూ.1.20లక్షలు విరాళాల్ని అందించారు.

# నేటి నుంచి గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులు

## - రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో కీలకమైన గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రతిపాదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలు నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో గుంటూరు-నంద్యాల సెక్షన్‌లోని మునుమాక-శావళ్యపురం-సంతమంగళూరు రైల్వే స్టేషన్‌ల మధ్య పూర్త అయిన డబ్లింగ్ రైలు మార్గానికి రైల్వే నెట్వర్క్‌కు అనుసంధాన పరిచే సాంకేతిక పనులు ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ మార్గంలో గుంటూరు-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్ 17228 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల (12నేటి) నుంచి ఈ నెల 28వరకు, తిరుగు ప్రయాణంలో డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 13 నుంచి మార్చి 01 వరకు 17 రోజులపాటు ఇరువైపులా రద్దు చేశారు. అలాగే రేపల్లె-మార్కాపురం-రేపల్లెల మధ్య తిరిగే నెంబర్ 07889/90 రోజు వారి ప్రత్యేక రైళ్లను ఈ నెల 12 (నేటి) నుంచి ఈ నెల 28 వరకు 17 రోజులపాటు గుంటూరు-మార్కాపురం ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు రేపల్లె-గుంటూరుల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మల్కాపురం, రంగాపురం, బేతంచెర్ల రైల్వే స్టేషన్లలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక అనుసంధాన పనుల కారణంగా హుబ్లీ-విజయవాడ-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17329/30 రోజువారి ఎక్స్‌ప్రెస్ రైళ్లను మార్చి 31 వరకు రంగాపురం రైళ్ల స్టేషన్‌లో హాల్టు/స్టాపింగ్‌ను ఎత్తివేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# నెల్లూరు కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదం

## తగలబడింది పాత ఫర్నీచరేనన్న కలెక్టరేట్ అధికారులు



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని కలెక్టరేట్‌లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. రెండో శనివారం సెలవు దినం కావడంతో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కలెక్టర్ కార్యాలయ భవనం పడమర వైపు ఉండే వాడుకలో లేని స్టోర్ రూమ్‌లో అగ్ని కీలలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు పెద్దవి కావడంతో కలెక్టరేట్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రెండు ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదం జరగడంతో ఎంతో విలువైన పత్రాలు కాలిపోయి ఉంటాయని అందరూ భావించారు. దీనిపై స్పందించిన కలెక్టరేట్ అధికారులు అగ్నిప్రమాదం సంభవించిన స్టోర్ రూమ్‌లో విలువైన రికార్డులు ఏమీ లేవని స్పష్టం చేశారు. ఆ స్టోర్ రూమ్ వాడుకలోనే లేదన్నారు. అక్కడ పనికిరాని, వాడుకలో లేని ఫర్నిచర్, కుర్చీలు, టేబుళ్లు, కిటికీ ఫ్రేములు మాత్రమే ఉన్నాయని, అవే కాలిపోయాయని తెలియజేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం సంభవించే అవకాశం కూడా లేదన్నారు. ఆ స్టోర్ రూమ్‌కు విద్యుత్ సౌకర్యం లేదన్నారు. చుట్టు పక్కల నుంచి నిప్పు రవ్వలు వచ్చి అక్కడ పడి ఉండవచ్చని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.

# బాబు డైరెక్షన్‌లో సిబిఐ నడుస్తుందా?

## సిబిఐలో చంద్రబాబు అనుచరులు ఉంటే వెంటనే వెల్లడించాలి

## - మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఐలో చంద్రబాబు నాయుడు అనుచరులు ఉంటే వెంటనే వెల్లడించాలని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) కోరారు.వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐకి ఎంపీ అవినాష్‌రెడ్డి వాంగ్మూలమిచ్చాడంటూ చంద్రబాబు చెప్పడం అనుమానాలకు తావిస్తోందన్నారు.ఆ విభాగంలో చంద్రబాబు మనుషులు ఉన్నారా? ఆయన సంచాలకత్వంలో సీబీఐ నడుస్తుందా! చెప్పాలన్నారు.వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు చంద్రబాబే అధికారంలో ఉన్నారన్నారు.ఆయన ఎందుకు చార్జీషీటు వేయలేదని, అప్పుడు మీరేం చేసారని ప్రశ్నించారు.వివేకానందరెడ్డి భార్య,కుమార్తె, అల్లుడిని ఎందుకు విచారించలేదు.ఊళ్ళో ఉన్న కుటుంబాన్ని ఎందుకు విచారించలేదు.అప్పుడ వివేకానందరెడ్డి కుమార్తె చెప్పిన విషయాలపై విచారణ జరపలేదని ప్రశ్నించారు.వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం నాని మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ మరణంపైన,కోడెల శివప్రసాద్ ఆత్మహత్యపైన,ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్యపైన చంద్రబాబు ఎందుకు పుస్తకాలు వేయలేదన్నారు.అచ్చెన్నాయుడి శరీరం ఉందిగాని బుద్ధిలేదన్నారు.విషపురాతలతో చంద్రబాబు ఒక పుస్తకం అచ్చు వేయించాడని,దానిపై తన పేరుకుడా వేసుకోలేని పిరికి సన్యాసి చంద్రబాబు అన్నారు.పుస్తకంపై ఎక్కడా టీడీపీ పేరులేదు,ఇవన్ని అసత్యపు రాతలు కాబట్టే పేరు వేసుకునే ధైర్యంలేదన్నారు.చంద్రబాబు కుయుక్తులు,కుట్రలు చేసినా ,ఏ ప్రయత్నాలు చేసినా సీఎం జగన్ ఏం చేయలేరన్నావు. రాజకీయాల కోసం మహిళలను బజారున పడేసిన దురా మ్మర్గత చంద్రబాబుదన్నారు.ఇళ్ళలో ఉన్న మహిళల పోటోలు పుస్తకంలో అచ్చువేస్తారా!చంద్రబాబు లాంటి నీచ సంస్కృతి కలిగిన వ్యక్తి రాజకీయాల్లో ఎక్కడ లేడన్నారు.

# బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన కంటి వెలుగు

## ఇప్పటి వరకు 33,60,301

## మందికి నేత్ర పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కుల వృత్తి దర్జీపై ఆధారపడి జీవనం గడిపే మేరోళ్ల మురళిది నల్లగొండ పట్టణం సమీపంలోని భాస్కర్లబావి గ్రామం. కుట్టపనిపై వచ్చే ఆదాయంతో జీవనం గడిపే మురళికి చూపు సరిగా కనపబడేది కాదు. దీంతో చూపు సమస్య ఉండటం వల్ల రోజులకు కేవలం రెండు, మూడు గంటలు మాత్రమే పనిచేసేవాడు. అరకొర ఆదాయం ఉండడం చేత కుటుంబ నిర్వహణ కూడా అతీకష్టంగా ఉండేది. సమీపంలోని నల్లగొండ పట్టణానికి వెళ్లి నేత్ర వైద్యుడికి చూపించుకునే స్తోమత కూడా లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మురళికి ఎడారిలో ఒయాసిస్‌లా కనిపించింది. తమ గ్రామంలోనే ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరానికి వెళ్లి పరీక్ష చేసుకోగా ముందుగా 2.5 పాయింట్ రీడింగ్ గ్లాసులు అక్కడికక్కడే అందజేశారు. ఈ అద్దాలతో తనకు స్పష్టంగా కనిపిసోతనందని ఈ కంటి వెలుగు కార్యక్రమం తనలాంటి ఎంతోన మంది నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపిందని ఇంతమంచి కార్యక్రమం నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్‌కు మురళి కృతజ్ఞతలు తెలిపారు. కంటి వెలుగు ద్వారా లబ్ధి పొందిన సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి గ్రామానికి చెందిన డి చంద్రకళ అనే మహిళ మాటల్లో.. కండులన మసక మసకగా కనిపిస్తుంతడే.. పొలం పని చేసేటప్పుడు కష్టమైతుండే.. ఆసుపత్రిలో చూపిద్దామంటే పైసలు లేకపాయే.. నా బతుకు గింతే అనుకున్న .. కేసీఆర్ సార్ పెట్టిన కంటి వెలుగుతో నా కండ్ల సూపు సక్కగైంది. నాతోపాటు ఎంతో మంది పేదల జీవితాలకు కంటి వెలుగు సూపును ప్రసాదించింది. కంటి వెలుగు శిబిరాలలో నాణ్యమైన వైద్య సేవలు అందడంతోపాటు అక్కడికక్కడే కంటి అద్దాలు ఇస్తుండటంతో జోగులాంబ గద్వాల్ జిల్లాలో కంటి వెలుగు క్యాంపులకు పెద్ద ఎత్తున గ్రామీణులు హాజరవుతున్నారు. వైద్యపరంగా తీవ్ర నిర్లక్ష్యం చూపిన మారుమూల గ్రామాల వద్దకే అత్యాధునిక పరికరాలతో, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులతో నిర్వహించే కంటి వెలుగు క్యాంపులకు పెద్ద ఎత్తున తరలి వచ్చి నేత్ర సంబంధిత వ్యాధులకు తగువైద్య సలహాలు తీసుకోవడం, కంటి అద్దాలు పొందడం, అవసరం ఉన్న వారికి రెఫరల్ గ్లాసులు పొందడం జరుగుతుంది. ఈ విధంగా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లోనూ కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ రెండు విడత కంటి వెలుగు కార్యక్రమాల్లోనూ రికార్డు స్థాయిలో కంటి పరీక్షలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించగలమని వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు.

# తెలుగు నాట క్రియాశీలకంగా పని చేస్తున్న 'అరసం'

## అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి సుఖదేవ్‌సింగ్ సిర్సా



**తెనాలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సమాజంలోని అసమానతలను సామ్రాజ్యవాద విష సంస్కృతులను తనదైన భావజాలంతో ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ తెలుగు నాట క్రియాశీకంగా పని చేస్తున్న సాహిత్య సంస్థ అరసం 19వ రాష్ట్ర సభలు తెనాలిలో జరుపుకోవడం అభినందనీయమని అఃిల భారత అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సుఖదేవ్‌సింగ్ సిర్సా అన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో (అరసం) అభ్యుదయ రచయితల సంఘం 19వ రాష్ట్ర మహాసభలు, 80వ వార్షికోత్సవ వేడుకలు శనివారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆహ్లాదభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలుత అరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు పి.సంజీవమ్మ అరసం పతాకావిష్కరణ చేశారు. ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి, ప్రముఖ చిత్రకారులు ఎన్.వి.రామశాస్త్రి చిత్రించిన రచయితల చాయాచిత్ర ప్రదర్శన, పుస్తక ప్రదర్శలను ప్రారంభించారు. అనంతరం నేతి పరమేశ్వరశర్మ సాహిత్య వేదికపై జరిగిన ప్రారంభ సభకు మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు స్వాగతం పలుకగా అరసం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ రాచపాళం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించిన సభలో సుఖదేవ్‌సింగ్ సిర్సా ప్రారంభోపన్యాసం చేశారు. సుప్రసిద్ధ అభ్యుదయ కవి డాక్టర్ కత్తి పద్మరావు తమ కీలక ఉపన్యాసంలో కారల్‌మార్క్స్ యొక్క మౌళిక సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్ళడంలో అరసం 80వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని, దీని వెనుక ఎంతో విలువైన త్యాగాలు ఇమిడి ఉన్నాయన్నారు. తెలుగునాట తొలి అభ్యుదయ కవి వేమనగా అభివర్ణించారు. నాటి నుంచి నేటి వరకు అభ్యుదయ రచయితల సంఘం అభ్యున్నతి కోసం జరిగిన భావ సంఘర్షలను వివరించారు. దళిత బహుజనుల్లో వందల వేల వేమనలు తమ రచనల ద్వారా అభ్యుదయ సాహిత్యానికి వన్నెతెచ్చారని అన్నారు. ఆర్థిక విప్లవం, సామాజిక విప్లవం, సాహిత్యం విప్లవం, ప్రాధాన్యతలను వివరించారు. కులభూతాన్ని నిర్మూలించే క్రమంలో అభ్యుదయ సాహిత్యం ఒరవడిని గుర్తు చేశారు. అంబేద్కర్, పూలే ఆలోచనలు, ఆశయాలను అరసం మరింత ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరాన్ని వివరించారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ సాయిమాధవ్ బుర్రా స్వాగతోపన్యాసంలో ఆది నుండి అభ్యుదయ రచయితల సంఘం ప్రజల పక్షాన ప్రశ్నించడం ద్వారా తన ఉనికిని చాటుకుంటుందన్నారు. నేడు ఎదురవుతున్న అనేక సమస్యల పరిష్కారానికి అరసం సాహిత్య అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా అభ్యుదయ సాహిత్యం పోరాట పటిమతో ముందుకు వెళ్ళాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇదే సభలో నేతి పరమేశ్వరశర్మ స్మారక సంచిక క్రాంతిశర్మ కళాప్రస్థానం సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అరసం గౌరవాధ్యక్షులు డాక్టర్ పి.సంజీవమ్మ, అఃిలభారత కార్యదర్శి వినీత్‌తివారి, అరసం జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు డాక్టర్ రాపోలు సుదర్శన్, అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, గని తదితర ప్రముఖులు భోజన విరామ సమయం వరకు జరిగిన సభలో ప్రసంగించారు. అనంతరం తెలుగు సాహిత్యం దశ,దిశ అనే అంశంపై జిఎస్ చలం ముత్తేవి రవీంద్రనాథ్, ప్రొఫెసర్ మేడిపల్లి రవికుమార్, ప్రొఫెసర్ కె.శ్రీదేవి, కలం ప్రహ్లాదలు తమదైన భావజాలంతో ప్రసంగించారు. ప్రొఫెసర్ ఎస్.ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన తెలుగునాట=తెలుగుబాష గమనం,గమ్యం అనే అంశంపై జరిగిన సదస్సులో దివికుమార్, సత్యాజీ, సాకం నాగరాజు, యువశ్రీ మురళి, వక్తలుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు అరసం నిర్వహించిన సాహిత్య, క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు కనపర్తి బెన్‌హర్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. సంపాదకులు చెరుకుమల్లి సింగారావు అమరావతి మిర్రర్ సంచిక ఆవిష్కరణలో జి.ఓబులేసు సంచికను ఆవిష్కరించగా పి.సంజీవమ్మ, క్రోసూరు రవికుమార్, వి.వి.ఆచార్యులు, శిఖా అకాష్ తదితరులు సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలిరోజు కార్యక్రమంలో చివరిగా అభ్యుదయ కళాకారులు పలు జానపద గీతాలను ఆలపించారు. వివిధ ప్రాంతాల అభ్యుదయ కళాకారులు, అభుద్యయ సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ నివాసాలు ఎకరాల్లో.. పేదల నివాసానికి సెంటు భూమా?

## - సిఎం జగన్‌ను ప్రశ్నించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ


శనివారం టిడ్కో గృహాల వద్ద మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** సిఎం జగన్ నివాసాలు ఎకరాలలో పేదల నివాసానికి సెంటు భూమా అని ముఖ్యమంత్రిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రశ్నించారు. శనివారం 52 ఎకరాలలో టిడ్కో గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలను ఓట్ల కాలనీలుగా మారుస్తున్నారని విమర్శించారు. స్వంతింటి కల నెరవేరుస్తానని చెప్పి టిడ్కో గృహ లబ్ధిదారులకు ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్లు చేయిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పి, మడెం తిప్పి మహిళలను దారుణంగా వంచించారని రామకృష్ణ అన్నారు. గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన టిడ్కో గృహాలను 4 సంవత్సరాలుగా వారికి ఇవ్వకుండా, అరకొరగా మాత్రమే టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందచేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన ఇళ్లకు కూడా సరైన మౌళిక వసతులు కల్పించలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన తాడేపల్లి, హైదరాబాద్, బెంగుళూరులో ఎకరాల ప్రాంగణంలో ఇళ్లు నిర్మించుకొని పేదలకు ఇచ్చిన సెంటు భూమి, ఇళ్లను కూడా వారికి ఇవ్వకపోవటం దారుణమన్నారు. జగనన్న కాలనీలలో పెరిగిన నిర్మాణ వ్యయంతో ప్రభుత్వం అందిస్తున్న 1.80లక్షలకు కనీసం పునాదులు కూడా పూర్తికావన్నారు. అదికారులు, పార్టీ ఎంఎల్ఎలు చెపుతున్నా ముఖ్యమంత్రి వారి వాటలను పట్టించుకోకపోవటం వల్లనే ఆ కాలనీలు నిర్మాణాలు ఆగి పోయాయని అన్నారు. గృహ నిర్మాణం కోసం 5లక్షలు ప్రభుత్వం కేటాయించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలో 3 సెంట్లు ఇచ్చి పేద ప్రజలు కూడా గౌరవంగా ఇళ్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం చొరవచూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎ మారుతి వరప్రసాద్, చిలకలూరిపేట ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, వినుకొండ ఏరియా కార్యదర్శి బి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని, రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి బాబూరావు, రాము, ఏఐటియూసి ఏరియా అధ్యక్షులు పేలూరి రామారావు, సిపిఐ నాయకులు చెరుకుపల్లి నిర్మల, కందిమళ్ల వెంకటేశ్వర్లు, చౌటుపల్లి నాగేశ్వరరావు, సృజన్, శివలీల, లలితకుమారి, బొంతా భగత్‌సింగ్, నాయుడు శివకుమార్, పోటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


హోంమంత్రి తానేటి వనితను కలిసిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు

# చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం ఏర్పాటుచేయాలి

## హోం మంత్రి వనితను కోరిన ప్రభుత్వవిప్ ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మం డల కేంద్రమైన చిల్లకల్లులో ప్రధాన రహదారిపక్కనగల పోలీస్‌స్టేషన్ రోడ్డు విస్తరణలో కొంత భాగం పోతున్నందున పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం ఏర్పాటుచెయ్యాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు ఏపి రాష్ట్ర హోమ్‌మంత్రి తానేటి వనితను కలుసుకుని కోరారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలోని హోంమంత్రి కార్యాలయంలో శనివారం కలుసుకున్నారు. రోడ్డు విస్తరణకు మార్గం సుగమంచేస్తూ ఎంపిడిఓ కార్యాలయ సమీపంలోని ప్రభుత్వస్థలంలో నూతన పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేసేందుకు స్థలం కేటాయింపజేయాలని కోరారు. ఇందుకు మంత్రి వనిత సానుకూలంగా స్పందించారని విప్ ఉదయభాను తెలిపారు.

# దమ్ముంటే నాపై కేసులు పెట్టండి

## తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సవాల్ విసిరిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తొడకొట్టారు. ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకుపడుతూ మీసం మెలేశారు. దమ్ముంటే నాపై కేసులు పెట్టండి అంటూ ఛాలెంజ్ విసిరారు. శనివారం అనంతపురంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జెసి ప్రభాకర్‌రెడ్డి ఆవేశంతో మాట్లాడుతూ9.. ఇటీవల తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జెసి ప్రభాకర్‌రెడ్డిపై హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. అన్ని కేసులు ఉన్న వ్యక్తిని ఎందుకు అరెస్టు చేయలేదంటూ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రశ్నించారు. జెసిని లోపల వేయకుంటే ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. తాజాగా బిఎస్-3 వాహనాల కొనుగోలులో జరిగిన అక్రమాలను మరోసారి పెద్దారెడ్డి తెరపైకి తెచ్చారు. నకిలీ ఇన్సురెన్స్ డాక్యుమెంట్లు అంశంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై విలేకర్ల సమావేశంలో జెసి ఒక్కసారిగా ఫైర్ అయ్యారు. ఇప్పటికే వాహనాల అక్రమ రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన విషయంలో 156 రోజులు కడప సెంట్రల్ జైలులో ఉండి బాధపడ్డారు. అని అదే అంశంపై పెద్దారెడ్డి మరోమారు కేసులు పెట్టాలని డిమాండ్ చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిపైనా వ్యక్తిగత దూషణలకు దిగారు. దమ్ముంటే తనపై మరోసారి నకిలీ ఇన్సురెన్స్ విషయంలో కేసు నమోదు చేయాలని ఛాలెంజ్ చేశారు. పెద్దారెడ్డి మాటలు విని అధికారులు ఎవరు ఇలాంటి పనులు చేయరని తెలిపారు. ఏదైనా వాహనం రిజిస్ట్రేషన్ చేయాలంటే చట్ట ప్రకారం ఉండాల్సిన డాక్యుమెంట్లు అన్ని ఉండాలి అని జెసి చెప్పారు. గతంలోనే ఈ విషయంపై కేసులు నమోదయ్యాయి. నకిలీ పత్రాలతో ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేశారు. మళ్లీ నకిలీ భీమాపై కేసు పెట్టాలని ఎమ్మెల్యే చెప్పడం అవివేకం అని జెసి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. మేము కొనుగోలు చేసిన సమయంలో 63 వాహనాలను అశోక్ లైలాండ్ అమ్మకాలు సాగించింది. స్క్రాప్ అన్నప్పుడు విడిభాగాలు అమ్మాలి, మా వద్ద ఫుల్ వాహనానికి జిఎస్‌టి కట్టించుకున్నాను. ఇటీవల 22 వేల కార్లు హిమాచల్ ప్రదేశ్‌లో పట్టుకున్నారు. దేశంలో ఒక్క ప్రభాకర్‌రెడ్డి మినహా ఎవరిపైనా కేసులు పెట్టలేదు అని ప్రభాకర్‌రెడ్డి ఆక్రోశం వ్యక్తం చేశారు.

# జిల్లా పరీక్షల కమిటీలను నియమించిన ఇంటర్ బోర్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు జిల్లా పరీక్షల కమిటీలను నియమిస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన కమిటీల కన్వీనర్లను, సభ్యులను బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శనివారం ప్రకటించారు. ఇప్పుడు నియమించిన కమిటీలు వార్షిక పరీక్షలతోపాటు.. మే, జూన్‌లో నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల వరకు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా పరీక్షల కమిటీలు థియరీ పరీక్షలతోపాటు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను కొనసాగుతారని ఉత్తర్వులో పేర్కొన్నారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, నోడల్ ఆఫీసర్లు డెక్‌లకు కన్వీనర్లుగా కొనసాగుతారు. జిల్లాల్లోని సీనియర్ ప్రిన్సిపాల్, సీనియర్ లెక్చరర్ కమిటీ సభ్యులుగా కొనసాగుతారు. ఇంటర్ బోర్డ నియమించిన జిలాలన పరీక్షల కమిటీల కన్వీనర్లు, సభ్యులు నేటి(ఆదివారం) నుంచే జిల్లా హెడ్‌క్వార్టర్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువ పరీక్షా కేంద్రాలు ఉన్న నేపథ్యంలో 5 మందితో కమిటీలను ఏర్పాటు చేయగా.. మిగిలిన జిల్లాల్లో కొన్నింటిలో ముగ్గురితో.. మరికొన్నింటిలో ఇద్దరితో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ నెల 15న ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 2201 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణ అధికారి జయప్రదబాయి తెలిపారు. ఏ కాలేజీ యాజ మాన్యం కూడా విద్యార్థులకు హాల్ టికెట్లను ఇవ్వకుండా ఇబ్బంది పెట్టొద్దన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకొనేలా అన్ని సౌకర్యాలను కాలేజీల యాజ మాన్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,62,153 మంది జనరల్ విద్యార్థులు, 93,298 మంది ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారు. జనరల్ విద్యార్థుల కోసం 1709 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఒకేషనల్ విద్యార్థుల కోసం 492 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం సెషన్ పరీక్షలు 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్న సెషన్ పరీక్షలు 2 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ నెల 15న ప్రారంభమయ్యే ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 5 వరకు కొనసాగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## సర్కార్‌తో చర్చించి సమస్య పరిష్కరిస్తా : డిప్యూటీ సీఎం



**సాలూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్ల రెన్యువల్ సమస్య పరిష్కరించాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు విద్యా వాలంటీర్ల సంఘం,గిరిజన సంఘం కమిటీ నాయకులు వినతిపత్రం అందించారు. శనివారం ఉదయం డిప్యూటీ సీఎం నివాసం వద్దకు వెళ్లి రాష్ట్రంలో సుమారు 1500 మంది మాతృభాష విద్య వాలంటీర్లు గా విధులు నిర్వహిస్తున్నారని, 2022 23 రెన్యువల్ సమస్య పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.భాష విద్యా వాలంటీర్ల సంఘం నాయకులు ఆ.నందరావు, సరభునాయుడు, చిట్టిబాబు, దోంభూ, మాసయ్య, యల్లంగు, గిరిజన సంఘం జిల్లా నాయకు లు అప్పారావు, అవినాష్, సుందరరావు, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్‌లో 481 కేసులు పరిష్కారం

**– కోర్టు జడ్జి సబ్బవరపు వాణి**



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో మొత్తం 481 కేసులు పరిష్కారించడం జరిగిందని మండల న్యాయసేవా కమిటీ చైర్మన్,జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐపీసీ కేసులు18,చెక్ బౌన్స్ కేసులు 9, ప్రాంశరీనోట్ కేసులు7, స్ముృట్నీ, ఈపీ8,మనోవర్తి 1, బ్యాంకు పిఎల్సీ1, అలాగే ద్వితీయ శ్రేణి న్యాయస్థానం క్రిమినల్ కేసులు 435, మొత్తం 481 కేసులును న్యాయమూర్తి వాణి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ కేశవరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లు సత్యాజీ,ప్రధాన కార్యదర్శి కె.వివిఎస్. రామరాజు, న్యాయవాదులు జి.సూరిదేముడు, బి.త్రిమూర్తులు, వారాది ఈశ్వరరావు, ఎం.చంద్ర శేఖర్, శర్మ,ఆర్ సత్యనారాయణ, బి.సత్యనారాయణ, అనురాధ, చిట్టిబాబు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు చేయాలి



**పాచిపెంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం సక్రముగా అమలు చేయాలని ఉపాధి కూలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. మండలంలో శనివారం కర్రివలస జంక్షన్ వద్ద ఉపాధి కూలీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు తుమ్మలపాటి నారాయణ, కరణం గోపి మాట్లాడుతూ, పనిచేసే చోట మౌలిక సదుపాయాలు, కల్పించాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, నీడ కోసం టెంటులు వెయ్యాలని అన్నారు . గుణపాలు పారలు పనిముట్లు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని అందులో భాగంగానే నిర్మల సీతారామను ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీని నిర్వీర్యం చేసే పద్ధతిలో కేటాయింపులు చేశారని ఆయన అన్నారు. వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాలనీ నిర్వీర్యం చేశాయని, ఉపాధి చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో ప్రతి కూలికి 600 రూపాయలు చొప్పున కూలి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, వలసలు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కరోనా కాలంలో పట్టణాల నుండి గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ మంది ప్రజలు చేరుకున్నారన్నారు. అందరుకి ఉపాధి కూలీలు పనులు ఇవ్వాలని గిట్టుబాటు కూలి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని లేదంటే మరలా వలసలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. 2005లో వచ్చిన ఉపాధి చట్టం వామపక్ష పార్టీల పోరాటాల వలన ఎర్రజెండా నాయకత్వంలో వచ్చిన చట్టాన్ని సక్రమంగా అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

## లోక్‌అదాలత్‌లో 1473 కేసులు పరిష్కారం




**పార్వతీపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కోర్టులో జరిగిన లోక్‌అదాలత్ కార్యక్రమంలో 1473 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 2వ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు మాట్లాడుతూ వివాదాలు పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని మార్గమని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన వాది, ప్రతివాదులతో చర్చలు జరిపి రాజీ చేసి కేసులో పరిష్కరించారు. మోటార్‌వాహనాల యాక్సిడెంట్ కేసులు 13, సివిల్ కేసులు 15, ఎస్ టిసి కేసులు 1250, ఐపిసి కేసులు 20, క్రిమినల్ అడ్మినిస్ట్రేషన్ కేసులు 155, మెయింటెనెన్స్ కేసులు–5, ఎన్ఐ యాక్ట్ కేసులు–3, సివిల్ అప్పీల్ కేసులు–2, క్రిమినల్ అప్పీల్ కేసు–1 మొత్తం 1473 కేసులు పరిష్కారం చూపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.యజ్ఞనారాయణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రమేష్, అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీని విజయవం చేయాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ, లక్షలాది మందితో జరుగుతున్న కార్మిక, కర్షక ఐక్యతా ర్యాలీని విజయవంతం చేయాలని సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సు పిలుపునిచ్చింది. స్థానిక కె.ఎల్.పురం సమీపంలోని ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 5 చలో ఢిల్లీ విజయవంతం కోరుతూ జిల్లా సదస్సు నిర్వహించారు. సదస్సుకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, అధ్యక్షతన జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రపు సూర్యనారాయణ ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంపదనంతా పెట్టుబడిదారులు, కార్పొరేట్లు దోచుకుంటున్నారన్నారు. దేశ ప్రజలపై ఎక్కువ పన్నులు మోపడంతో మధ్యతరగతి, సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నవరత్నాలుగా పేరొందిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు పొట్నూరి శంకరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాడు అప్పారావు, కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి రకోటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్ నాయుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గోపాలం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లోకవరపు ఆదినారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న నమ్మకం వమ్ము చేయవద్దు : జెడ్పి చైర్మన్




**బొబ్బిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** జగనన్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని జిల్లా పార్టీ కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు శిక్షణా కార్యక్రమంలో పట్టణపార్టీ సచివాలయ కన్వీనర్ రేజేటి విష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ నాయకులకు పార్టీ కన్వీనర్లు, గృహసారదులకు, వాంటీర్లకు దిశ నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు మనందరి కృషి అవసరమన్నారు. పార్టీ పనితీరు, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందుతున్నాయా లేవా అని ఆరాతీయాలన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులు వైసీపీ ప్రభుత్వం చేసి చూపుతుందన్నారు. పోరపెచ్చులు లేకుండా, వర్గవిబేధాలకు తావు లేకుండా సీనియర్లు వద్ద సమస్యలు చెప్పి పరిష్కరించుకోవాలన్నారు. లేదని పార్టీకి దోహదం చేస్తామంటే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, ఇంటి గోపాలరావు, వైస్ చర్మన్లు మురళీకృష్ణారావు, పార్టీ సీనియర్ నాయకులు శంబంగి వేణుగోపాల నాయుడు, శంబంగి శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందివడంలో ముందుండాలి



**గరివిడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులో అటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులు, రైతులకు అందించేందుకు ప్రభుత్వ అధికార సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఒ మీసాల విజయలక్ష్మి కోరారు. గరివిడి మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలాధ్యక్షురాలు మీసాల విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె వ్యవసాయ, విద్య, వైద్య, గృహనిర్మాణం, నీటిపారుదల, తదితరశాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రజావసరాలు తీర్చే క్రమంలో అన్ని శాఖల అధికారులు ముందుండాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీరు అందివడంలో శ్రద్ధ కనబరచాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకి ప్రయత్నించాలని సూచించారు. గృహనిర్మాణ పనులు వేగవంతంకి యత్నించాలన్నారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయువతంగా పని చేయాలని ఆమె పేర్కొన్నారు. సమావేశం అంతా సాఫీగా సాగింది. సమావేశంలో ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, ప్రత్యేక అధికారి డాక్టర్ జె.వి రమణ, ఉప తహశీల్దార్ బోడసింగి సురేష్‌కుమార్, వైస్‌ఎంపిపి జి.వి శ్రీరాములనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, అన్నిశాఖాధికారులు పాల్గొన్నారు. కాగా సమావేశంలో అధికారులు, ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్ ఇతర ప్రతినిధులకు హిమోగ్లోబిన్ రక్తపరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, రక్తహీనతకు దూరంగా ఉండాలని ఎంపిపి కోరారు.

## బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**మక్కువ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వరుణ్ మాట్లాడుతూ మక్కువ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కొండగొర్రి యోగేశ్వరి విద్యార్థిని శుక్రవారం మృతి చెందిందని దీనికి కారణం ఉపాధ్యాయులు, ఎఎన్ఎం నిర్లక్ష్యం వహించడం వలన ఆమె మృతి చెందిందని ఎస్ఎఫ్ఐ ప్రతినిధుల బృందం సామంతవలస గ్రామానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇటీవల విద్యార్థిని శెలవులు నిమిత్తం ఇంటికి వెళ్లి తిరిగి హాస్టల్‌కి రాగా అనారోగ్యానికి గురికావడంతో వైద్యం కోసం ఆసుపత్రిలో జాయినింగ్ చేయించామని, ఆ సమయంలో పాఠశాల సిబ్బంది బాధ్యత నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ఇంటర్ చదువుతున్న ఆమె కుమార్తె మృతి చెందడంలో గురుకుల కెజిబివి సిబ్బంది నిర్లక్ష్యంగా ఉందని దర్యాప్తు జరిపి బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు.

## పెదమరికి మెడికల్ క్యాంప్ నిర్వహించాలి



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** పెదమరికిలో అత్యవసరంగా మెడి కల్ క్యాంపు నిర్వహించి, గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి కిడ్నీ వ్యాధికి మూల కారణం తెలుసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. తక్షణమే పంచాయతీ మొత్తం వైద్య పరీక్షలు నిర్వహించాలని శనివారం సీపీఐ పార్టీ ఆఫీసు నుంచి ప్రకటన విడుదల చేశారు. పెదమరికి గ్రామంలోని కిడ్నీ వ్యాధితో మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## పర్యవేక్షణ కమిటీలో శివ, శేషగిరిలకు స్థానం





**విజయనగరం (ప్రభాత వార్త) :** పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో మీడియాలో ఎన్నికల ప్రచారానికి సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం జితల్లా స్థాయి మీడియా దృవీకరణ, పర్యవేక్షణ కమిటీలో మీడియా తరపున దూరదర్శన్ కరస్పాండెంట్ పి.ఎస్.ఎస్.వి.శివప్రసాద్, కేబుల్ నెట్‌వర్క్ తరఫున మైత్రి మీడియా బ్యూరో చీఫ్ జె.శేషగిరి సభ్యులుగా నియమితులయ్యారు. ఈమేరకు కమిటీని ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ ఉంటూనే ఇతర సభ్యులుగా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్‌లు కొనసాగుతారు. వీరితో పాటు మీడియా తరపున శివప్రసాద్, శేషగిరిలకు స్థానం కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రచార, ప్రసార మాధ్యమాలలో ముఖ్యంగా అన్ని టీవీ ఛానల్స్, దిన, వార, పక్ష, మాస పత్రికలలో, ఆకాశవాణి, ఎఫ్ఎంలలో అభ్యర్థులు, పార్టీ నిర్వహించే ప్రచార కార్యక్రమాలపై కమిటీ దృష్టి సారిస్తుంది. ఎప్పటికప్పుడు ఖర్చులను పరిశీలిస్తుంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 12 ఫిబ్రవరి 2023

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఓ



**మక్కువ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలో ములక్కాయవలస కాశీ పట్నం గ్రామాలు, మక్కువ శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సందర్శించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల టీకా నిర్వహణ కార్యక్రమాన్ని వాటి నమోదు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అక్కడకు వచ్చిన బాలింతలతో మాట్లాడి అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. పిల్లల రక్త హీనత నివారణ కొరకు వేస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ లను పరిశీలించి ఎంత మంది కి వేశారు అనే అర్హుల జాబితాను పరిశీలించారు. అనంతరం కాశీపట్నం లో కెజిబివి హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ చేసి, ఆరోగ్య నిర్వహణ రికార్డులను పరిశీలించి హీమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న వారిపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు రక్తహీనత, పౌష్టికాహారం, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు అంశాలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. అనంతరం మక్కువ, శంబర పిహెచ్‌సిలను సందర్శించి టీకా నిల్వలను, రికార్డులను పరిశీలిచారు. మక్కువ పిహెచ్‌సిలో రక్తహీనత నివారణ కోసం ఇచ్చే ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ వేసుకున్న గర్భిణీతో మాట్లాడి పలు ఆరోగ్య సలహాలు ఇచ్చారు. అటు క్షేత్ర స్థాయిలోను, ఇటు ఆరోగ్య కేంద్రాల్లోను ప్రజలకు అన్ని వైద్య ఆరోగ్య సేవలు అందేలా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ డి.కిరణ్ కుమార్ రెడ్డి, సూపర్ వైజర్ డి.వి.రత్నం, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరితో అల్బోండజోల్ మాత్రలు మింగించాలి



**విజయనగరం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతీ ఇంటికి అల్బోండజోల్ మాత్రలు పంపిణీ చేసి మింగించాలని రాకోడు పి.హెచ్.సి వైద్యాధికారులు జగదీష్, శ్రావణి సూచించారు. శనివారం వైద్యాధికారులు జొన్నవలస గ్రామంలో ప్రజలు, అంగన్వాడీ పిల్లలకు డిఇసి, అల్బోండజోల్ మాత్రలు ప్రతీ ఇంటికి వెళ్ళి మాత్రలు వేయించారు. ఫైలేరియా బారిన పడకుండా ఉండేందుకు మాత్రలు వేసుకోవాలని అందరికీ అవగాహన కల్పించి మాత్రలు మింగించారు. వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు ఈ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పిల్లతో మాత్రలు మిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మాణిక్యం, ఎంహెచ్ఒ రాజు, పిహెచ్ ఎన్.రాముడమ్మ, సూపర్‌వైజర్లు శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్‌ల చిన్నారావు, కృష్ణ, ఎ.ఎన్.ఎంలు, హెచ్.వి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపి సోషల్ మీడియా కన్వీనర్‌గా మంత్రి



**గుర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండల వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా మంత్రి పైడినాయుడు, కో కన్వీనర్‌లుగా పతివాడ కృష్ణమోహన్, మీసాల సంతోష్, వల్లూరి నరసింహ మూర్తి, సిరిపురపు గణేష్ తదితరులను వైసిపి అధిష్టానం ఖరారు చేసింది. వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్, కోకన్వీనర్లుగా నియమించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీపీ పొట్నూరు ప్రమీల, సన్యాసినాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## కర్రోతుకు అంత 'వీజీ' కాదు..!

### కలుపుగోలుతనం లేమే శాపం..! సహకరించని పార్టీ పెద్దలు..!



**విజయనగరం (ప్రభాత వార్త) :** నాయకుడికి కలుపుగోరుతనమే అలంకారం. మృదు సంభాషణ, చిరునవ్వుతో పలకరింపు, అందరినీ కలుపుకుని వెళ్లే తత్వం, పేరుపేరున పరామర్శ... వంటివి ఏ నాయకత్వానికైనా వన్నె తెస్తాయి. నేనున్నానంటూ భుజం తట్టి నడిపించే సమర్ధతతో పాటు అందరిలో ఒకడిగా మమేకమైతేనే తప్ప అనుచరులను ఆకట్టుకోలేడు. ఇదంతా ఎందుకు, ఎవరికోసం? అనుకుంటున్నారా..? ఇదిగో ఆ విషయానికే వస్తున్నాం... నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా కర్రోతు బంగార్రాజుని తెలుగుదేశం పార్టీ అధినేత నియమించారు. ఇది ఒకరకంగా సాహసోపేత నిర్ణయమనే చెప్పాలి. అయితే బంగార్రాజుకు ఇదొక అవకాశమే అని చెప్పక తప్పదు. కర్రోతు ఇన్‌ఛార్జిగా నియమితులవ్వడం ఆ పార్టీలోనే చాలా మందికి అర్థం కాని ఓ రాజకీయ ధర్మ సందేహమే. ఒకటి మాత్రం వాస్తవం. అదేమిటంటే ఏ పరిస్థితుల్లోనైనా పార్టీనే అంటిపెట్టుకుని, పార్టీ అభివృద్ధి కోసం అవసరమైతే జేబు నుంచి పైసా తీసిన పెన్నిధిగా బంగార్రాజుకు అటు పార్టీలోనూ, ఇటు స్థానికంగాకూ ఓ గుర్తింపు ఉంది. బంగార్రాజుకి రాజకీయంగా అవకాశం వచ్చిందని ఆయన సహచరులు, అనుచరులే ఉప్పొంగిపోయారు. ఇన్నాళ్లు పార్టీకి కర్రోతు చేసిన సేవలకి ఓ గుర్తింపు వచ్చిందనుకున్నారు. అయితే బంగార్రాజుకున్న ఆ ఒక్క బలహీనత ప్రస్తుతం అనుకూలం రాజకీయం కన్నా ప్రతికూల ప్రభావమే ఎక్కువగా కనిపిస్తోంది.

**'బంగారు' అవకాశమే..!**

నిజానికి కర్రోతు ఇన్‌ఛార్జిగా నియమితులవ్వడం వెనుక రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ అప్పటి వరకు ఆ నియోజకవర్గం పరిధిలో పని చేసిన ఏ నేతా కూడా తన వారసుడిని సిద్ధం చేయకపోవడం ప్రధాన అంశమే. నెల్లిమర్ల నియోజకవర్గం గతంలో భోగాపురం నియోజకవర్గంగా కొనసాగింది. అదేమి విచిత్రమోగానీ ఈ నియోజకవర్గం నుంచి రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన ఏ పార్టీ నాయకుడు కూడా వారసత్వాన్ని తయారు చేసుకోలేకపోయారు. ఇప్పుడదే కర్రోతు బంగార్రాజుకి బాగా కలిసివచ్చింది. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చిన కొమ్మూరి సంజీవరావు తన రాజకీయ వారసుడిని సిద్ధం చేయలేకపోయారు. అలాగే అదే నియోజకవర్గం నుంచి సుదీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించిన పెనుమత్స సాంబశివరావు కూడా రాజకీయ వారసుడిని తీర్చిదిద్దలేకపోయారు. సుదీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించిన పతివాడ నారాయణస్వామి కూడా రాజకీయ వారసుడిని అందించలేకపోయారు. వీరంతా రాజకీయాల్లో ఆరితేరినవారే. అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందినవారే. మచ్చలేని నేతలుగా ప్రజల మధ్య విశేష కీర్తి ప్రతిష్టలు కలిగినవారే. కానీ రాజకీయ వారసులని అందించలేకపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి దిశా నిర్దేశం చేసి, కార్యకర్తలకు మార్గదర్శనం వహించేందుకు ఒక నాయకుడు కావాల్సి వచ్చింది. ఆ అదృష్టం కర్రోతును వరించింది. దానిని నిలుపు కోవడం కర్రోతు బాధ్యత అయ్యింది. కానీ కర్రోతు నాయకత్వంపై రుసరుసలు, విసవిసలు, గుసగుసలు అంతకంతకూ ఎక్కువవుతున్నాయి. ఇందుకు కర్రోతు ప్రవర్తనే ప్రధాన కారణమైంది. ఆయన మాట తీరు మాయని మచ్చగా మారింది. ప్రధానంగా కర్రోతుకు నోటిదురుసెక్కువ అన్నది జోరుగా ప్రచారం సాగుతోంది. అందరినీ కలుపుకుని వెళ్లాల్సిన నాయకుడు నోటి దురుసుతో అందరినీ దూరం చేసుకుంటున్నారని సాక్షాత్తు తెలుగు తమ్ముళ్లే బహిరంగంగా వ్యాఖ్యానించడం గమనార్హం.

**కొండను ఢీకొట్టాలి !**

ముఖ్యంగా నెల్లిమర్ల నియోజకవర్గానికి ప్రస్తుతం అధికార పక్షమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడిని కర్రోతు తక్కువ అంచనా వేసినట్లే కనిపిస్తోంది. అసలే అధికారపక్షం.. ఆపైన రాజకీయ చతురత. అన్నింటికీ మించి అనుభవం రంగరించిన ఉద్ధండుడు.. అయినప్పటికీ బడ్డుకొండను ఎదుర్కొనే విషయంలో కర్రోతు సరైన రీతిలో వ్యవహరించడం లేదన్న ప్రచారమూ జరుగుతోంది. గతంలో బడ్డుకొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. పైగా ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనుకు కాబోయే వియ్యంకుడు. రాజకీయంగా బలమైన స్థానాన్ని, అధికారపక్షంలో ఓ ప్రత్యేక గుర్తింపును కలిగి ఉన్న వ్యక్తి. బడ్డుకొండను తక్కువ అంచనా వేయడం సరికాదు. అటువంటి బడ్డుకొండను ఎదుర్కోవాలంటే సరైన వ్యూహం, రాజకీయ కార్యాచరణ ఉండాల్సిందే. ఇదే విషయం తెలుగుదేశం పార్టీ నియజకవర్గ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. పైగా నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో భోగాపురంతో పాటు పూసపాటి రేగ, నెల్లిమర్ల, డెంకాడ మండలాలు ఉన్నాయి. కర్రోతు బంగార్రాజు కేవలం భోగాపురం మండలానికే పరిమితం. మండల నాయకుడిగా మాత్రమే గుర్తింపు పొందారు. పూసపాటిరేగ, నెల్లిమర్ల, డెంకాడ మండలల్లో కర్రోతుకి రాజకీయ గుర్తింపు నామ మాత్రమే. ఈ పరిస్థితుల్లో బడ్డుకొండకు ధీటుగా నియోజకవర్గంలో రాజకీయ పథక రచన చేయకపోతే ఫలితం శూన్యమే.

**అసమ్మతి సెగ..!**

కర్రోతుకి పార్టీ నుంచే మద్దతు అంతంత మాత్రంగా కనిపిస్తోంది. ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి క్రమంగా అసమ్మతి సెగ అంతకంతకూ ఎక్కువవుతోంది. ముఖ్యంగా ఇప్పటి వరకు ఆ నియోజకవర్గంలో ఒక వెలుగు వెలిగిన మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడుని తక్కువ అంచనా వేయడం సరికాదు. కర్రోతుకి పతివాడ కలిసి రావడం ఒక కలే. పతివాడకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రత్యేక వర్గమే ఉంది. దాదాపు అన్ని వర్గాలను పతివాడ ప్రభావితం చేయకమానరు. కానీ ఆ పతివాడతో కర్రోతుకు రాజకీయ సత్సంబంధాలు లేవు. పైగా కర్రోతు నియామకంపై పతివాడ గుర్రుగానే ఉన్నారు. ఆయన వర్గం సంగతి వేరే ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. దీనికి తోడు జిల్లా స్థాయి నాయకులు సైతం కర్రోతుకు కలిసివచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. పార్టీ పెద్దల ఆశీస్సులు కర్రోతుకు అంతంత మాత్రమే. ఆయన నోటిదురుసుతనమే శాపంలా మారింది. కలుపుగోరుతనంలో కర్రోతు విఫలమయ్యారనే చెప్పవచ్చు. తన నియామకం తరువాత నియోజకవర్గం పరిధిలో పార్టీలో ఏర్పడిన అసమ్మతిని సమసేలా చేసి అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంలో కూడా కర్రోతు ఆశించిన ఫలితాలను సాధించలేకపోయారు. ఓ జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుడిలా కర్రోతు ఇస్తున్న ప్రకటనలు చూసి నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లు, నేతలు నవ్వుకుంటున్నారు. ఇదేమి తీరని దుమ్మెత్తి పోస్తున్నారు. ఇలాగైతే కర్రోతు పార్టీని ఏకతాటిపై నడిపించడం కాదు కదా.. ఎంతో కాలం కొనసాగలేరని పెదవి విరుస్తున్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఒక పరీక్షే. పార్టీలో కర్రోతుకు రాజకీయ పరీక్షే. ఈ పరీక్షలో ఎవరు గెలుస్తారో.. కాలమే చెప్పాలి.

## చిరుధాన్యాల దేశీయ విత్తన బ్యాంకు కేంద్రంగా కేసలి గ్రామం



**పాచిపెంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** చిరుధాన్యాల సాగుకు విత్తనం బ్యాంకుగా కేసలి గ్రామాన్ని అభివృద్ధి పరచాలని రైతు సాధికారిక సంస్థ, స్టేట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ దేవుళ్ళు అన్నారు. మండలంలో శనివారం కేసలి ప్రాంతాల్లో గల గులిరాగి క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 పురస్కరించుకుని రాబోయే ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి చిరుధాన్యాల దేశీయ విత్తనాలను గ్రామానికి అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఆసక్తిగల రైతులను గుర్తించి జాబితా ల ను అందించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ప్రకృతి సేద్య పద్ధతిలో సాగుతున్న గులిరాగి క్షేత్రాలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ ఎంత చిరుధాన్యాలను సాగుచేసిన అంత మొత్తాన్ని కూడా కొనుగోలు చేస్తామని కావున రైతులు కనీసం 25 సెంట్లు భూమిలో ఏదో ఒక చిరుధాన్యాల సాగును చేపట్టాలని విత్తనాన్ని ఉచితంగానే అందిస్తామని కాకపోతే ఎంత విత్తనం తీసుకుంటే అంతకు రెట్టింపు విత్తనాన్ని తిరిగి రైతు సాధికారిక సంస్థకు మరల ఇవ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు. దీనివలన విత్తన బ్యాంకును వృద్ధిచేసి ఇతరత్రా జిల్లాలోని వివిధ గ్రామాలకు సరఫరా చేయొచ్చని అన్నారు. అలాగే ఏకపంట విధానాన్ని విడనాడి బహుళ పంటలను వేసుకోవాలని ఒకే పంటను సాగు చేయడం వలన పురుగులు మరియు తెగుళ్ళ ఉధృతి ఎక్కువగా ఆశించి పంటను నష్టపరుస్తాయని ఆయన రైతులకు సూచించారు.కావున మొక్క జొన్న పత్తి మొదలగు పంటలలో అంతర పంటలతో పాటుగా ఎర్ర పంటలు కంచె పంటలు వేసుకుంటే పురుగుల ఉధృతి గణనీయంగా తగ్గుతుందని కావున రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రతి రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ మోడల్ ప్లాట్లను ఏర్పాటు చేసే విధంగా ప్రకృతి సేద్య సిబ్బంది, రైతు భరోసా కేంద్రం సిబ్బందిని అనుసంధానం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ద్రవ జీవామృతం తయారీని రైతులకు వివరించారు. అనంతరం పంట దిగుబడి పొందాలంటే భూమి సారవంతంగా ఉండాలని దానికి ఏకైక మార్గం నవధాన్యాలు సాగు చేసి నేలలో కలియదున్నాలని రైతులను కోరారు. అనంతరం చిరుధాన్యాల సాగు ఆరోగ్యం బాగు, నవధాన్యాల సాగు నేలతల్లి బాగు వంటి నినాదాలతో ర్యాలీని నిర్వహించి రైతులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు సిఆర్పిలు తిరుపతినాయుడు, బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ బాడ్మింటన్ క్రీడాకారుడుకు ఘన సన్మానం



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఎస్.కోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం క్లబ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ స్థాయి బాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ఎస్.కోటకు చెందిన ఖలిలుల్లా (అస్లాం)ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని అస్లాంను శాలువా కప్పి సన్మానించారు. అస్లాం ఇటీవల కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ చాంపియన్ షిప్35 విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచి మార్చి నెలలో గోవాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైయ్యాడని అస్లాం కోచ్ ధర్మవరం జడ్పీ హైస్కూల్ పీడీ పి.శ్రీరాములు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ అస్లాం జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం గర్వకారణమని అస్లాం జాతీయ పోటిలకు వెళ్లె ఖర్చు మొత్తం మేమే భరిస్థామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట ముంతాజ్ హోటల్ యాజమాన్యం సిలార్, ఖాధర్, రసూల్‌లు అస్లాంను అభినందించి 10,000 వేల రూపాయలు విలువచేసే బాడ్మింటన్ కిట్ ను అందజేశారు.అలాగే కడపజిల్లా ప్రొద్దుటూరుకు చెందిన సోదరుడు ముగ్దుమ్ బ్రదర్స్ అయిదు వేల రూపాయల విలువచేసే బాడ్మింటన్ షూస్ అందజేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్ సత్యశేఖర్, స్టోన్ క్రషర్ వెంకటరావు, ఆనలమొహన్, ఆనలరమేష్, సూరిబాబు,మంధా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పనికి తగ్గ వేతనం అందుతుందా!

### ఎంపిడిఒ రఘునాథచారి



**సంతకవిటి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలో చింతలపేట గ్రామంలో శనివారం నాడు ఎంపీడీవో రఘునాథ చారి ఉపాధి హామీ పథకంలో కూలీలు ఏ విధంగా పనిచేస్తున్నారు. పనికి తగ్గ వేతనం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు కూడా ఒకరి తరుపున ఒకరు పనిలోకి రాకూడదని చెప్పారు. ఎనిమిది గంటల అయ్యేసరికి పనికి హాజరుకావాలని చెప్పారు. తిరిగి బతికున్నంత వరకు కూడా పనిలో ఉండాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల నీరు అందుబాటులో ఉండాలి మెట్లు వేయించాలి అందేటట్లు చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకి చెప్పడం జరిగింది. మండలంలో చింతలపేట గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమం చేపట్టడం జరిగింది అందరికీ ఇల్లు బిల్లులు అందజేయలేదు అడిగి తెలుసుకోవడం జరిగింది.

## రైతులకు తీరని అన్యాయం



**రామభద్రపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలో జన్నివలస గ్రామంలో టీడీపీ పార్టీ నాయకుడు యోగినాయుడుకు అనార్యోగంగా ఉండటం వలన ఆయన పరామర్శించేందుకు బొబ్బిలి నియోజకవరగ ఇన్‌ఛార్జి బేబినాయన, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ పాల్గొన్నారు. రైతులు వారుడు పడుతున్న బాధలను వినతి పత్రం ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి వైఎస్సార్ ప్రభుత్వం ఎవరినీ వదలకుండా రక్తాన్ని జలగలా పీల్చేస్తోందని ఎవరికీ మనశ్శాంతి లేకుండా చేస్తోందన్నారు. ప్రభుత్వం గద్దె దిగే రోజులు దగ్గర పడ్డాయని మన అందరికీ కష్టాలు పోయే దగ్గరలో ఉన్నాయన్నారు.

## అమర గాయకుడు ఘంటశాలకు నివాళులు




**గరివిడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** స్థానిక సహాయ్ పార్క్‌లో అమర గాయకుడు ఘంటశాల వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సహాయ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎస్.ఎం.ఎస్ పరిశ్రమ డైరెక్టర్ వాకాడ గోపి, సహాయ్ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాసరావు, పి.కుమార్ తదితరులు ఘంటశాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాన గంధర్వుడు ఘంటశాల సంగీతాభిమానుల హృదయాల్లో నిరంతరం నిలిచే ఉంటారని వాకాడ సోదరులు శ్రీనివాసరావు, గోపీలు స్పష్టం చేశారు. ఆయన తెలుగు సినీ సంగీతాభిమానులకు ఎంతో విలువైన, మేలైన పాటలను అందించి అమరజీవిగా నిలిచారని వక్తలన్నారు. కార్యక్రమంలో సహాయ్ కార్యదర్శి ఎ.సత్యశ్రీనివాస్, సువ్వారి, శివుకు కాంతరావు, బి.శంకరరావు, స్థానిక సంగీతాభిమానులు, సహాయ్ ప్రతినిధులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన సిఐ



**వంగర, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు సంగం సంగమేశ్వరస్వామి ఆలయం వద్దను జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లు పై రాజాం సీఐ హెచ్ ఉపేంద్రరావు శనివారం పరిశీలించారు. జాతర ఏర్పాట్లు పట్ల ఆలయ చైర్మన్ బోను ఆనందరావు, వంగర ఎస్సై లోకేశ్వరరావుతో చర్చించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పై కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఆలయం వద్ద నుండి మూడు నదులు కలిసే ముద్దుగుమ్మం వద్ద భక్తుల స్నానాలకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలన్న వాటి పట్ల నది తీర ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదనంతరం ఆలయం వద్దను భక్తులు పూజలకు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న వాటి పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో శ్యామల రావు, ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతిరావు, ఆర్ఎంపి డాక్టర్ ఉగిరి. ముత్యాలరావు, ఆ గ్రామ సర్పంచ్ ప్రతినిధి గేదెల రామకృష్ణ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీలను సమదృష్టితో చూడాలి

- సాధారణ ఎన్నికలకు వర్తించే నియమావళినే ఎమ్మెల్సీ ఎన్నికలకూ వర్తిస్తుంది
- ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని నిర్వహించుకునేందుకు అనుమతులు మంజూరు విషయంలో అన్ని రాజకీయ పార్టీల పట్ల సమదృష్టితో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి తహశీల్దార్‌లు, ఎంపిడిఓలను ఆదేశించారు. అన్ని పార్టీలకూ సమానవకాశాలు కల్పించాలని స్పష్టంచేశారు. సాధారణ ఎన్నికలకు వర్తించే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రస్తుత శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకూ వర్తిస్తుందని చెప్పారు. కొత్త పనులు మంజూరు, ప్రారంభం వంటివి చేపట్టకూడదని పేర్కొన్నారు. గతంలో మంజూరైన పథకాలు, పనులు కొనసాగించడానికి అభ్యంతరం లేదని తెలిపారు. మతపరమైన ప్రదేశాల్లో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎలాంటి ఎన్నికల ప్రచారాలు జరపకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని రెవిన్యూ డివిజన్ అధికారులు, మునిసిపల్ కమిషనర్‌లు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలతో కలెక్టర్ శనివారం ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలుపై ఆదేశాలు జారీచేశారు. పట్టభద్రుల నియోజకవర్గంలో అర్హులైన ఓటర్లందరికీ వారు ఏ పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి, ఓటు వేసేందుకు ఎలాంటి గుర్తింపుకార్డులు తీసుకురావాలనే అంశంలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రవర్తన నియమావళి అమలుకు సహాయ రిటర్నింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి వుంటుందని స్పష్టంచేశారు. పోలింగ్ విధులు నిర్వహించే ప్రభుత్వ సిబ్బంది అందరూ సర్వీస్ సర్టిఫికేట్ తీసుకొని ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటర్లుగా నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించి అర్హులైన వారికి ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. తహశీల్దార్లు తమ వద్ద పెండింగ్‌లో వున్న దరఖాస్తులపై తగిన విచారణ జరిపి ఆయా దరఖాస్తు దారుల అర్హత మేరకు వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని ఎంపిడిఓలకు ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ సిఇఓ అశోక్ కుమార్‌కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్‌డిఓలు శేషశైలజ, అప్పారావు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రెడ్ క్రాస్ చైర్మన్ ప్రసాద్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రెడ్ క్రాస్ విజయనగరం బ్రాంచి చైర్మన్,రిటైర్డ్ ఆర్‌డిఓ కె.ఆర్.డి ప్రసాద్ సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మండలంలోని చినబూరాడపేట గ్రామంలో శనివారం 'మహిళా ఆరోగ్యం'పేరిట నిర్వహించిన అవగాహన శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ నిహారిక క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు బెల్లాన రామారావు, కొండవెలగాడ పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, ఉప సర్పంచ్ సత్యనారాయణ,కృష్ణ, రమణ, శ్రీను,సామాజిక కార్యకర్త సిహెచ్ సత్యనారాయణ,రెడ్ క్రాస్ ప్రతినిధులు గౌరీశంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులను పక్కదారి పట్టించారా : సంధ్యారాణి



**సాలూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** సాలూరు మండలం మరిపిల్లి పంచాయితీలో ఉన్న వెలగవలసకి - ములక్కాయవలసకి మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణం సగంలో ఆగిపోవడానికి కారణం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించారా అని జగన్మోహన్ రెడ్డి సర్కార్‌కి నిధులను పక్కదారి పట్టించడం వెన్నతో పెట్టిన విద్యని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి విమర్శించారు. శనివారం ఆమె అక్కడికి వెళ్లి సగంలో ఆగిపోయిన బ్రిడ్జ్ నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతు బ్రిడ్జ్ నిర్మాణం జరిగితే ఎన్నో గిరిజన గ్రామాలకు ఉపయోగపడుతుందని లేదంటే వర్షాకాలంలో రహదారి సదుపాయం లేక గిరిజనులు గ్రామాలకే పరిమిత అవ్వాల్సి వస్తుందన్నారు. జగన్ సర్కార్‌కి నిధులు పక్కదారి పట్టించడం అలవాటైందని ఎందుకంటే ఎన్.ఆర్.జి.ఎస్.నిధులు పంచాయితీ, 15 ఫైనాన్స్ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించిందని అలాగే బ్రిడ్జ్ కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించారా అని ప్రశ్నించారు.

## మిగిలిపోయిన ధాన్యంపై నివేదికలు ఇవ్వాలి

### - వ్యవసాయ శాఖ జెడి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** అమ్మకం జరగకుండా రైతుల వద్ద మిగిలిపోయిన ధాన్యం నిల్వ వివరాలపై ఆర్‌బికెల వారీగా నివేదికలు తయారుచేసి తనకు సమర్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ జెడి కోరాడ త్రినాధస్వామి సూచించారు. మండలంలోని కొండగుంపాం, చంద్రంపేట రైతు భరోసా కేంద్రాలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడారు. మిగిలిపోయిన ధాన్యం గురించి రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన తెలిపారు. నివేదికలు తనకు చేరగానే, ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కొండగుంపాం సర్పంచ్ పతివాడ అప్పన్న, మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ, ఎఇఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి : ఎమ్మెల్యే బొత్స



**గజపతినగరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు అజ్ఞానంతో మాట్లా డుతున్నారని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితబోధ చేశారు. గ్రామాల్లో తనపై అసత్యపు ప్రచారాలు చేయడం తగదన్నారు .ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకూడదనే మంచి ఉద్దేశంతో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అయితే కొన్నిచోట్ల ట్యాంకులు సమస్య ఉందని ,దీనిపై డీఆర్సీ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళమన్నారు. ఇందుకుగాను 86 కోట్లు మంజూరైందని తెలిపారు. ఈ విషయాలు తెలుసుకోకుండా, రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు సరికాదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కె.ఎ నాయుడు ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ప్రతి పనికి కమిషన్లు, ఉద్యోగాలకు వసూళ్లు వంటి కార్యక్రమాలు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. నియోజవర్గ ప్రజలు కే ఏ నాయుడు ను నమ్మే పరిస్థితి లేదన్నారు. రైతులకు నిజమైన మేలు తమ ప్రభుత్వంలోనే జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వంపై రైతులకు, ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.

**ఆ పత్రికల కథనాలు ప్రజలు నమ్మరు :**

టిడిపి అనుకూల పత్రికలు ప్రచురిస్తున్న తప్పుడు కథనాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని దోచుకున్న ఆ పత్రికలు, మళ్లీ చంద్రబాబు నాయుడును అధికారంలోకి తీసుకురావాలని తహ తహ లాడుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎన్ని పార్టీలు, ఎన్ని పత్రికలు ఏకమైన ఏమీ చేయలేరని మళ్లీ అధికారంలోనికి తమ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తవుడు, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణ మూర్తి రాజు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, వైకాపా నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాధరావు, రేగ సురేష్, మండల సచివాలయ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన పరదేశిమాంబ పరస

### - ఆకట్టుకున్న గుర్రాల పరుగు ప్రదర్శన



**వేపాడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** వేపాడ మండలం చినగుడిపాల గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించిన శ్రీ పరదేశిమాంబ తీర్థమహోత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ పరస సందర్భంగా శనివారం సాయంత్రం డీసీసీబీ చైర్మన్ వి.వి.చినరామునాయుడు పర్యవేక్షణలో సర్పంచ్ బోజంకి రామునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గుర్రాల పరుగు ప్రదర్శన పరిసర గ్రామాల ప్రజలను బాగా ఆకట్టుకుంది. గుర్రాల పోటీలను తిలకించడానికి పరిసర గ్రామాలైన నీలకంఠరాజపురం, జమాదేవీపేట, నల్లబెల్లి, భర్తవానిపాలెం, పెదగుడిపాల, బల్లంకి, బానాది, వేపాడ, ఆనందపురం, కృష్ణారాయుడుపేట తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన గుర్రాల యజమానులకు మొదటి బహుమతిగా 12వేలు, రెండో బహుమతిగా 10 వేలు, మూడో బహుమతి 8 వేలు, నాలుగో బహుమతి 7 వేలు, ఐదో బహుమతి 6 వేలు, ఆరో బహుమతి 5 వేలు, ఏడో బహుమతి 3వేలు, 8వ బహుమతి 2500, తొమ్మిదో బహుమతి 2000, పదో బహుమతిగా 1500 వందల రూపాయలు చొప్పున నగదు బహుమతులను వి.వి.చినరామునాయుడు, గ్రామ పెద్దలు చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యంగా ఈ తీర్థ మహోత్సవం విజయవంతానికి కృషి చేసిన పెద్దలకు, కమిటీ సభ్యులకు, ప్రజలందరకీ సర్పంచ్ రామునాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బోధకాలు నివారణ మందులు పంపిణీ



**చీపురుపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలో కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శనివారం బోధకాలు నివారణ కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యాధికారి శ్రావ్య ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశారు. రెండేళ్ల లోపు పిల్లలు, బాలింతలు, గర్భిణీలు, దీర్ఘకాలిక రోగులు మినహా మిగిలిన వారంతా బోధకాలు నివారణ కోసం మందులు వేసుకోవాలని సూచించారు. పిహెచ్‌సి పరిధిలో 54 వేల మందికి పంపిణీ చేయాల్సి ఉండగా, ఒక్కరోజే 43 వేల మందికి మందులు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ఎల్.అప్పలనాయుడు తెలిపారు. అందరూ తప్పకుండా బోధకాలు నివారణ మందులు తీసుకోవాలని కోరారు.

## ప్రతీ కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వం ధ్యేయం



**కొత్తవలస, పిబ్రవరి 11 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ రాష్టంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ ముఖ్య ఉద్దేశం అని ఆన్నారు, అందులో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం అని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తింపజేసిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత ప్రభుత్వం పాలన వ్యత్యాసాలు వివరించారు, ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నారు. ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌతుందని ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రివర్యులు పంపిన లేఖను అందజేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలోపి ఎ సి యస్ చైర్మన్ శివ, ఎ యం సీ వైస్ చైర్మన్ వెంకటరావు, మేలాస్త్రి అప్పారావు, పంచాయతీ సర్పంచ్ మచ్చా ఎర్రయ్య రామస్వామీ, లెంక భాస్కర్, ఐతంశెట్టి అనిల్ కుమార్ ,వార్డు సభ్యులు గంగారపు ఏడుకొండలు, పూసర్ల రఘు,కారుమూరి కృష్ణ, బాలరాజు, వై మాధవరావు, వార్డు మెంబర్ లెంక సూరిబాబు,కోన ఈశ్వర రావు, సాల్మన్ రాజు, మండలంలో ఉన్న ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో బోగస్ ఓట్లు




**చీపురుపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** చీపురుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో బోగస్ ఓట్లు అధికంగా నమోదు చేసారని సిఐటియు జిల్లా నాయకులు ఆరోపించారు. ఈ మేరకు వారు స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్ల నమోదులో సుమారు 450 ఓట్లను బోగస్ ఓట్లు గా తాము గుర్తించామని వీటిపై సమగ్ర విచారణ జరిపి తొలగించాలని కోరారు.గుర్ల, మెరకముడిదాం, గరివిడి, చీపురుపల్లి నాలుగు మండలాల్లోనూ మొత్తం నియోజకవర్గంలో ఐదువేలకు పైగా ఓట్లు నమోదు అయితే వాటిలో 450 మంది వరకు ఎటువంటి చదువు, డిగ్రీ పట్టా లేనివారు ఓటరుగా నమోదు చేసుకున్నట్టు ఆధారాలతో సహా నిరుపిస్తా మని స్పష్టం చేశారు. విలేకరులతో మాట్లాడిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు టి.వి.రమణ, ఎ.గౌరినాయుడు, జె.విశ్వనాధరాజు వున్నారు.

## వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** విద్యార్థుల శ్రద్ధ పట్ల ఉన్నత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్ డిమాండ్ చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపాలవల్ల సంక్షేమ హాస్టలలో సమస్యలు బస చేస్తున్నాయని అధికారులు వాటిపై దృష్టి పెట్టి పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం శనివారం గరుగుబిల్లిలో గల బిసి సంక్షేమ వసతి గృహన్ని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలు జిల్లా అధికారుల దృష్టిలో పెడతామని, పరిష్కారం కానిచో పోరాటంకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గరుగుబిల్లి బీసీ వసతి గృహం రికార్డులో 65 మంది విద్యార్థుల పేర్లు నమోదై ఉన్నాయని, కాని రోజుకు 40 మంది విద్యార్దులకే వంట చేపడుతున్నారని ఇది చాలా దుర్మార్గమన్నారు. రెండే మరుగుదొడ్లు వాడుకలో ఉన్నాయని, వాటికి ట్యాపులు లేక నిరంతరం నీరుపోతూనే ఉందని, నీరు ట్యాంకు కింద పగులు ఏర్పడడంతో నీరు నిల్వ ఉండకుండా నిరంతరం వృధాగా పోతున్నే ఉందని తెలిపారు. మరుగుదొడ్లు వద్ద, వసతి గదుల్లో కరెంటు వైర్లు వేలాడుతూనే ఉన్నందున్న విద్యార్థుల భయాందోళనకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో ఒక విద్యార్థికి కరెంటు షాక్ కుడా తగిలినట్లు విద్యార్థులు తెలిపారన్నారు. చుట్టూ ప్రహరీగోడ లేకపోవడంతో పశువులు, పందులు, కుక్కలు ఆవర్ణం మొత్తం సర్వనాశనం చేస్తున్నాయని, దాని వల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. త్రాగు నీరు లేక బయట నుండి తెచ్చుకునే పరిస్థితి వస్తుందని, తరచుగా మోటరు రిపేరు అవుతున్న సందర్భంలో స్థాన్నం చేకుండానే పాఠశాలలకు పోతున్నామని విద్యార్థులు అన్నారని తెలిపారు. మెనులో అరటిపల్లు ఉన్నప్పటికీ పెట్టలేదని తెలిపారు. వంట మనిషి, వాచ్‌మెన్ లేనందున ఈటెండరు, స్వీపరులే వంట చేపడుతున్నారన్నారు. ఇన్ని రకాల సమస్యలు ప్రతీ రోజు విద్యార్థులు ఎదురుకుంటున్నారని, ఉన్నత అధికారులు హాస్టల్ సందర్శన సందర్భంలో విద్యార్థులతో ఎటువంటి సంప్రదింపులు చెప్పటకపోవడంతో సమస్యలు బయటకు రానియ్యకుండా వార్డెన్ ఎన్.శ్రీను దాచివేస్తున్నారని, వార్డెన్ ఉన్నత అధికారులు ఏకమై విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని వెంటనే జిల్లా శాఖ అధికారులు సందర్శించి విద్యార్థుల స్థానిక సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని, వార్డెన్ ఎన్. శ్రీను ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## సంతోషపురం గ్రామ శివారులో గజరాజుల గుంపు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలంలో సంతోషపురం గ్రామ శివారులో పంట పొలాలల్లో గజరాజులు గుంపు సంచరిస్తుంది. దీంతో సంతోషపురం, ఖడ్గవలస తదితర గ్రామాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఏనుగుల గుంపు రైతులు వేసిన పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో వేలాది రూపాయల మదుపు పెట్టి పంట చేతికి అంది వస్తుందన్న తరుణంలో పంటను పాటు చేయడంపై తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

# మాస్టర్ బ్లాస్టర్‌లో మెగాపవర్ స్టార్

క్రికెట్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్, మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తాజాగా ఓ సందర్భంలో కలిశారు. ఆవివరాలిలా ఉన్నాయి. దాదాపు పదేళ్ల విరామం తర్వాత, దేశంలోనే తొలిసారిగా ఇక్కడ మోటార్ స్పోర్ట్స్ ఈవెంట్‌ను నిర్వహిస్తున్న సంగతి విదితమే. ఫార్ములా ఈ వరల్డ్ చాంపియన్‌షిప్ మొత్తం 16 రేసుల్లో భాగం గా రేస్-4 కోసం హైదరా ద్‌లోని హుస్సేన్ సాగర్



ప్రాంతాన్ని తీర్చిదిద్దారు. ఇందులో మొత్తం పలు దేశాలకు చెందిన 11టీంలు , 22 మంది డ్రైవర్స్ పాల్గన బోతున్నరు. ఈ గ్రాండ్ రేసింగ్ ఈవెంట్ కోసం హైదరాబాద్‌వాసులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.. కాగా పలు వురు ప్రముఖులు కూడ హాజరయ్యారు. ఇందులో భాగంగా టాలీవుడ్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, టీమిండియా క్రికెట్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తో కలిసి ఈ వెంట్‌ను ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 'వినరో భాగ్యము విష్ణు కథ' రిలీజ్ డేట్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తుననఆనరు. ఈసినిమాలో కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా




ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుని క్లీన్ యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 18న విడుదల చేస్తున్నారు.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. ఇప్పటి వరకు కిరణ్ చేసింది తక్కువ చిత్రాలే అయినా తను సెల్కక్టివ్‌గా కథలను ఎంచుకుంటూఇపుడు బిజీ ఆర్టిస్టుగా మారిపోయాడని అన్నారు. ఆయన నటించిన ఈచిత్రం విషయానికొస్తే. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతోందన్నారు.. ఈసినిమాతో మురళి కిశోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారని అననఆనరు. చైతన్ భరద్వాజ్ సంగీత దర్శకత్వంలో ఈ చిత్రంలోని పాటలన్నీ అద్భుతంగా వచ్చాయన్నారు. ఫ్యామిలీ అంతా కలిసి కూర్చొని చూసేవిధంగా తెరకెక్కించ న్నారు. ఈనెల 18న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. ప్రేక్షకులందరూ ఈచిత్రాన్ని ఆదరించి, ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# పట్టాభి కుటుంబానికి నమ్రత పరామర్శ

సూపర్‌స్టార్ మహేష్‌బాబు పర్సనల్ మేకప్ మాన్ పట్టాభితో మొదటి నుంచి మంచి అనుబంధం కలిగి ఉన్నారు. కాగా పట్టాభి తండ్రి అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతిచెందారు. కాగా, హైదరాబాద్‌లోనే ఉన్న మహేష్‌బాబు సతీమణి నమ్రత పట్టాభి తండ్రి మృతి విషయం తెలుసుకుని వెంటనే వారికి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దీనికి సంబందించిన ఫొటో లు వైరల్ అయ్యాయి.




# బిచ్చగాడు-2 పుటేజ్ వీడియో



విజయ్ ఆంటోనీని స్టార్‌హీరోగా మార్చిన చిత్రం 'బిచ్చగాడు'.. ఈసినిమాకు సీక్వెల్‌గా బిచ్చగాడు-2 రూపొందుతోంది. ఈచిత్రాన్ని విజయ్ అంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై ఫాతిమా విజయ్ అంటోనీ నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో దర్శకుడిగా మారుతున్నారు. ఆయన దర్శకత్వంతో పాటు సంగీతం కూడ అందిస్తూ ఎడిటింగ్ బాధ్యతలు వహిస్తుండటం విశేషం.. ఈచిత్రంతో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. గతంలో విడుదలైన ఈసినిమా నుంచి మొదటి నాలుగు నిముషాల పుటేజ్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోచూస్తుంటే బ్రెయిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుందని తెలుస్తోంది.. ఈ వీడియో అందరినీ ఆకట్టుకుంది... సినిమా ఎలా ఉండబోతోంది అనే ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. బిచ్చగాడు-2 చిత్రాన్ని ఈ ఏడాది సమ్మర్‌లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. దేవ్ గిల్, హరీష్ పెరడి,జాన్‌విజయ్, రాధా రవి, మన్సూర్ ఆలీఖాన్,వైజీ, మహేంద్రన్,రాజా కృష్ణమూర్తి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

# అజిత్ 'తువీవు' ఓఎస్టీ రిలీజ్

తలా అజిత్ కుమార్ హీరోగా తెరకెకికన తాజా యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'తునీవు'.. తెలుగులో 'తెగింపు' టైటిల్‌తో రిలీజ్ అయిన ఈమూవీ నుంచి సక్సెస్ అందుకుంది. హెచ్ వినోద్ తెరకెక్కించారు. ఈ మూవీని జీ స్టూడియోస్‌తోకలిసి బాలీవుడ్ ప్రొడ్యూసర్ బోనీకపూర్ గ్రాండ్‌గా నిర్మించారు.. ఈ మూవీ ఇప్పటికే ప్రముఖ ఓటిటి మాధ్యమం నెట్ ఫ్లిక్స్‌లోకూడ రిలీజ్ అయి బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకుం టోంది.. కాగా ఈ మూవీలో సాంగ్స్‌తో పాటు బ్యాగ్రౌండ్ స్కోర్‌కు మంచి స్పందన లభించింది. జీబ్రాన్ సంగీతం అందించిన ఈ మూవీ ఒరిజినల్ సౌండ్ ట్రాక్ (ఓఎస్టి)ను శనివారం సాయంత్రం అధికారికంగా రిలీజ్ చేశారు.. ప్రస్తుతం దీనికి ఫ్యాన్స్‌నుంచి మంచి స్పందన అందుతోంది.. మంజువారియర్, సముద్రఖని, అజయ్, వీర, జిఎం సుందర్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు.



# 'భోళాశంకర్' సెట్‌లో 'దర్శకేంద్రుడు' సందడి

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్‌ల మెగా మాసివ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మాసీవ్ కోల్‌కతా సెట్‌లో ఈసినిమా పాట చిత్రీకరణ జరుగుతోంది.. చిరంజీవి, కీర్తిసురేష్, మరికొందరు నటీనటులు,200 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు.. ఈపాట చిత్రీకరణ భారీఎత్తు సాగుతోంది.. ఈపాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. లెజెండరీ ఫిల్మ్ మేకర్ కె.రాఘవేంద్రరావు ఈసినిమా సెట్‌ను సందర్శించి టీమ్‌తో సరదాగా గడిపారు. మెగాస్టార్ చిరంజీవి బ్లాక్‌బస్టర్ 'చూడాలని వుంది'లోని సూపర్‌హిట్ సాంగ్‌ను చిత్రీకరించినపుడు కోల్‌కతా సెట్‌ను సందర్శించిన జ్ఞాపకాలను ఆయన గుర్తుచేసుకున్నారు. కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న భోళా శంకర్ చాలా పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని టీంకు బెస్ట్ విషెస్ తెలిపార. కాగా 'వాల్తేరు వీరయ్య' విజయంపై మెగాస్టార్‌ను అభినందించటానికి భోళాశంకర్ సెట్‌కు కె.రాఘవేంద్రరావు విచ్చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పాట రామ్మ చిలకమ్మ.. లాగా చార్ట్‌బస్టర్ అవుతుందన్నారు. అంతేకాకుండా చూడాలని వుంది.. లాంటి బ్లాక్ బస్టర్ అవుతుందన్నారు. కాగా ఈచిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది .కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా నటిస్తోంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.




కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రఘుబాబు, రావు రమేష్, మురళీశర్మ, రవిశంకర్, వెన్నెల కిశోర్,తులసి, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి,సత్య, గెటప్ శ్రీను రష్మీగౌతమ్, ఉత్తేజ్, ప్రభాస్‌శీను నటిస్తున్నారు.



# 'కాంతారా-2' బాలీవుడ్ బ్యూటీ!

రిషబ్‌శెట్టి హీరోగా కన్నడ రంగం నుంచి గతేడాది వచ్చిన పాన్‌ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'కాంతారా'.. కన్నడ సహా తెలుగు హిందీ భాషల్లో అద్భుత మైన విజయం సొంతం చేసుకుంది. ఈచిత్రానికి పార్ట్2నుకూడ రిషబ్, చిత్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ కూడ కన్ఫర్మ్ చేశారు. ఈచిత్రానికి సంబంధించి మరో ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈచిత్రంలో ప్రముఖ బాలీవుడ్‌బ్యూటీ ఊర్వశి రౌతేలా కూడ నటిస్తున్నారని కన్ఫర్మ్ అయ్యింది. ఈమేరకు ఆమె తన ఇన్‌స్టా వేదికగా నటుడు రిషబ్‌శెట్టితోకలిసి ఉన్న ఫొటోను జతచేసి కాంతారా-2 పై పోస్ట్ చేశారు. అయితే ఈచిత్రంలో ఆమె నటిస్తుందో లేదో.. లేదా రిషబ్‌ను కలిసి నందుకు ఫొటో పోస్టుచేసిందో తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.



# 'కళాతపస్వి' కంఠాభరణం 50యేళ్ల 'కాలం మారింది'



1972 కాలంలోనే దళిత సంక్షేమ ఆశయంగా ఆబాలగోపాలాన్ని అలరించిన చిత్రం 'కాలం మారింది'. మమత ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఒక విశిష్టగత చిత్రంగా రూపొందింది.. అన్ని తరాల కు ఒక ఆదర్శంగా నిలిచిపోయింది.. కాగా ఫాల్కే అవార్డు గ్రహీత దివంగత కె.విశ్వనాథ్ దర్శక త్వంలో ఈచిత్రం తెరకెక్కింది.. ఈచిత్రానికి జాతీయ, రాష్ట్రస్థాయిల్లో ఎన్నో అవార్డులు కూడ దక్కాయి.. ఈ చిత్రం ఇప్పటికి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా అతిత్వరలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో విజయోత్సవాలు జరుపుకోవటానికి భారీ సన్నాహాలు చేస్తున్నట్టు చిత్ర నిర్మాత,సీనియర్ జర్నలిస్టు వాశిరాజు ప్రకాశం తెలిపారు.. దళిత సంక్షేమ శ్రేయోభిలాషులు, ఇంకా రాష్ట్ర ప్రభుత్వ అధికార వర్గాలకు ఆహ్వానం అందిస్తున్నట్టు తెలిపారు. ఈచిత్రం 1972లో విడులైందని, ఇప్పటికి 50 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ మరపురాని జ్ఞాపకాలు ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు.. ఈ మేరకు ఆయన మాట్లాడారు 'కాలం మారింది' చిత్రానికి ఆర్థిక పరంగా తానే నిర్మాత అయినా ఈచిత్రాన్ని ఒక అందమైన రూపంగా అడుగడుగునా అద్భుత కృషితో దాదాసాహెబ్ ఫాల్కేఅవార్డు గ్రహీత దివంగత కె.విశ్వనాథ్ తీర్చిదిద్దారన్నారు. చిరస్థాయిగానిలిచే కిరటీ ధారణ చేయటం నిర్మాతగా నా మనస్సు, గుండె తలుపులు కట్టి నిత్యమూ చెప్పే నిజం అన్నారు. అందుకే ఈ సందర్భంగా దివంగత విశ్వనాథ్‌గారికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఇక హీరో హీరోయిన్లు శోభన్‌బాబు, శారద తమ సొంత చిత్రంగా సహకరించారన్నారు.

# ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే చిత్రమిది: కార్తికేయ

యువహీరో కార్తికేయ, డీజే టిల్లు సినిమా ఫేం నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012... లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 3గా నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. సి.యువరాజ్ చిత్ర సమర్పకులు. క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా విజయ్ దేవరకొండ సోషల్‌మీడియాలో సినిమా టీజర్‌నువిడుదల చేశారు. అనంతరం మీడియాతో యూనిట్ మాట్లాడింది.. హీరో కార్తికేయ మాట్లాడుతూ దర్శకుడు క్లాక్స్



తెలుసునని, ఆర్‌ఎక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతి కూడ రిఫర్ చేయటంతో అతని కథ విన్నానని అన్నారు. స్క్రిప్టు విన్నాక ఇలాంటి కథ కోసమే వెయిట్ చేస్తున్నానని అన్పించిందన్నారు. వెంటనే ఇందులో పార్ట్ కావాలని భావించానని అన్నారు. ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే చిత్రం అని అన్నారు. ఈ కారణంతోనే ఈసినిమాను చేసినట్టు తెలిపారు. ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందన్నారు. ప్రతి సన్నివేశంలో ప్రతి క్యారెక్టర్ హీరో, ప్రతి సీన్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుం దన్నారు. కామెడీ, ఎమోషన్స్, ఫైట్స్, డ్యాన్స్ అన్నీ కథలో నుంచి వస్తాయన్నారు. చాలా బాగుంటుందన్నారు. నిర్మాతకు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శక, రచయిత, నటుడు బివిఎస్ రవి, నేహాశెట్టి, నిర్మాత బెన్నీ ముప్పానేని, చిత్ర దర్శకుడు క్లాక్స్ ప్రసంగించారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత దుర్గారావు, నటీనటులు రాజేశ్వరి, అనితా రాగ్, దివ్య నార్ని, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'కోనసీమ థగ్స్' ఫస్ట్‌సింగిల్‌కు అనూహ్య స్పందన

పాన్‌ఇండియా స్థాయిలో ఇంటెన్స్ రా యాక్షన్ ఫిల్మ్‌గా ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ బృందా గోపాల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నచిత్రం థగ్స్.. తెలుగులో కోనసీమ థగ్స్ పేరుతో విడుదల అవుతున్నఈ చిత్రాన్ని భారీ చిత్రాల నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శిబు తమీన్స్ కుమార్తె రియా షిబు హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై సమరిన్పస్తూ జీయోస్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. తమీన్స్ కుమారుడు హ్రిదు హరూన్ హీరోగా పరిచయం అవుతుండగా, సింహ, ఆర్‌కె సురేష్, మునిష్కంత్,



శరత్ అప్పనీ, అనస్వర రాజన్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. థగ్స్ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన క్యారెక్టర్స్ వీడియో, ట్రైలర్ ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.. కోనసీమ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే ఈచిత్రం ఆద్యంతం ప్రేక్షకులకు గ్రిప్పింగ్ ఎక్స్‌పీరియనన ఇచ్చేలా తెరకెక్కించారు దర్శకురాలు బృంద. హ్రిదు, హరూన్, శేషపాత్రలో మొదటి చిత్రంతోనే ఆడియెన్స్‌ను ఆకట్టుకునే నటన కనబరుస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన మొదటాఇ వీడియో సాంగ్‌ను యూనిట్‌విడుదల చేసింది.. అమ్మవారు కాళికా రూపంలో ఊరేగింపుగా వచ్చే సన్నివేశం బ్యాక్‌డ్రాప్‌లో ఈ పటను రోమంచితంగా చిత్రీకరించారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఫిబ్రవరిలోనే భారీస్థాయిలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గ్రామీణ నేపథ్యంలో 'శాసనం'

శ్రీలిఖిత మూవీ మేకర్స్ పతాకంపై శ్రీను ముదిరాజ్ దర్శకత్వంలో నిర్మితమవుతున్న మూడో చిత్రం 'శాసనం'. పాటల రికార్డింగ్ కార్యక్రమంతో ప్రారంభమైంది.. అభినయ శ్రీనివాస్ రాసిన ..నింగి నేల సింగిడి జతతా..' అంటూ సాగే గీతాన్ని నందన్‌రాజ్ బొబ్బిలి సంగీత దర్శకత్వంలో తొలి పాటగా రికార్డు చేశారు. ఈచిత్రానికి శ్రీమతి మంజుల ముదిరాజ్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు.. భారీ తారాగణంతో పాటు నూతన నటీనటుల ఎంపిక కూడ జరుగుతుంది.. వచ్చేనెల్లో షూటింగ్ ప్రారంభించి మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తిచేస్తామని దర్శకురాలు శ్రీన ముదిరాజ్ తెలిపారు. శాసనం చిత్రం గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్,ప్రేమకథా చిత్రంగా ఉంటుందన్నారు.



## ఎంఇఓ ఆకస్మిక తనిఖీలు



మందస, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మందస మండలంలో బొందికారి, బుడార్సింగి, బొడంబో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎఫ్ఎ 3 పరీక్షలు రాయడం ఎలా అని పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల పనితీరును సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కారీ వైద్యం సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలం జొన్నవలసలో గల సిహెచ్‌సి ఆరోగ్య కేంద్రాన్ని ఆమదాలవలస ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టినట్లు ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఇందుకోసం వంశధార ప్రాజెక్ట్ పూర్వపు కార్యాలయ ఆవరణలోకి సిహెచ్‌సిని తరలించేందుకు భవనాల సుందరీకరణ, ఆధునీకరణ పనులకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. జరుగుతున్న పనులను స్పీకర్ శనివారం పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్ గ్రేడేషన్ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. భవనాల నిర్మాణాలు పూర్తయిన వెంటనే 50 పడకల ఆసుపత్రిగా సేవలు అందించేందుకు అనుమతులు తీసుకొస్తామని ఆయన ప్రకటించారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని, ఆసుపత్రి ఉన్నతీకరణకు అంగీకారం తెలిపారన్నారు. పట్టణానికి 5 కిలోమీటర్లు దూరంలో ఉన్న జొన్నవలస సిహెచ్‌సిలో గత కొన్నేళ్లుగా ఓపి తగ్గిందన్నారు. ప్రజలు కూడా దూరపు భారం వలన వైద్య సేవలు పొందేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదన్నారు. ఇదే విషయాన్ని పలువురు స్థానిక నేతలు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఇదే విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లగా వైద్యసేవలు సామాన్య ప్రజలకు విరివిగా అందే చర్యలకు ఉపక్రమించారన్నారు. సామాన్య ప్రజానీకానికి వైద్యసేవలు అందుబాటులోకి తీసుకు రావడమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధృడ సంకల్పమని పేర్కొన్నారు. ఇప్పటికీ దాదాపుగా ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసేందుకు వీలుగా, భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. 5 ఎకరాల 30 సెంట్లు విస్తీర్ణం ఉన్న వంశధార పూర్వపు కార్యాలయంలో డాక్టర్స్ వార్డ్, ల్యాబ్, జనరల్ వార్డ్, ఆయుష్మాన్‌భవ వార్డు నిర్మాణం కొనసాగుతున్న తీరును, పనులు జరుగుతున్న తీరును స్పీకర్ పరిశీలించారు. పనులు వేగవంతం చేసి రోగులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చొరవ చూపాలని ఆయన సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య ఆమదాలవలస నిర్మాణమే తన అభిమతమన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి జె.భాస్కరరావు, వైద్యాధికారి సి.హెచ్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, తదితర మెడికల్‌సిబ్బంది దుంపల శ్యామలరావు, జెకె.వెంకబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుసుమంచి శ్యాంప్రసాద్, బొడ్డేపల్లి రాజు, దుంపల చిరంజీవి, మామిడి రమేష్‌కుమార్, పొడుగు శ్రీనివాసరావు, సాహిత్య అకాడమీ చైర్మన్ జె.జె.మోహనరావు, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎన్.చిన్నారావు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రాజీతోనే సత్వర న్యాయం

### జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి



ఆమదాలవలస, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రాజీతోనే కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. శనివారం ఆమదాలవలస కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ కక్షిదారులు, గ్రామపెద్దల సహాంలో రాజీ చేసి కోర్టుకు వస్తే సత్వర న్యాయం జరుగుతుందన్నారు. కక్షలకు పోయి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ఎలాంటి కేసులైన కోర్టు ఆవరణలో ఇరువురు రాజీ అయితే కేసులు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాధు ధనుంజయరావు, కింతలి త్రినాధరావు, తమ్మినేని అన్నంనాయుడు, కె.వి.రమణమూర్తి, వి.రాజేశ్వరరావు, హెచ్.అచ్చెన్నాయుడు, బ్యాంకు సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీస్‌సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

ఆమదాలవలస, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



సర్వేంద్రియానాం నయనం ప్రధానం కాబట్టి కంటి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ పి.ఎల్.ఎన్.రాజు అన్నారు. శ్రీనివాసాచార్యులపేట శ్రీసత్యసాయి ప్రేమసుధా మందిరంలో ఆర్ట్స్ సంస్థ, పెద్దపేట మరియు సిక్కోలు వీవర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి సంయుక్త నిర్వహణలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ చేనేత కార్మికులకు కంటిచూపు ఎంత అవసరమని ప్రజలు కంటి పట్ల అత్యంత జాగరూకత ఉండాలని ఆయన అన్నారు. సుమారు 60 మందికి పైగా హాజరైన ఈ శిబిరంలో బెండి శంకరరావు (సిఇఒ మన్యనం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ), బి.అప్పలనాయుడు (సిఇఒ సిక్కోలు వీవర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ), సి.హెచ్.సూర్యనారాయణ (సిఇఒ గ్రామీణ సహజ ఎఫ్‌పిసి), ఉప్పు సూర్యనారాయణ, బత్తుల వాసుదేవరావు, జి.గోవిందరావు, సాయి సంస్థ ముఖ్య కార్యకర్తలు బనిశెట్టి సాయికృష్ణ, జి.పవన్, గోరు తేజ, బనిశెట్టి పవన్, ప్రవీణ్, అల్లాడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టు భర్తీకి చివరి తేదీ 18



జలుమూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్త, సహాయకుల పోస్టులు భర్తీకి జలుమూరు మండలంనకు ధరఖాస్తు చేసుకునే వారికి చివరి తేదీ ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు కోటబొమ్మాళి ప్రాజెక్టు కార్యాలయంలో అప్లికేషన్స్ అందజేయాలని సిడిపిఒ వై.లావణ్య తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కార్యకర్త శ్రీమన్నారాయణపురం, ఆయా, ఓసి (దరివాడ) రిజర్వేషన్లు మేరకు ఆయా గ్రామాలకు చెందిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 21-35 సంవత్సరాల మధ్య వయస్సు కలవారు అర్హులు. కార్యకర్త పోస్టుకు పదోతరగతి, సహాయకురాలు పోస్టుకు ఏడో తరగతి విద్యార్హతగా నిర్ణయించారు. ప్రస్తుతం కార్యకర్తలకు రూ.11,500, సహాయకులకు రూ.7వేలు నెలకు వేతనంగా ఇస్తున్నారు.

## స్థాయి మారినా స్నేహం మారదు

కంచిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



స్థాయి మారినా స్నేహం మారదని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. శనివారం కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 95-96 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఒక్కదగ్గరికి అయి అప్పటి చదువులు నేర్పిన గురువులతో పాటు చదువుకున్న రోజుల్లో గడిపిన స్మృతులను నెమరు వేసుకున్నారు. ఎందరో ఉన్నతస్థాయిలో నిలిచినప్పటికి చిన్ననాటి మిత్రులు ఒక్కదగ్గరికి అవ్వడంతో సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఉపాధ్యాయులు ఎల్.వెంకటరావు, ఎస్.వెంకటరావు, సాంబమూర్తి, జానకిరామయ్య, ప్రసాదరావు, కృష్ణ, భగవతిలకు సన్మానించారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు ఉగాండలో ఉన్న జాయి దశరథ, దుబాయ్‌లో ఉన్న రమేష్, డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.సత్యన్నారాయణ, కేశవ, చింతామణి, ఉపాధ్యాయుడు శోభన్‌బాబు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఇటువంటి కార్యక్రమం చేసుకుంటే ఆనందంతో పాటు ఉపాధ్యాయుల పట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు.

## మృతుల కుటుంబాలకు వైకాపా నాయకులు పరామర్శ

కంచిలి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



కంచిలి మండలంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను వైకాపా నాయకులు పరామర్శించారు. ఉప్పాడ కేశవరావు, బుడ్డెపు మోహనరావులు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసు, వజ్జ మృత్యుంజయం, పిఏసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, విశ్వనాధం, పైల లక్ష్మీనారాయణ, పైల గణేష్, కాయల నూకయ్య, గేదెల దాలయ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 577 కేసులు పరిష్కారం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 577కేసులు పరిష్కరించబడ్డాయని కోటబొమ్మాళి ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియ తెలిపారు. ఇందులో క్రిమినల్ కేసులు 65, పెట్టీ కేసులు 510, రెండు సివిల్‌దావాలు కాగా కేసుల్లో పరిష్కరించిన నగదు సుమారు 3లక్షల 74వేల రూపాయలు మరియు అపరాధ రుసుం సుమారు 36వేల 20రూపాయలు సమకూరిందన్నారు. ఈ అదాలత్‌లో బెంచ్ సభ్యులుగా బి.నర్సింహమూర్తి, బి.నారాయణరావు, న్యాయవాదులు వ్యవహరించారు. అలాగే 2వ తరగతి మెజిస్ట్రేట్ సీపాన భాస్కరరావు, ఎపిపి డి.హరిప్రియ, న్యాయవాదుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాదులు టి.అర్జునరావు, వాసుదేవరావు, వెంకటరావు, ఎ.కృష్ణమూర్తి, కె.వెంకటరావు, వై.వెంకటరావు, కోర్టు కానిస్టేబుళ్లు, కక్షిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అంగన్వాడీ ఖాళీలకు డీ రిజర్వేషన్



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలం, మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ పోస్టుల ఖాళీలకు డీ రిజర్వేషన్ చేసినట్లు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చింతాడ ఇందిర చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న పోస్టుల ఖాళీల్లో రోస్టర్ రిజర్వేషన్ పాటించినప్పటికి పలు దఫాలుగా ఎవరూ ధరఖాస్తు చేయకపోవడంతో ఓపెన్ కేటగిరిలోకి మార్చినట్లు చెప్పారు. 22వ వార్డు కాశీవిశ్వేశ్వరవీధి, 13వ వార్డు చిన్నమేదరవీధిలో అంగన్వాడీ సహాయకుల పోస్టులు, 8వ వార్డు రథంవీధిలో 3వ వార్డు ఎఎస్‌పేటలో అంగన్వాడీ కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 18లోగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే రూరల్ ఐసిడిఎస్‌ప్రాజెక్ట్ పరిధిలో తిప్పనపుట్టుగ, కవిటి, కపాసుకుద్ది, బైరెడ్లపుట్టుగ, శవశానపుట్టుగ, రాపాకపుట్టుగ, రఘునాధపురం, దొళాయిపుట్టుగ, ఆర్.గేదెలపాడు, ప్రధానపుట్టుగ, మఠంకంచిలి, కర్తలి, బసవపుట్టుగ, బిన్నలకొత్తూరు, సామంతపుట్టుగ, ఎస్.జి.పురంలలో అంగన్వాడీ సహాయకుల పోస్టులకు, ఉప్పరపేటలో మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టులకు, తలతంపరలో కార్యకర్త పోస్టునకు, అరకభద్రలోసహాయక పోస్టుకు ఈ నెల 18లోగా ధరఖాస్తు చేసుకోవాలని రూరల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.నాగరాణి చెప్పారు.

## దీనదయాల్ సేవలు ఆదర్శం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ సేవలు ఆదర్శమని బిజెపి కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు జి.సాయికామేష్ అన్నారు. దీనదయాల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాలిన ఢిల్లీ, మంగి లక్ష్మి, ఆనంద్, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్

టెక్కలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలపై సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత మరియు మండల న్యాయసేవ సంఘం అధ్యక్షులు ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల, జూనియర్ సివిల్‌జడ్జి టెక్కలి రెండు లోక్‌అదాలత్ బెంచెస్ ద్వారా శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. లోక్ అదాలత్‌కు బెంచ్ సభ్యులుగా న్యాయవాదులు పి.చంద్రుడు, ఎస్.సూర్యరాజు వ్యవహరించారు. ఈ సందర్భంగా మొత్తం 419 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇందులో 59 క్రిమినల్ కేసులు, 338 పెట్టీ కేసులు, 4 సివిల్ దావాలు, హిందూ మ్యారేజ్ యాక్ట్ కేసులు 3, ప్రిలిటిగేషన్ కేసు 1, ఇపి 2 పరిష్కరించబడ్డాయి. కేసులలో పరిష్కరించగా వచ్చిన నగదు సుమారు రూ.57,21,800లు, అపరాధ రుసుం సుమారు రూ.10వేలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎస్.ధర్మరాజు అధ్యక్షులు, న్యాయవాదుల సంఘం, సీనియర్ న్యాయవాదులు ఖజానా వెంకటరావు, పి.వైకుంఠరావు, పేడాడ బాబూరావు, డివివేకానంద్, పి.సాయిరాజ్, పి.మధుబాబు, ఎం.గోవింద్, టెక్కలి ఎస్సై, నందిగాం కోర్టు కానిస్టేబుల్ ఎస్.లోకేశ్వరరావు, సోమేశ్వరరావు, అప్పారావు, కక్షిదారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళితో ప్లేక్సీలు తొలగిస్తున్న సిరిపురం సైన్యం

కొత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నియమావళిలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త రానున్న సార్వత్రిక ఎన్నికల పోటీ అభ్యర్థి సిరిపురం తేజేశ్వరరావు సైన్యం సభ్యులు శనివారం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో ఇదివరకు ఏర్పాటు చేసిన ప్లేక్సీలను తొలగించారు. ఈ మేరకు సిరిపురం సైన్యం సభ్యులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి 9 నుంచి అమలులోకి వచ్చిన ఎన్నికల సంఘం మరియు నియోజకవర్గ అధికారుల ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అన్ని ప్లేక్సీలను స్వచ్ఛందంగా తొలగిస్తున్నట్లు తెలిపారు.

## మెట్టూరు బిట్ 2 పాన్ షాపులో 12 మద్యం సీసాలు పట్టివేత

కొత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామాల్లో ఒకటైన మెట్టూరు బిట్ 2లో శనివారం ఉదయం 8 గంటల సమయంలో ఓ పాన్‌షాపులో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని నిషేదిత అక్రమ మద్యం సీసాలు పట్టుకున్న ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం మండలంలోని అతిపెద్ద కూడళ్లలో ఒకటైన మెట్టూరుకు చెందిన మెట్టూరు బిట్2 కు చెందిన పెద్దకోట ఎండన్న కుమారుడు పెద్దకోట తవిటినాయుడు మెట్టూరు కూడలిలోని ఓ మద్యం షాపులో తక్కువ ధరకు సుమారు రూ.1600 విలువ గల 12 నిషేదిత మద్యం సీసాలు కొనుగోలు చేసి లాభాపేక్షతో అధిక ధరలకు అమ్మకం చేయడానికి ప్రయత్నిస్తుండగా ముందస్తు సమాచారంతో స్థానిక ఎస్సై మురపాక గోవింద తన సిబ్బందితో కలిసి మాటు వేసి పట్టుకున్నట్టు తెలిసింది. పట్టుకున్న నిషేదిత అక్రమ సరుకు (12బాటిళ్లు)ను ఎస్సై స్వాధీన పర్చుకున్నారు. అయితే సదరు పాన్‌షాపు యజమాని పెదకోట తవిటినాయుడు పోలీసుల జాడ తెలుసుకుని పాన్‌షాపు వెనుక భాగం నుంచి పారిపోతుండగా పోలీసులు వెంటపడినప్పటికి ఫలితం లేకపోయింది. పారిపోయిన వ్యక్తి వీధుల్లోకి పరుగెత్తి కనిపించకుండా పోయాడని పోలీసుల సమాచారం. ఇదిలా ఉండగా రూ.1600 విలువ కలిగిన 12 నిషేదిత మద్యం బాటిళ్లను స్వాధీన పర్చుకుని సదరు వ్యక్తి వివరాలు సేకరించి అతనిపై కొత్తూరు ఎస్సై మురపాక గోవింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తూరుపోలీస్ స్టేషన్ వర్గాలు విలేకర్లకు వెల్లడించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



జలుమూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

33/11 కెవి బుడితి సబ్‌స్టేషన్‌పరిధిలో గల తిమడాం ఫీడర్‌లో మరమ్మతులు, చెట్టుకొమ్మలు తొలగించే నిమిత్తం ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొమనాపల్లి నుంచి శ్రీముఖలింగం వరకు గల గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎఇ వెంకటేశ్వరరావు తెలిపారు. కాని శ్రీముఖలింగం గ్రామానికి ఎక్కువ మరమ్మతులు ఉండడం వలన సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నట్లు దీనికి ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఎఇ తెలిపారు.

## ఎస్టీ మోర్చ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం

సారవకోట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలంలో శనివారం ఎస్టీ మోర్చ మండల అధ్యక్షులు చవితి రంగారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, జనరల్ సెక్రటరీ శ్రీదేవి, ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షులు జన్ని మోహన్, ఎస్టీ మోర్చ జనరల్ సెక్రటరీలు,సామయ్యగారి కళావతి , లంబ పోతనాయుడు, ఎస్టీ మోర్చ మండల జనరల్ సెక్రటరీ సోమయ్యగారి మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు పనులు ప్రారంభం

జలుమూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా దేవాదాయశాఖ పనులు ప్రారంభించిన ఇఓ ప్రభాకరరావు. ఆలయం చుట్టు బారికేడ్లు పాతే విధానాన్ని పరిశీలించి పలు సూచనలు ఇస్తున్న ఆలయ ఇఓ ప్రభాకరరావు. పారిశుద్యం పనులను దగ్గర ఉండి సర్పంచ్ తమ్మనగారి సతీష్ నిర్వహిస్తున్నారు

## హత్యకు దారి తీసిన అక్రమ సంబంధం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఈ నెల 8వ తేదీ రాత్రి లకందిడ్డి పంచాయతీ మూలపేట గ్రామానికి చెందిన మట్ట గవరయ్య (35) హత్యను టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి ఆధ్వర్యంలో కోటబొమ్మాళి ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ సంతబొమ్మాళి ఎస్సై మధుసూధనరావు, నౌపడ ఎస్సై లావణ్య, టెక్కలి ఎస్సై రామకృష్ణ, నందిగాం ఎస్సై అమీర్‌ఆలీలతో కలిసి పోలీస్ బృందం రెండు రోజుల్లో మిస్టరీని చేధించారని కాశీబుగ్గ డిఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. ఆయన శనివారం సాయంకాలం స్థానిక విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మృతుడు గవరయ్య అదే గ్రామానికి చెందిన బమ్మిడి ముకుందరావుతో కలిసి మూడు సంవత్సరాలుగా మూడు ఎకరాల పొలానికి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న నేపథ్యంలో మృతుడు భార్య శ్రీదేవికి ముకుందరావుకు పరిచయం పెరిగి ఆ పరిచయమే అక్రమ సంబంధానికి దారి తీసింది. అయితే ఈ విషయాన్ని గుర్తించిన గవరయ్య పలుమారు భార్యను మందలించగా ఎలాగైనా భర్తను అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం ముకుందరావుతో కలిసి హత్యకు ప్రణాళిక చేశారు. అందులో భాగంగానే 8వ తేదీ రాత్రి మృతుడు గవరయ్యకు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం పొలంకు ఎరువు పట్టుకుని రమ్మనగా గవరయ్య టివిఎస్ వాహనంపై ఎరువు పట్టుకుని వెళ్లేసరికి అప్పటికే మాటు వేసి ఉన్న ముకుందరావు తనతో పాటు తెచ్చిన పదునైన కత్తితో తన మెడ, తల వెనుక భాగంలో సుమారు ఏడుసార్లు పొడిచి హతమార్చాడు. 9వ తేదీ మృతుడు తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు రంగప్రవేశం చేసి కేసును చేధించారు. అయితే హంతకుడు ముకుందరావు పోలీసులకు భయపడి జరిగిన విషయాన్ని యలమంచిలి విఆర్వో అనిల్‌కుమార్‌కు వివరించగా శనివారం ఉదయం పోలీసులకు లొంగిపోయాడు. మృతుడు భార్య శ్రీదేవిని హంతకుడు ముకుందరావును అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. తనకు సహకరించిన ఎఎస్సై మన్మధరావు, చింతాడ దుర్గారావు, మెట్ట చంద్రరావు పోలీస్ బృందాన్ని డిఎస్పీ అభినందించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## అటవీహక్కుల చట్టంపై అవగాహన



పాతపట్నం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కరడసింగిగూడలో శనివారం వెలుగు ఆధ్వర్యంలో మరియు బ్రెడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ కలిసి అటవీ చట్టం 2006పై గిరిజనులకు హక్కులు గురించి గిరిజన తండాలో సదస్సు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ప్రధానంగా చట్టంలో ఉన్న మూడు హక్కులు గూర్చి వివరించారు. పోడుభూములు ఫారెస్ట్ భూములు, రెవెన్యూ భూమి మీద మార్చుకుని దానిపై వచ్చిన ఫలసాయాన్ని అనుభవించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో జి.జగన్నాధరావు, ఎ.చిన్నారావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధుడు అంత్యక్రియలకు రూ.5వేలు సాయం చేసిన ఎంజీఆర్



పాతపట్నం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం పెద్దపద్మాపురం పంచాయతీ, మామిడిగుడ్డి గ్రామానికి చెందిన నిర ుపేద వృద్ధుడు సవర బారికి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ సామాజికవేత్త, పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు బారికి మృతి చెందడం బాధాకరమని నిరేపేద వృద్ధులకు ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలే తప్పా వివక్ష చూపించకూడదన్నారు. అలాగే తాను అందుబాటులో లేకపోయినా తన అనుచరులతో బారికి మేనల్లుడు సవర కైలాష్‌కి సహాయం అందించారు. సహాయం అందించిన వారిలో పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకటరావు, వరిశ భీమారావు, బోను వెంకటరమణ, పడ్డాన ఢిల్లీశ్వరరావు ఉన్నారు.

## పాతపట్నంలో పెద్దపండగలకు సిద్ధం



పాతపట్నం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి పెద్ద పండగలుజరుపుటకు గ్రామపెద్దలు, ప్రజల సమక్షంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా పాతపట్నం జగన్నాధమఠం వద్ద శనివారం గ్రామ పెద్దలు ప్రజలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ అమ్మవారి పండుగలు చేయడం కోసం సూచనలు, సలహాలు తెలియజేస్తూ ఈ ఏడాది పండుగలు జరిపించేందుకు సిద్ధమయ్యారు. అయితే ఉగాది రోజు మరో సారి సమావేశమై పండగ జరిపించేందుకు కార్యాచరణలు, తేదీలు పలు అంశాలపై ఉగాది రోజు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఏపీలోనే అధిక రైతు రుణభారం



బూర్జ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

దేశంలో అధికశాతం రుణభారంతో సతమతమవుతున్న రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం అల్లిన గ్రామంలోపర్యటించారు. అనంతరం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ ఇది టీడీపీ ఆరోపణలు కాదని కేంద్ర గణాంకాల ప్రకారం చెబుతున్నట్లు గుర్తు చేశారు. ఆఖరి ధాన్యం గింజ కొనుగోలుచేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో దళారులదే పైచేయిగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం నూతన సాంకేతిక విధానం అమలులోకి తెచ్చామని, ధాన్యంపూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామనంటూ చేసిన ప్రకటనలు ఆచరణలో నీటి మీద రాతలుగా మిగిలాయని అన్నదాత ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు ప్రతి ఏడాదిలాగే ఈ ఏటా ఇబ్బందులు తప్పలేదన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో నెలకొన్న సాంకేతిక సమస్యలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని పేర్కొన్నారు. హమాలీలు, లారీల కొరత వంటి బాధలు పడలేక అత్యధిక మంది రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మే బదులు వ్యాపారులకు విక్రయిస్తున్నారన్నారు. కొనుగోళ్లలో ఈ ఏడాది కూడా జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ విప్ విమర్శించారు. జిల్లాలో పంటలో 648 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 248 లక్షల టన్నులను మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. పొరుగునున్న తెలంగాణ లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రాష్ట్రంలో ఇంత ఘోరంగా ధాన్యం సేకరణ ప్రక్రియ ఎప్పుడు జరగలేదని విమర్శించారు. కలెక్టర్‌కార్యాలయం వద్ద నిరసన తెలుపుతానని ఆయన అపాతం చేశారు. జిల్లాలో ఇద్దరుమంత్రులు, స్పీకర్ ఉన్నప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవట్లేదని విమర్శించారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు రైతులు పండించే పంటపై అవగాహన లేదని అన్నారు. నియోజకవర్గంలో స్పీకర్‌తమ్మినేని సీతారాం పూర్తిగా రైతుల విషయంలో విఫలమయ్యారని ఆయన పనితీరుపై ఆగ్రహించారు. ఆఖరి గింజ వరకురైతుల దగ్గర కొనుగోలు చేయాలని లేకుంటే రైతులతో కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షుడు వి.రాంజీ, వి.రాంబాబు, గోపిమాస్టర్, గణపతిరావు, కృష్ణ, వేపారి వెంకటేష్, గోవిందరావు, మౌళి, శంకరరావు, హరిబాబు, దుర్గారావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సవర బారికి కుటుంబానికి పరామర్శ



మెళియాపుట్టి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మామిడిగుడ్డిలో సవర బారికి మరణంపై మేనల్లుడుని కలిసి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సవర బారికి 19 నెలల నుంచి వృద్ధాప్య పెన్షన్ అన్నకుకూడా మరియు భార్య బిడ్డలు లేకపోవడంతో ఆయన మేనల్లుడు అంత్యక్రియలునిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గేదెల చైతన్య వారి కటుంబాన్ని పరామర్శ చేసి వివరాలు తెలుసుకున్నారు. అలాగే పట్టుపురం గ్రామంలో ఇంటింటా జనసేన జన చైతన్య కార్యక్రమంలో చైతన్య పాల్గొన్నారు. ఆయనతోపాటు సంపతిరావు మాధవరావు, సవర రామ్మూర్తి, చింతల ప్రశాంత్, పత్రి మణికంఠ, వాకడ గణేష్, లక్ష్మీపురం కిరణ్‌కుమార్, సిరిపురం సందీప్, పదాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

12-2Pg10:Layout 1 2/12/23 12:39 AM Page 1






# తొలిటెస్టులో ఇన్నింగ్స్ తేడాతో భారత్ ఘనవిజయం

**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులోభారత్ జట్టు ఇన్నింగ్స్ తేడాతో శనివారం ఘనవిజయం సాధించింది. కేవలం మూడు రోజుల్లోనే ముగిసిన ఈ టెస్టులో ఆల్‌రౌండర్‌ప్రదర్శన చూపించిన టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. దాంతోనాలుగు టెస్టుల సిరీస్‌లో 1:0తో భారత్ జట్టు ఆధిక్యంలో నిలవగా రెండో టెస్టు మ్యాచ్ శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా జరుగుతుంది. అంటే 17వ తేదీ ఢిల్లీలో షురూచేస్తారు. మూడురోజుల క్రితం ప్రారంభం అయిన ఈ టెస్టుమ్యాచ్‌లో టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ 177 పరుగులకే కుప్పకూలిపోయింది. ఆ జట్టులో లబుషేన్ 49మాత్రమే

### 132 పరుగులతేడాతో ఆసీస్ ఓటమి

చెప్పుకోదగ్గ స్కోరుచేసాడు. భారత బౌలర్లలో జడేజా ఐదు వికెట్లు అశ్విన్ మూడు వికెట్లు తీసారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన టీమిండియా శుక్రవారం చివరిసెషన్‌లో 400 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో 223 పరుగుల తొలిఇన్నింగ్స్ ఆధిక్యం టీమిండియా లభించింది. ఇక శనివారం రెండోసెషన్‌లో 223 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన ఆస్ట్రేలియా టీమ్ వరుసగా వికెట్లు నష్టపోయి 91 పరుగులకే ఆలౌట్ అయింది. భారత స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ 5/37, రవీంద్రజడేజా 2/34 దెబ్బకి రెండో ఓవర్‌నుంచే వరుసగా వికెట్లు కోల్పోయింది. ఆసీస్ జట్టు కనీస పోటీని కూడా ఇవ్వలేకపోయింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా ఐదు, డేవిడ్ వార్నర్ పది, మార్నస్ లబుషేన్ 17, మాట్ రెన్షా రెండు, పీటర్ హ్యాండ్స్‌కబ్ ఆరు, అలెక్స్ క్యారీ పది, పాట్‌కమ్మిన్స్ ఒకటి, టాడ్‌మర్ఫీ రెండు చొప్పున పరుగులుచేసి వరుసగా పెవిలియన్‌కు క్యూకట్టారు. 2008లో చివరిగా నాగ్‌పూర్‌లో టెస్టు మ్యాచ్ ఆడిన ఆస్ట్రేలియా అప్పట్లో 172 పరుగులతేడాతో భారత్‌చేతిలో ఓటమి పాలయింది. మళ్లీ 15 ఏళ్ల తర్వాత అక్కడ ఆడినా ఆసీస్ కంగారూల్లో ఏమాత్రం మార్పురాలేదు. ఈ సారి ఏకంగా ఇన్నింగ్స్ తేడాతో చిత్తయ్యారు. 2004నుంచి భారత గడ్డపై ఆసీస్‌టీమ్ ఒక్కసారి కూడా టెస్టు సిరీస్ గెలవలేదు.

## పెర్ఫార్మెన్స్‌కంటే ఫేవరిజంతోనే రాహుల్ ఎంపిక

### టీమిండియా మేనేజ్‌మెంట్‌ను తప్పుపట్టిన వెంకటేశ్‌ప్రసాద్

**ముంబయి:** భారత సీనియర్ ఓపెనర్ కెఎల్‌రాహుల్‌ని తొలిటెస్టులో ఆడించడంపై వివాదం రాజుకుంది. ఆసీస్‌తో జరిగిన ఈమ్యాచ్ శనివారంముగిసింది. ఓపెనర్‌గా రాహుల్ ఆడినా 71 బంతులు ఎదుర్కొన్న రాహుల్ ఒక బౌండరీకొట్టి 20 పరుగులకే కొత్తబౌలర్ మర్ఫీకి సింపుల్ క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. భారత మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్ సోషల్‌మీడియాలో రాహుల్ ఎంపికపై వరుసట్వీట్లు కుమ్మరించాడు. రాహుల్ కొంతకాలంగా ఫామ్‌లో లేడని, టెస్టుల్లో ఘోరంగా విఫలం అవుతున్నాడని, బంగ్లాదేశ్‌తో గత ఏడాది చివరలో జరిగిన టెస్టుసిరీస్‌లో రాహుల్‌చేసిన పరుగులు వరుసగా 22,23,10,2 మాత్రమేనని నాగ్‌పూర్‌టెస్టులో స్కోరుకూడా 20 మాత్రమేనన్నారు. ఫామ్‌లో లేని రాహుల్‌కి వరుస అవకాశాలు ఎలా ఇస్తారని ప్రశ్నించిన వెంకటేశ్‌ప్రసాద్ ఆటతీరుకాకుండా కేవలం దురభిమానంతోనే జట్టులోకి తీసుకున్నారని ఏకిపారేసాడు. రాహుల్ ఆటతీరుపై తనకు నమ్మకంఉందని, అయితేనానాటికీ తీసికట్టుగా మారిందని, ఎనిమిదేళ్లనుంచి టీమ్‌లో ఉంటూ 46 టెస్టులు ఆడిన రాహుల్ సగటు కేవలం34 మాత్రమేనన్నాడు. ఆతడికిచ్చిన చాన్స్‌లు ఎవ్వరికీ రావని, చాలామంది యువకులు ఫామ్‌లో ఉండికూడా ఛాన్స్‌లకోసం చూస్తున్నారని, శుభ్‌మన్‌గిల్ భీకరఫామ్‌లో ఉన్నాడని, సర్ఫరాజ్‌ఖాన్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో సెంచరీలుచేస్తున్నాడని రాహుల్‌కంటే వీరు అన్నివిధాలా అర్హులని వెంకటేశ్‌ప్రసాద్ చెప్పాడు.

## స్టీవ్‌స్మిత్‌పై నోరుపారేసుకున్న రోహిత్



**నాగ్‌పూర్:** ఆస్ట్రేలియా భారత్‌జట్లమధ్య జరిగినమొదటి టెస్టు సిరీస్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ మైదానంలోనే నోరుజారాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్‌ని ఉద్దేశిస్తూ పాగల్ అంటూ తిట్టడం స్టంప్ మైక్‌లో రికార్డయింది. దాంతో రోహిత్‌ముందు ఉన్న రవీంద్రజడేజా నవ్వేస్తూనిపించాడు. మ్యాచ్‌లో రెండోరోజు ఈసంఘటన జరిగింది. శనివారం వెలుగులోకి వచ్చింది. మ్యాచ్‌లో రెండోరోజు సెంచరీ నమోదుచేసిన రోహిత్‌శర్మ ఎక్కువసేపు క్రీజులో నిలిచాడు. దాంతో హిట్‌మ్యాన్ ఏకాగ్రతని దెబ్బతీసేందుకు స్టీవ్‌స్మిత్ ఉద్దేశపూర్వకంగానే రోహిత్‌పైకి బంతిని త్రోచేసినట్లు కనిపించింది. చివరి క్షణంలో బంతి తనపైకి రావడాన్ని చూసిన రోహిత్‌శర్మ వేగంగా పక్కకి తప్పుకున్నాడు. అనంతరం జడేజాతో మాట్లాడుతూ ఏపాగల్‌హైక్యా అంటూ వివరించి చెప్తూనూ కనిపించాడు. మ్యాచ్‌లోజడేజాకూడా 84 పరుగులుచేసాడు. స్టీవ్‌స్మిత్‌పై భారత క్రికెటర్లు కసురుకోవడం ఇదేమీ తొలిసారి కాదు. కోహ్లీ ఇప్పటికే మూడునాలుగు సందర్భాల్లో స్మిత్‌తో వాగ్వాదానికి దిగాడు. నాగ్‌పూర్ టెస్టులోనే రవీంద్రజడేజా బౌలింగ్ ఇబ్బందిపడిన స్టీవ్‌స్మిత్ పొరపడుతూనే సైగలుచేస్తూ వెటకారం చేసాడు. దాంతో జడేజా ఒక్కస్పిన్నింగ్ డెలివరీతో ఆతడిని క్లీన్‌బౌల్డ్‌చేసాడు. క్రీజులో భిన్నమైన పద్ధతిఉన్నవాడు ఆఫ్‌స్టంప్ బంతిని డిఫెన్స్ చేసిన తర్వాత బౌలర్‌ను చూస్తూవెటకారంగా బ్యాటిని వెనక్కితిప్పుతుంటాడు.

## రోహిత్ మా ఓటమిని శాసించాడు: ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్



**నాగ్‌పూర్:** భారత స్పిన్నర్ల అద్భుత బౌలింగ్, రోహిత్‌శర్మ అసాధారణ ఇన్నింగ్స్ తమకు ఓటమిని శాసించిందని ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్‌కమిన్స్ అన్నాడు. బ్యాటింగ్‌కు కష్టంగా లభించిన వికెట్‌పై రోహిత్‌శర్మ అద్భుత సెంచరీతో తమను ఒత్తిడిలో నెట్టాడని తెలిపాడు. శనివారంముగిసిన టెస్టులోనూసిప్పిగా విఫలం అయిన ఆసీస్ ఇన్నింగ్స్ 132పరుగులతేడాతో భారత్‌చేతిలో చిత్తుగా ఓడింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన కమిన్స్ తమ ఓటమికి గల కారణాల్ని వెల్లడించాడు. మొదటి ఇన్నింగ్స్‌లోమరో 100 పరుగులుచేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. ఆ భారత జట్టు అసాధారణ ప్రతిభ చూపించిందని ప్రశంసించాడు. గేమ్‌కొన్నిసార్లు వేగంగా సాగుతుందని, ఆటెంపోని ఆటగాళ్లుకూడా కొనసాగించాలని టర్నింగ్ వికెట్లపై భారత స్పిన్నర్లు ఎప్పుడూ రాణిస్తారనిఅన్నాడు. రోహిత్‌శర్మ తన క్లాస్ బ్యాటింగ్‌తో అదరగొట్టాడని, తొలి ఇన్నింగ్స్‌లో వికెట్‌పై టర్న్ ఉన్నప్పటికీ బ్యాటింగ్‌చేయలేని పరిస్థితులు అయితే లేవని, తొలి ఇన్నింగ్స్‌లో మేం మరో 100 పరగులుచేసి ఉంటే భారత్‌పై ఒత్తిడి ఉండేదని నిజానికి భారత్‌తో బోణీ అందుకోవడం చాలా కష్టమని పాట్‌కమ్మిన్స్ అన్నాడు.

## జడేజాకు మ్యాచ్‌ఫీజులో 25%కోత



**నాగ్‌పూర్:** భారత సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాకు భారీ జరిమానా పడింది. ఆసీస్‌తో నాగ్‌పూర్‌లోజరిగిన తొలిటెస్టుమ్యాచ్‌లో పీల్డ్ అంపైరన అనుమతిలేకుండా జడేజా తన వేలికి క్రీమ్‌రాసుకుని నిబంధనలుబ్రేక్‌చేసినట్లు ఐసిసి ప్రకటించింది.మూడురోజుల్లోనే ముగిసిన ఈ టెస్టులో రవీంద్రజడేజా తొలి ఇన్నింగ్స్ ఐదు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు తీసాడు. బ్యాటింగ్‌లోరనూ 185 బంతుల్లో తొమ్మిది ఫోర్లసాయంతో 70 పరుగులుచేసాడు. తొలి రోజు రవీంద్రజడేజా బౌలింగ్‌మధ్యలో ఓసారి తన ఎడమచేతి చూపుడువేలికి క్రీమ్‌రాసుకుంటూ కనిపించాడు. మహ్మద్‌సిరాజ్ తనచేతిపై ఆక్రీమ్‌ను రాసుకుని మైదానంలోకి రాగా జడేజా ఆక్రీమ్‌ని తీసుకుని వేలికి రాసుకుని అనంతరం బౌలింగ్‌చేసాడు. ఆ విడియో వైరల్ కావడంతో రవీంద్రజడేజా బాల్ ట్యాంపరింగ్‌కి పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. అయితే అది పెయిన్ రిలీఫ్‌బామ్ అని టీమిండియా మేనేజ్‌మెంట్ స్వయంగా మ్యాచ్ రిఫరీకి వివరణ ఇచ్చింది. దాంతో వివాదంముగిసిందని భావించారు. అయితే ఫైనల్ మ్యాచ్‌ముగిసిన నిమిషాల్లోనే జడేజా మ్యాచ్‌ఫీజులో 25%కోత విధిస్తున్నట్లు ఐసిసిప్రకటించింది.మైదానంలో క్రీమ్‌రాసుకునే ముందు ఫీల్డ్ అంపైర్లనుంచి అనుమతి తీసుకోలేదని, కచ్చితంగా ఐసిసి నియమనిబంధనల్ని ఉల్లంఘించడమేనని ఐసిసి వెల్లడించింది.

## చిన్నప్పటినుంచే ఇలాంటిపిచ్‌లపై ఆడిపెరిగా: రోహిత్‌శర్మ



**నాగ్‌పూర్:** టర్నింగ్‌ట్రాక్స్‌పై ఆడటం తనకు అలవాటేనని చిన్నపప్పటినుంచి ఇలాంటిపిచ్‌లపై ఆడుతూ పెరిగానని టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. ఆసీస్‌తో తొలిటెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో గెలిచాక మీడియాతోమాట్లాడిన రోహిత్ జట్టుప్రదర్శనపై సంతోషం వ్యక్తంచేసాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీచేసి టీమ్ విజయంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నాడు. ఈ సెంచరీ తనకు ఎంతోప్రత్యేకమైనదన్నాడు. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్‌టేబుల్‌లో మెరుగ్గా ఉండాలంటే ఈసిరీస్‌లో బోణి అందుకోవడం చాలా ముఖ్యమని ఈతరహా సిరీస్‌లు ఆడుతున్నపుడు ఆరంభం ఎంతముఖ్యమో నాకు తెలుసని వ్యక్తిగతప్రదర్శనతో జట్టు విజయంలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నాడు. ముంబయి తరహా టర్నింగ్‌ట్రాక్స్‌పై ఆడుతూ పెరిగానని, ఈ వికెట్లపై రాణించాలంటే ఫుట్‌వర్క్‌ను ఉపయోగించి బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాలిస ఉంటుందని చెప్పాడు. ఆరంభంలోనే భారత పేసర్లు రెండు వికెట్లు తీయడంతో మంచి కదలికవచ్చిందని, మ్యాచ్ ఆసాంతం ఒత్తిడిలోపడిందని మా క్వాలిటీ స్పిన్నర్లను వారు ఆడలేకపోయారన్నాడు. మాబ్యాటర్లు మంచి రాణింపుతో 400 పరుగులుచేసారని, దాంతో స్పిన్నర్లు మరింత ఉత్సాహంగా బౌలింగ్‌చేసి విజయం తెచ్చారని రోహిత్ చెప్పాడు.

## జిడిపిలో అదానీ అప్పు 1.2%నికి సమానం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** అదానీ గ్రూప్ చెల్లించాల్సిన మొత్తం అప్పులు రూ.3.39 లక్షల కోట్లని నిక్కీ ఆసియా తెలిపింది. ఈ మొత్తం భారత ఆర్థిక వ్యవస్థలో కనీసం ఒకటి సమానమని పేర్కొంది.



అదానీ గ్రూప్‌ల్లో ఎసిసి, అంబుజా సిమెంట్స్, న్యూఢిల్లీ టెలివిజన్‌తో సహా అదానీ 10 లిస్టెడ్ గ్రూప్ కంపెనీలున్నాయి. వీటన్నింటికి రూ.3.39 లక్షల కోట్ల అప్పు ఉన్నట్లు వివరించింది. 10 గ్రూప్ కంపెనీలు మొత్తం ఆస్తులలో 4.8 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆస్తులను కలిగి ఉన్నాయిన తెలిపింది. అయితే పెట్టుబడిదారులు బయటి అప్పుల గురించి ఆందోళన చెందుతున్నారని గుర్తు చేసింది. అదానీ గ్రూప్‌లో ప్రైవేట్‌గా ఆధీనంలో ఉన్న అనేక కంపెనీలు ఉన్నాయి. అంటే దాని మొత్తం రుణభారం ఎక్కు వగా ఉండవచ్చని విశ్లేషించింది. అక్టోబరు చివరి నాటికి భారతదేశ జిడిపి రూ.273 లక్షల కోట్లుగా ఉందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకటించింది. దీని ఆధారంగా అదానీగ్రూప్ భారత జిడిపిలో 1.2శాతం రుణం తీసుకున్నట్లు నిక్కీ ఆసియా తన నివేదికలో పేర్కొంది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక తర్వాత అదానీ స్టాక్‌ల్లో తీవ్ర ఒత్తిడి నెలకొంది. అదానీ గ్రూప్‌లోని ఏడు లిస్టెడ్ అదానీ గ్రూప్ కంపెనీలు తమ మార్కెట్ కేపిటలైజేషన్‌లో సగానికిపైగా నష్టపోయాయి. అదానీ తీసుకొచ్చిన రూ.20వేల కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను కూడా ఉపసంహరించుకుంది. అయితే హిండెన్‌బెర్గ్ ఆరోపణలను అదానీ గ్రూప్ తోసిపుచ్చింది. ఈ సమయంలో అదానీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన కంపెనీలు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు ఒత్తిడులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా ఎల్‌ఐసి స్టాక్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంది. ఆ తర్వాత ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా స్టాక్ ఒత్తిడులను ఎదుర్కొన్నాయి. దీనిపై ఆర్‌బిఐ స్పందిస్తూ బ్యాంకింగ్ రంగం నిలకడగా ఉందని పేర్కొంది. ఇటీవల సిఎల్‌ఎస్‌ఎ నివేదిక ప్రకారం, భారతీయ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు దాదాపు 80వేల కోట్ల రూపాయల రుణాన్ని ఇచ్చాయి. అదానీ గ్రూప్‌కు చెందిన 10 కంపెనీల సంయుక్త ఈక్విటీ నిష్పత్తి కేవలం 25శాతంగా ఉందని నిక్కీ ఆసియా పేర్కొంది. ప్రత్యేకించి అదానీ గ్రీన్ ఎనర్జీ ఈక్విటీ నిష్పత్తి కేవలం రెండు శాతం ఉందని నివేదిం చింది. ఈక్విటీ నిష్పత్తి ఒక కంపెనీ ఎంత రుణంపై ఆధారపడి ఉందో చూపిస్తుంది.

## దిగివస్తున్న పసిడి ధరలు

**ముంబై, ఫిబ్రవరి 11:** అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం, వెండి ధరలలో రోజు రోజుకూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ యేడాది ప్రారంభం నుంచి విపరీతంగా పెరిగిన బంగారం ధరలతో ఇన్వెస్టర్లు బంగారం కొనుగోలుకు, మార్కెట్‌పై దృష్టిసారించారు. ఇక ఇదే సమయంలో బంగారం ధరలు తగ్గుతాయని సామాన్యులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కాస్త బంగారం ధరలు తగ్గినా బిగ్ రిలీఫ్‌గా ఫీలవుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు తాజాగా మరోమారు బంగారం ధరలు తగ్గడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. శనివారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరలు రూ.52,400లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 57,160 రూపాయలుగా ట్రేడవుతోంది. విజయవాడలో ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,160గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,400 లుగా ఉంది. అంతేకాకుండా విశాఖపట్నంలో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.57,160గా ఉండగా, 22 క్యారెట్లు రూ.52,400లుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24



క్యారెట్ల బంగారం ధర రూ.57,310గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,450గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,400లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,160గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,210గా ఉంది. చెన్నైలో 22క్యారెట్లు రూ.53,200లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.58,040గా ఉంది. బంగారం ధరలు తగ్గుదల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కాస్త ఊరటనిస్తుంది. గత కొంత కాలంగా కొనసాగుతున్న ధరల దూకుడు బంగారం ధరలకు రెండేళ్ల గరిష్టానికి తీసుకువెళ్లింది.

## వాణిజ్యం

## తగ్గిన విదేశీ కరెన్సీ నిల్వలు

**ముంబై, ఫిబ్రవరి 11:** భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వలు మూడు వారాల అప్‌ట్రెండ్ తర్వాత మళ్లీ దిగువ ముఖంగా పయనించాయి. ఫిబ్రవరి 3వ తేదీతో ముగిసిన వారంలో విదేశీ నిల్వలు 1.49 బిలియన్ డాలర్ల తగ్గి, 575.267 బిలియన్ డాలర్లకు చేరాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజా గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. 2021 అక్టోబర్‌లో భారత్ విదేశీ నిల్వలు 645 బిలియన్ డాలర్ల రికార్డుస్థాయికి చేరాయి. అంతర్జా తీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ పడిపోకుండా చూసే క్రమంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా భారీగా డాలర్లు వ్యయం చేయడంతో గరిష్ట స్థాయి నుంచి 100 బిలియన్ డాలర్లకు పైగా పడిపోయాయి. అయితే ఫిబ్రవరి3కు ముందు వారానికి ముందు 21 రోజుల్లో పురోగతి బాటన పయనించాయి. విభాగాల వారీగా చూస్తే డాలర్ల రూపంలో పేర్కొనే విదేశీ కరెన్సీ అసెట్స్ ఫిబ్రవరి 3వ తేదీతో ముగిసిన వారంలో 1.3 బిలియన్ డాలర్లు తగ్గి, 508 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 246 మిలియన్ డాలర్లు తగ్గి 43.781 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 66 మిలియన్ డాలర్లు పెరిగి, 18.544 బిలియన్ డాలర్లకు చేరింది.ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వ్ పరిస్థితి 9 మిలియన్ డాలర్లు పెరిగి, 5.247 బిలియన్ డాలర్లకు చేరింది.

## టారిఫ్‌లపై టెల్కోలతో ట్రాయ్ సంప్రదింపులు..

**ముంబై, ఫిబ్రవరి 11:** మొబైల్ రీఛార్జి టారిఫ్‌లు సామాన్యుడికి మోయలేని భారంగా తయారవుతున్నాయి. ఇన్ కమింగ్ సేవలను పొందాలన్నా సుమారు రూ.100 వది లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో పూర్తి ఉచితంగా పొందిన ఈ సేవలకు, ఇప్పు డు మాత్రం పెద్ద మొత్తంలో వెచ్చించాల్సి రావ డం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని గమనిం చిన టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఉపశమన చర్యలు ప్రారంభించిందని తెలిసింది. పేద మధ్యతరగతి వర్గాలు భరించ లేని స్థాయికి మొబైల్ రీఛార్జి ధరలు పెరుగుతున్నాయని సర్వత్రా ఆందోళ న వ్యక్తమవుతోంది. సామాన్యులపై భారాన్ని తగ్గించే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఇన్‌కమింగ్, ఎస్ఎంఎస్ సేవల వినియోగానికి తక్కువ ధరలో ప్యాక్‌లు అందించేందుకు ట్రాయ్ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం కనెక్టివిటీ అనేది ప్రతి ఒక్కరి జీవితాల్లో అతి ముఖ్యమైన భాగం కాగా, ధరల పెరుగుదల వల్ల ఉన్నత వర్గాలు మినహా ఇతరులకు ఈ సౌకర్యం అందుబాటులో ఉండడం లేదని ఆ సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితిని గమనిస్తే, ఎఆర్‌పియుని పెంచుకునే పనిలో టెల్కోలు ఉన్నాయి. ఎయిర్‌టెల్ ప్రాథమిక బేస్ ప్లాన్ గతంలో రూ.99 నుంచి మొదలయ్యేది కానీ ఇప్పుడు రూ.155కి పెంచినట్లు నివేదిక పేర్కొంది. కొన్ని సర్కిల్లలో ఈ ధరలు అమ లు చేయగా, త్వరలోనే మిగిలిన వాటిలోనూ టారిఫ్ లు పెంచేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించిం ది. ఒక్కసారిగా పెద్దఎత్తున రేట్లు పెంచి తే వినియోగదారులు దూరమవుతారని, దశలవారీ గా అమలు చేస్తే కస్టమర్లు కుదురుకుంటారనే ప్లాన్‌లో టెల్కోలు ఉన్నట్లు అభిప్రాయపడింది. అయితే ట్రాయ్ చేసిన ఈప్రతిపాదన పట్ల టెలికం కంపెనీలు విముఖత చూపిస్తున్నట్లు తెలిపింది. ఒక్కో




వినియోగ దారుడి నుంచి సమకూరుతున్న సరాసరి ఆదాయం పెంచుకోవాలని ప్రయత్ని స్తున్న తమ లక్ష్యాలు నెలవేరవని వాదిస్తున్నట్లు తెలిపింది. ఇన్ కమింగ్ లేదా అవుట్ గోయింగ్ ఏదైనా సర్వే నెట్‌వర్క్ వినియోగం తప్పనిసరి కాబట్టి, తక్కువ ధర ప్లాన్‌లు తీసుకోస్తే తమ వనరుల వినియోగం భారీగా పెరుగు తుందని ఓ కంపెనీ ప్రతినిధి చెప్పినట్లు కూడా వెల్లడించింది. దీనిపై నియంత్రణ మండలి అధికారి కంగా ప్రతిపాదించలేదు కానీ ఆఫ్‌లైన్ సంప్రదింపులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఒకవేళ ట్రాయ్ నిర్ణయం అమల్లోకి వస్తే, సామాన్యులపై రీఛార్జి భారత తగ్గుతుందనడంలో సందేహం లేదు.

## ఎయిర్ ఏసియాకు రూ.20 లక్షల ఫైన్!

**ముంబై, ఫిబ్రవరి 11:** ఎయిర్‌ఏసియా విమాన సంస్థకు భారత విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఏ రూ.20 లక్షల జరిమానా విధించింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనల ప్రకారం విమానాన్ని నడిపే పైలట్‌కు సామర్థ్య పరీక్షలు నిర్వహించేటప్పుడు కొన్ని కచ్చితమైన చర్యలు పాటించాలి. వాటిని పాటించడంలో వైఫల్యం చెందినందుకు గానూ ఎయిర్ ఏసియా యాజమాన్యానికి డిజిసిఏ ఈ ఫైన్ విధించింది. డిజిసిఏ నిబంధనల మేరకు విధులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శించిన ఎయిర్‌లైన్స్ ట్రైసింగ్ విభాగ అధిపతిని మూడునెలల పాటు తొలగించింది. అలాగే ఎనిమిది మంది సూపర్వైజర్లకు ఒక్కొక్కరికి రూ.3లక్షల చొప్పున జరిమానా విధించింది. ఈ మేరకు డిజిసిఏ సంబంధిత ఎయిర్‌ఏసియా మేనేజర్‌కు, శిక్షణ విభాగం అధిపతికి, పర్యవేక్షకులకు షోకాజ్ నోటీసులు జారీచేసింది. నిబంధనలు పాటించడంలో అలసత్వం ప్రదర్శించడంపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో సంజాయిషి ఇవ్వాలని ఆదేశించింది. వారి నుంచి వివరణలు వచ్చిన అనంతరం వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## దూసుకెళ్లిన బిహెచ్ఇఎల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రస్తుత ఆర్థికసంవత్సరం మూడో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఇంజినీరింగ్ దిగ్గజం బిహెచ్ఇఎల్ పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్-డిసెంబర్ మూడవ త్రైమాసికంలో నికర లాభం 56శాతానికిపైగా జంప్ చేసి రూ.42 కోట్లను అధిగమించింది. గతేడాది ఇదేకాలంలో రూ.27 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.5,220 కోట్ల నుంచి రూ.5,354 కోట్లకు స్వల్పంగా బలపడింది. పన్నుకు ముందు లాభం 60శాతం పెరిగి రూ.53 కోట్లకు చేరింది. విద్యుత్ విభాగం నుంచి ఆదాయం 7శాతం పెరిగి రూ.3,992 కోట్లను దాటింది. ఇండస్ట్రీ విభాగం టర్నోవర్ 21శాతం క్షీణించి 947 కోట్ల రూపాయలకు పరిమితమైంది. కంపెనీలో ప్రభుత్వానికి 63.17శాతం వాటా ఉంది.

## కోటక్ మహీంద్రా బ్యాంకు చేతికి సొనాటా

**ముంబై, ఫిబ్రవరి 11:** సూక్ష్మ రుణాల సంస్థ సొనాటా ఫైనాన్స్‌ను రూ.537 కోట్లకు కొనుగోలు చేసినట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్లడించింది. ఇది పూర్తి నగదు రూపంలోనే జరిగిందని సంస్థ వివరించింది. 2017లో బిఎస్ఎస్ మైక్రోఫైనాన్స్‌ను దక్కించుకున్న తర్వాత ఈ తరహా డీల్స్‌లో కోటక్ మహీంద్రా బ్యాంకుకి ఇదిరెండవది. దీనితో 9లక్షల మంది పైచిలుకు మహిళా కస్టమర్లు, 10రాష్ట్రాల్లో 502 శాఖలు లభిస్తాయని సంస్థ తెలిపింది. రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటైన సొనాటా, నాన్‌బ్యాంకుఫైనాన్స్ కంపెనీ మైక్రోఫైనాన్స్(ఎన్‌బిఎఫ్‌సి ఎంఎఫ్ఐ)గా కార్యకలాపాలు సాగిస్తోంది. 2022 డిసెంబర్31 నాటికి సంస్థనిర్వహణలో రూ.1,903కోట్ల ఆస్తులున్నాయి.

## ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లకు డిసిజిఐ షాక్!

**ముంబై, ఫిబ్రవరి 11:** డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) దేశవ్యాప్తంగా పని చేస్తున్న 20 ఈ-ఫార్మాకంపెనీలకు నోటీసు జారీచేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940ని ఉల్లంఘించినందుకు భారత ఔషధ నియంత్రణ సంస్థ ఈ కంపెనీలకు నోటీసులు జారీచేసింది. గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను కోర్టు చాలాసార్లు నిషేధించిందని డిసిజిఐ నోటీసులో పేర్కొంది. ఈ ఉల్లంఘనకు సంబంధించి వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని డిసిజిఐ తన నోటీసులో కోరింది. ఫార్మాకంపెనీలతో పాటు టాటా1ఎంజీ, ఫ్లిప్‌కార్ట్ హెల్త్ ప్లస్, అమెజాన్ వంటి 20 కంపెనీలకు డిసిజిఐ షోకాజ్ నోటీసులు జారీచేయడం విశేషం. ప్రస్తుతం ఈ నోటీసుపై ఏ కంపెనీ అధికారిక ప్రకటన చేయలేదు. చెల్లుబాటు అయ్యే డిసిజిఐ లైసెన్స్‌లేకుండా ఆన్‌లైన్‌లో మందులను విక్రయించడందాని నాణ్యతపై చాలా చెడు ప్రభావం చూపుతుందని డిజిసిఐ తన నోటీసులో పేర్కొంది. ఇలాంటిపరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డిసిజిఐ ఈ చర్య తీసుకున్నట్లు వివరించింది. ఆన్‌లైన్‌లో టాటా 1ఎంజి, ఫ్లిప్‌కార్ట్ హెల్త్‌ప్లస్, అమెజాన్ వంటి ఇ-కామర్స్ సంస్థలు ఔషధాలు విక్రయిస్తున్నాయి. కంపెనీలకు ఇచ్చిన నోటీసుల్లో రెండు రోజుల్లో సమాధానం చెప్పాలని డ్రగ్ కంట్రోలర్ తన నోటీసులో పేర్కొంది. ఈ సమయంలో డిజిసిఐకి ఇచ్చిన నోటీసులపై కంపెనీలు స్పందించకపోతే డిసిజిఐ చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కొద్ది రోజుల క్రితం డిసిజిఐ చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా మూడు ఇ-ఫార్మసీలు మందులను విక్రయిస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు గుర్తించింది. ఈ విషయంలో చర్య తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్‌ను ఆదేశించింది. దీంతో ఔషధాలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విక్రయించే కంపెనీలు, సంస్థలపై డిసిజిఐ దృష్టిసారించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.